# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, మార్చి 3, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- III నంబరు -- 1

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 12

**THURSDAY, THE 3rd MARCH, 2005**

**12 L.A. III S. VOL-- III No. -1**

**12 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( మూడవ సమావేశపు : పదమూడవ రోజు )**

**గురువారము, మార్చి 3, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**3-3-2005**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

6. ప్రభుత్వ బిల్లు

   1. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను బిల్లు

(ప్రతిపాదించబడినది)

7. వివరణ

   విద్యుత్‌పై ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రిగారి వివరణ

8. సభా కార్యక్రమము

9. లఘుచర్చ

   వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరల గురించి

(కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము గురించి

MR.SPEAKER: I have received Adjournment Motions.

Adjournment Motion given notice of by Sri T.Devender Goud Garu and others regarding new Excise Policy 2005 and the Government's decision to go for appeal on the High Court's judgment is disallowed.

Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding privatisation of Andhra Pradesh Government Text Book Press is also disallowed.

Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding proposed closure of Andhra Pradesh Government Text Book Press and the need to provide security of employment is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding enhancement of mess charges and scholarships to B.C., S.C. and S.T. students is disallowed and

Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding illegal migration of labourers from Karimnagar, Nizamabad and other districts to Iraq is disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): నేను దీని మీద క్వశ్చను వేస్తే తమరు డిసెలవ్ చేశారు సార్.

మిస్టర్ స్పీకర్ : మీరు లేవనెత్తిన అన్ని అంశాలు బడ్జెటు పద్దుల మీద జరిగే చర్చలలో లేవనెత్త వచ్చు. You need not even go in for 304. 304 అవసరం లేదు. బడ్జెటు పద్దులు వస్తున్నాయి. ఆ డిమాండ్సు మీద you can take it up. ఈ రోజు క్వశ్చనవరు, ఎంఎస్‌పి క్లోజ్ చేయాలి. మినిమం సపోర్టు ప్రైస్ ఇష్యూ ఉంది. ఈ రోజు ప్రభుత్వం నుంచి రిప్లయి ఉంటుంది. We can take it up. దీనిని మీరు డిమాండ్సులో టేకప్ చేయండి. Kindly cooperate. Take your seat. Let us get on to the agenda. మీకు ఆప్షన్సు ఎవైలబుల్‌గా ఉన్నాయి. మీరు టైము ఎందుకు వృధా చేయడం? డిమాండ్సు ఎలాగూ వస్తున్నాయి. ఆ డిమాండ్సులో all these issues can be taken up. లేకపోతే రిపిటీషను అవుతుంది. డిమాండ్సు ఇంపార్టెంటు. మెయిన్ బడ్జెటు మీద చర్చ జరిగింది. At least, డిమాండ్సు మీద ప్రతి రోజూ చర్చ జరగాలి.

( అంతరాయం)

I am not disputing the importance of Adjournment Motions. But there are options available. ప్రాధాన్యత గురించి నేను చెప్పడం లేదు. నా ప్రతిపాదన ఏమిటంటే బడ్జెట్ పద్దులలో టేకప్ చేయండి. All these issues can be addressed. ఆప్షన్సు ఉన్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రశ్న డిసెలవ్ అయింది.

మిస్టర్ స్పీకర్ : డిమాండ్సు ఉన్నాయిగా. Demands are most important. There are so many options. I am not disputing the importance. ఈ అంశాలు లేవనెత్తడానికి అనేక ఆప్షన్సు ఉన్నాయి. Let us get on to the agenda.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : కోర్టు జడ్జిమెంటు ఉంది సార్. పాలసీ మేకర్స్ చర్చించమని చెప్పింది, including Opposition Members.

MR.SPEAKER: I am not getting into the subject Keshav. I am only saying that you have the option. In the Excise Demands, we can take it up. I will not stop you. But this is not the right time. Now, let us get on to the Question Hour.

శ్రీ పి. కేశవ్ : కోర్టు స్పష్టంగా చెప్పంది అధ్యక్షా. చర్చించమని చెప్పింది. చర్చ లేకపోతే ఎట్లా? మీరే కాపాడాలి. The Chair has to come to our rescue. Let the Government bring it for the discussion.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చనవర్ సమయం ప్రకారం పూర్తి చేయాలి. So many issues are coming up. I have called for the General Purposes Committee Meeting today.

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి): గవర్నమెంటు స్పందన చెప్పమనండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు మీటింగు పిలిచాము. We will discuss it there. Let us not get into the issue.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమరు కూడా జ్ఞాపకం తెచ్చుకోండి. బి.ఎ.సి.లో ఏ ఏ అంశాల మీద including new excise policy, ఉచిత విద్యుత్తు, రైతులకు గిట్టుబాటు ధర లభ్యత ఇటువంటి అన్ని అంశాల మీద ప్రాధాన్యత ఉంది కాబట్టి ఒక ప్రోగ్రాం పెట్టుకుని సమస్యలను టేకప్ చేద్దామని మిత్రులను కోరడం జరిగింది. అలా ఫిక్స్ చేయడానికి వాళ్లకు ఇష్టం లేదు. ఇక్కడకు వచ్చి అడ్జర్నుమెంటు మోషన్సు మీద గందరగోళం చేస్తే గాని ప్రెస్‌లో రాదని అనుకుంటున్నారేమో. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తమరు కూర్చో బెట్టి వరస క్రమంలో టేకప్ చేయండి. We are always ready.

( అంతరాయం)

MR.SPEAKER: I will decide the date. Now, let us not get into a Debate now. ఇంపార్టెంటు కాదని అనడం లేదు. సమయం నిర్ణయం చేద్దాము. ఎజెండా ఉంది. I will decide the time for it. Please leave it here now.

(INTERRUPTIONS)

I am sorry. మీరు లేవనెత్తిన అంశాలు మొన్న కూడా అడ్జర్న్‌మెంట్ మోషను ఇచ్చారు. It has to be taken up. We will decide the date for it and finalize the agenda. బిఎసిలో కూర్చుని ఏం అంశాలు ఏ రోజు టేకప్ చేయాలని in principle కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఈ రోజు ఇంకా కొన్ని ఇష్యూస్ ఉన్నాయి. We will regulate it. Today anyway, I have called for the General Purposes Committee Meeting. In that, we will take it up. We are getting too technical. All the time, I cannot allow like this. Kindly cooperate. We will get on to the Question Hour.

( అంతరాయం)

దయచేసి కూర్చోండి. From tomorrow, I will see that even the Government does not react on it.

శ్రీ పి. కేశవ్ : చర్చ పెట్టండి.

MR.SPEAKER: Keshav, please take your seat.
ఉ 8 .40

I have made the issue very clear. మళ్లీ వాళ్లు మాట్లాడుతారు . మీరు సబ్బక్టుకు పోతారు. It is coming up every day. Even the Adjournment Motion is turning into a Debate. I have been requesting all of you. What did the Government say? The Government has said that the Adjournment Motions which have been given, they are willing to take up. We will fix the date and time.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : మేము సబ్జక్టుకు వెళ్లాము . మేము నోటీస్ ఇచ్చాము . అధ్యక్షా ఇప్పుడు ఇష్యూ రెయిజ్ చేసి టైం అడుగుతున్నాము . మీరు డిసెలౌ చేశారు . వారికి మైక్ ఇవ్వకపోతే వేరే విధంగా ఉండేది . ఒక వైపు మైక్ ఇచ్చి వారి ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడిన తరువాత మాకు మైక్ ఇవ్వకపోతే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ : మినిస్టరుగారికి మైక్ ఇచ్చిన తరువాత వారు మాట్లాడారు . మళ్లీ మీరు మైక్ అంటారు . ఇక్కడ మైక్, అక్కడ మైక్ అంటే ఎట్లా ? మీరు ఇన్‌సిస్ట్ చేశారు . దానికి టైం డిసైడ్ చేయండి . ఆ ప్రకారంగా టేకప్ చేస్తామని వారు చెబుతున్నారు .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మేము ఎలిగేషన్స్ పెట్టాము . రెయిజ్ చేసిన ఇస్యూ మీద సమాధానం చెప్పండి . లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టరుగారు చాలా ఇస్యూల మీద డిస్కస్ చేయమన్నాము గానీ వారు చేయడంలేదు అని అర్థం వచ్చేట్లు చెబుతున్నారు . మేము పబ్లిసిటీకి ఇస్తున్నామా ? What does it mean? ఆయన ఎట్లా మాట్లాడుతున్నారు ? ఇక్కడ వస్తుంది . పైకి వెళ్లి ప్రెస్ కాన్ఫరెన్స్ మీళ్లీ దీని గురిం చి పెట్టుకుంటారు . ఎందుకు ? మేము ఇస్యూలు డిస్కస్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము . 1 . 30 కి సభ వాయిదా వేసుకుని వెళ్లాలనే నిర్ణయం ఎవరు తీసుకున్నారు . ప్రాధాన్యం కల ఇస్యూలు డిస్కస్ చేయడానికి ఇంకా ఎక్కువ సమయం తీసుకుని డిస్కస్ చేస్తే ఏమిటి ? అలా చేయకూడదా ? 1 . 30కి క్లోజ్ చేసుకుని వెళ్లి పోతున్నది , ఇస్యూస్ రాకుండా చేస్తుంది ప్రభుత్వం కానీ మేము కాదు .

MR.SPEAKER: That is an understanding. The House time is from 8.30 a.m. to 1.30 p.m. But as and when need arises or whenver there is an emergency, we are extending. You have made your point. I would like to set the records straight. What did the Minister say? You have to understand. I am sorry. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిసెలౌ అయిన తరువాత సబ్జక్టుకు వెళ్లడం, మినిస్టరుగారిని రిప్లయి ఇవ్వమని అడగడం, మినిస్టరుగారు రెస్పాండ్ అయిన తరువాత ఇటువైపు నుండి ఈ విధంగా డైలీ ......

డా ఎన్ జనార్థన రెడ్డి (ఖైరతాబాద్) : ఎజెండా ఫిక్స్ చేయండి .

మిస్టర్ స్పీకర్ : ఎజెండా ఫిక్స్ అయిఉంది . బిఏసిలో తీసుకుని నిర్ణయాలు కూడా సర్క్యులేట్ చేశాము . We are listing every day. ఎలాగూ డిమాండ్స్ వస్తున్నాయి. We will take it up in the Demands. మినిస్టరుగారు ఇంకా ఎడిషనల్‌గా ఇన్ఫర్మేషన్ ఇస్తారు .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### రంగస్థల కళాకారుల అభ్యున్నతి

ప్రశ్న నెం.101(2297)

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని), శ్రీ వి. వసంతకుమార్(ఉంగుటూరు), శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు(రాజమండ్రి), శ్రీమతి ఎన్. నీలావతి (గుత్తి) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో రంగస్థల కళాకారుల ఉన్నతికి ఏదైనా ప్రతిపాదనలు ఉన్నాయా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?
ఇ) వారికి పింఛను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**పర్యాటక, చక్కెర శాఖ మంత్రి (ముఖ్యమంత్రిగారి తరపున )( శ్రీమతి జె. గీతారెడ్డి ) :**

అ) అవునండీ.

ఆ) కళాకారుల ఉన్నతి కోసం ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది.

1) 10,000 మంది కళాకారులకు గుర్తింపు కార్డులను మంజూరు చేయడం.

2) 7,592 మంది కొత్త కళాకారులకు నాదలహరి బీమా పాలసీ పథకాన్ని విస్తరింపజేయడం.

3) 638 కొత్త కళాకారుల (కళాకారుల పింఛను) కు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడం.

4) వారు జీవనోపాధి కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల రెండింటిలో సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టడం.

ఇ) లేదండి.

రెండవ ప్రశ్నకు ఎడిషనల్‌గా, 20 వేల మంది కళాకారులకు గుర్తింపుకార్డులు ఇవ్వడం జరిగింది . ఈ సంవత్సరం ఇంకా 10 వేల మంది కార్డులు జారీ చేస్తున్నాము . రెండవది బీమా క్రింద 10 వేల మంది కళాకారులకు బీమా సౌకర్యం కలిగించడం జరిగింది . గత సంవత్సరం 2408 మంది కి పాలసీలు ఇవ్వడం జరిగింది . ఈ సంవత్సరం 7592 మందికి బీమా పథకం వర్తింపజేస్తున్నాము . 3000 మంది పేద వృద్ధ కళాకారులకు నెలకు రు . 500 చొప్పున ఆర్థిక సహాయం గా పెన్షను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము . అందులో భాగంగా 2368 మందికి రు . 2 . 60 కోట్ల గత 22 నెలల బకాయిలు చెల్లించడం జరిగింది . ఈ సంవత్సరం మిగిలిన 638 మంది కొత్త కళాకారులకు ఆర్థిక సహాయం చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నాము . చనిపోయిన కళాకారులకును ఆదుకునే నిమిత్తం వారి వారసులకు వారికి రావలసిన బకాయి చెల్లించాలని కలక్టర్లను కోరాము . గ్రామీణ జానపద, గిరిజన కళాకారులకు అనేక రకాలుగా సాంస్కృ తికంగా పెద్దపీట వేయడం జరిగింది . ఈ సంవత్సరం 11 వందల ంది సాంస్కృతిక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా జరుపబడ్డాయి . 2004, మే నుండి ఫిబ్రవరి 2005 వరకు 5 వేల మంది కళాకారులకు ఈ విధంగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది .

శ్రీమతి వి సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, రంగస్థల కళాకారులకు జీవనాధారం కళలు . ప్రజలలో చైతన్యం తెచ్చేవిధంగా , సామాజిక పురోగమనానికి, మానసిక వికాసానికి దోహదపడుతూ, సమాజంలో ఈ కళాకారులు తమవంతు పాత్ర నిర్వహిస్తున్నారు . ఇటువంటి కళలు, కళాకారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వలన వీరు ఆదరణ కోల్పోయి, నిరాదరణకు గురి కావడమే కాకుండా జీవనోపాధి కోల్పోవడం జరిగింది . అతనికి ఏదన్నా కార్యక్రమం ఉంటేనే జీవనోపాధి . లేకపోతే ఒకపూట భోజనం కూడా దొరకని దయనీయమైన పరిస్థితిలో వున్నారు . కళలను ఎంకరేజ్ చేసి కళాకారుల సమస్యలు పరిష్కరిస్తామనీ, కళలకు ప్రాధాన్యం ఇస్తామని మన గౌరవ ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు చెప్పడం చాలా సంతోషించదగిన విషయం . కళాకారులను ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారానికి సామాజిక చైతన్యానికి ఉపయోగపడే కార్యకమాలు చేయించుకునే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉందా ? అటువంటి కళాకారులు చాలా గొప్ప నాటకాలు వేయడం జరిగింది . సమాజంలో చైతన్యం తేవడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది . గ్రామీణ ప్రాంతాలలో ఈ కళల పట్ల ఆదరణ ఉన్నా, నిరాదరణకు వీరు గురౌతున్నారు . పడమటి గాలి అనే నాటకాన్ని అనంతపూర్‌లో గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారు వారిచేత ప్రదర్శింప జేయడం జరిగింది . ఈ కళాకారులు రైతులను చైతన్యపరచి, ఆత్మహత్యలకు దూరంగా ఉండే విధంగా , మనో ధైర్యం కలిగించే విధంగా ఈ నాటకాని వేయడం జరిగింది . దీనికి మంచి ఆదరణ లభించి మొదటిరోజు 10 వేల మంది, రెండవ రోజు 2ం వేల మంది ఈ నాటకాన్ని చూడడానికి రావడం జరిగింది . ఇటువంటి నాటకాలు ఇంకా చాలా ప్రదర్శించే అవకాశం ఉంది . ఈ విధంగా రైతులను చైతన్యపరచే కార్యక్రమాలు, సామాజిక సేవలో వారు తమవంతు నిర్వహిస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుండి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది . ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించే ప్రయత్నం ప్రభుత్వం ఏదైనా చేస్తుందా అని మీ ద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను . అదేవిధంగా పెన్షన్ల సంఖ్య పెంచే ఆలోచన ఉందా ?

పెన్షన్లు ప్రస్తుతం ఇస్తామని చెబుతున్న రు . 500 లను ఇంకా పెంచే ఆలోచన ఉందా అని మంత్రివర్యులను మీద్వారా అడుగుతున్నాను .

మిస్టర్ స్పీకర్ ః సప్లిమెంటరీలు రిపిటీషన్ కాకుండా చూడండి . I will try to accommodate everyone.

శ్రీ డి శ్రీధర్ బాబు ః అధ్యక్షా, ప్రాచీనకాలం నుండి కూడా ఈ రంగస్థల కళాకారులను ప్రోత్సహించే బాధ్యత ఆనాటి రాజులు తీసుకునే వారు . ఈనాడు ప్రజాస్వామ్యంలో పరిపాలన వచ్చిన తరువాత ఏ ప్రభుత్వం వచ్చినా దీనిని కాపాడవలసిన బాధ్యత, కళలను అదేవిధంగా రంగస్థల కళాకారులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . మాజీ గౌరవ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావుగారిని చూచినా, ప్రముఖ హిందీచలనచిత్ర నటుడు షారూఖ్‌ఖాన్ గారిని చూచినా వాళ్లంతా రంగస్థలం నుండి వచ్చినవారే . ఆనాడు ప్రభుత్వంలో ఉన్న పరిపాలన యంత్రాంగం గానీ వారిని ప్రోత్సహించకుండా ఉంటే ఈనాటి ప్రజలు వారి నైపుణ్యాన్ని చూడలేకపోయేవారు . గౌరవ ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు మొన్న ఈ మధ్యలో జరిగిన ప్రజా నాట్య మండలి సభలో ఖచ్చితంగా చెప్పడం జరిగింది . కళాకారులకు, ప్రత్యేకించి రంగస్థల కళాకారులను మేము అన్నివిధాలుగా ఆదుకుంటాము, వారి సమస్యలు అన్నీ పరిష్కారం చేయకున్నా, వారికి ఉన్న ప్రాధమిక సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు . చాలా సంతోషం . ఈ మధ్యలో మా కరీంనగర్‌కు జిల్లాకు సంబంధించిన రంగస్థల కళాకారులు చాలా ప్రాంతాలలో తిరిగి వారికి ఉన్న కళా నైపుణ్యం వివిధ ప్రాంతాలలో గ్రామాలలో ప్రదర్శించి వారి జీవనభృతిని చేసుకుంటున్నారు .
ఉ.8.50

మా దగ్గర నాటకాలను ప్రదర్శిస్తున్న సురభి ఎకాడమీ వారిని చూస్తే, కడు దారిద్ర్య పరిస్థితులలో వారి జీవనోపాధి జరుగుతోంది. వారి గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వం ఈ సంవత్సరం 10,000 ఐడెంటిటీ కార్డులను ఇచ్చిందని మంత్రిగారు చెప్పారు, అది సరిపోదు, పూర్తి స్థాయిలో మీరు ఎంచుకున్న 20,000 మందికి ఐడెంటిటీ కార్డులను ఇవ్వాలని, మీరు ఇస్తున్నామంటున్న రు.500 పెన్షన్ ప్రస్థుత పరిస్థితులలో సరిపోదని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అందువల్ల వారికిచ్చే పెన్షన్ మొత్తాన్ని కూడా పెంచాలని, తెలంగాణాలోని గ్రామీణ ప్రాంతాలలో వున్న జానపద కళాకారుల విషయంలో కూడా సముచిత నిర్ణయాలు తీసుకుని, వారికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. వసంతకుమార్ ః అధ్యక్షా, గతంలో సామాజిక స్పృహ కలిగించే విధంగా చాలా రకాలైన నాటకాలు ప్రదర్శించబడుతూ వుండేవి. గతంలో ప్రభుత్వాల తరపున నాటక కళా పరిషత్ అని, ఆంధ్ర ప్రదేశ్ నాటక ఎకాడమీ అని, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య ఎకాడమీ అని – ఈ విధంగా రక రకాల సాంస్కృతిక విభాగాలు ప్రభుత్వ పరంగా వుండేవి. వీటి ద్వారా రాష్ట్రంలో వున్న కళాకారులను ప్రోత్సహించి, పెంచి పోషించేందుకు, కళాకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దోహద పడుతూ వుండేది. మళ్లీ అటువంటి ప్రభుత్వ రంగ విభాగాలను నెలకొల్పే ఆలోచన ప్రభుత్వానికి వుందా ?

వృద్ధ కళాకారులకు పెన్షన్ చెల్లిస్తున్నామని అంటున్నారు. అయితే బడుగు, బలహీన వర్గాల వారికి ఇళ్ల పట్టాలను, ఇళ్లను ఏవైతే కేటాయిస్తున్నారో, వాటిలో ఈ వృద్ధ కళాకారులకు కూడా ప్రాధాన్యతనిచ్చే అవకాశం కాని, ఆస్కారం కాని వుందా ?

ఇక మూడో విషయం ఏమిటంటే, ప్రభుత్వం నూతన సాంస్కృతిక విధానాన్ని ఏమైనా తీసుకొచ్చే ఉద్దేశ్యం వుందా ? అటువంటి సాంస్కృతిక విధానాన్ని తీసుకొచ్చే పరిస్థితి వుంటే ప్రభుత్వం తరపున జరిగే నంది నాటక పోటీలలో నిబంధనలను

సడలించి, జానపదాలకు కూడా అవకాశం ఇచ్చి, జానపద కళాకారులకు ప్రోత్సాహాన్ని కల్పించే అవకాశం వుందా అనేది తెలియజేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి జె.గీతారెడ్డి : సర్, సునీతా లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ పడమటి గాలి అనే నాటకాన్ని గురించి చెప్పారు, అది కల్చరల్ అఫైయిర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో స్పాన్సర్ చేయడం జరిగింది. వారికి, I want to set the records straight. అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ గురించి చూస్తే, ఐ అండ్ పి ఆర్ డిపార్ట్‌మెంట్ వారు వీరిని ఎన్‌రోల్ చేసుకుని ప్రోగ్రామ్స్ కండక్ట్ చేయడం జరిగింది. Will you increase the pensions?. దాని గురించి ఇంత వరకూ ఎటువంటి ఆలోచనా లేదు. వారికిచ్చే పెన్షన్ ఇంతకు ముందర రు.200/- వుండేది, దానిని రు.500 వరకూ పెంచడం జరిగింది. అందువల్ల ఆ విషయాన్ని గురించి మనం ప్రస్తుతం ఆలోచించడం లేదు.

శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, వృద్ధ కళాకారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సి.ఎం.గారు హామీ ఇచ్చారు, దాని గురించి ఏమి చేస్తున్నారని అన్నారు. సి.ఎం.గారు హామీ ఇచ్చారు కాబట్టే, గత 2 సంవత్సరాలుగా వృద్ధ కళాకారులకు పెన్షన్ రాకుండా ఆగిపోతే ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో మన ఆర్థిక శాఖా మంత్రి రోశయ్య గారు వారికి బకాయిలతోసహా చెల్లిస్తూ, మళ్లీ ఈ సంవత్సరం పెన్షన్స్‌ను రివైవ్ చేస్తూ రు.4 కోట్లను శాంక్షన్‌చేయడం జరిగింది. అట్లాగే వారు 20,000 మందికి ఐడెంటిటీ కార్డులను ఇవ్వాలని కోరారు. నేను జవాబు చెప్పినప్పుడు వారు సరిగ్గా విన్నారో లేదో తెలియదు. నేను చెప్పిందేమిటంటే, ఇంత వరకూ 20,000 మంది కళాకారులకు ఐడెంటిటీ కార్డులను ఇచ్చాము, ఈ సంవత్సరం ఇంకొక 10,000 మందికి ఇస్తున్నాము. అంటే మొత్తం 30,000 మందికి ఇస్తున్నాము.

శ్రీధర్ బాబు గారు సురభి ఎకాడమీ గురించి అడిగారు. పట్టణంలో వుండే శ్రీధర్ బాబు గారు తెలుసుకోవలసింది ఏమిటంటే, కళాకారులను ఆదుకునే విధంగా, ప్రోత్సహించే విధంగా ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో సురభి నాటకాలను, ఎప్పుడూ లేని విధంగా సంవత్సరం పొడవునా వేయిస్తున్నాము. ఆ నాటకాలు మొదలయ్యాయి, ప్రతి రోజూ నాటకాలను వేస్తున్నారు. వారికి చక్కటి ఉపాధి కలిగేలా దాదాపు లక్ష రూపాయలకు పైగా కల్చరల్ అఫైయిర్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా లభించేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

అట్లాగే వసంత కుమార్ గారు సోషల్ అవేర్‌నెస్ గురించి మాట్లాడారు, సాంస్కృతిక అకాడమీల రివైవల్స్ గురించి మాట్లాడారు. అకాడమీలను రివైవ్ చేస్తామని బడ్జెట్ స్పీచ్‌లోనే మన ఆర్థిక మంత్రి గారు స్పష్టంగా పేర్కొన్నారు. సంగీత, నాటక, నృత్య ఎకాడమీలను పునరుద్ధరిస్తామని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్, హౌజ్ సైట్స్, నంది నాటకాల గురించి చెప్పారు, ఇవన్నీ తప్పకుండా పరిశీలిస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.లింగయ్య (నేరేళ్ల) : అధ్యక్షా, ఇప్పుడు నా ముందు మాట్లాడిన సభ్యులందరూ కూడా అధునాతనమైన కళల గురించి, కళాకారుల గురించి చెప్పారు. కాని మారుమూల గ్రామాలలో వుండే బలసంతులు, బుడబక్కలు, హరిదాసులు, మొదలైన వారు తమ ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తూ అడుక్కుంటూ వుంటారు. అదే కాక సత్యహరిశ్చంద్ర వంటి నాటకాలను ప్రదర్శించే వారిని, పైన నేను చెప్పిన వారిని ఈ 30,000 మంది ఐడెంటిటీ కార్డులు ఇవ్వబడిన వారిలో చేర్చారా లేదా, లేనట్లయితే అందుకు చర్యలు తీసుకునే అవకాశం వుందా అనేది తెలియజేయమని నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, జిల్లాలలో వుండే రంగస్థల కళాకారులను గుర్తించి, ప్రభుత్వ, సామాజిక కార్యక్రమాలైన విద్య, ఎయిడ్స్, ఫామిలీ ప్లానింగ్ అంశాలపై అవగాహన వారికి వుండాలనే ఉద్దేశ్యంతో ప్రతి మండలానికి

నలుగురైదుగురిని ఒక టీమ్‌గా పంపించి, వారిచేత ప్రజలలో చైతన్యాన్ని కలిగించే విధంగా గత ప్రభుత్వ కాలంలో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

అయితే గత 9 మాసాల నుంచీ రంగస్థల కళాకారులకు పని లేక, జీవనోపాధి లేక, ఇబ్బంది పడుతున్నారు. దయచేసి ప్రభుత్వం ఈ విషయంపై ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఇది మంచి కార్యక్రమం, ప్రజలలో అవగాహన కలిగేలా రంగస్థల కళాకారులకు జీవనోపాధిని కల్పించాలి. దీనిపై టీమ్స్‌ను ఏర్పాటు చేసి, మండలాలకు పంపించి, గ్రామ స్థాయిలో వున్న ప్రజలలో చైతన్యం తీసుకు రావాలి. అట్లాగే చాలా మంది వృద్ధ కళాకారులకు పెన్షన్ ఇస్తున్నామని చెబుతున్నారు. కాని వాస్తవంగా చాలా మంది వృద్ధ కళాకారులు జిల్లాలలో ఎటువంటి ఐడెంటిఫికేషన్ లేకుండా, జీవనోపాధి లేకుండా వున్నారు. మీరు ఒక్కసారి సర్వే జరిపించండి. ఎవరైతే వృద్ధ కళాకారులు జిల్లాలలో జీవనోపాధి లేకుండా వున్నారో, వారికి పెన్షన్ లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ షేక్ నాజర్ వలీ (విజయవాడ పశ్చిమ) : అధ్యక్షా, ఈ మధ్య కాలంలో, విజయవాడలో నంది నాటకోత్సవాలను నిర్వహించడం జరిగింది. అక్కడ ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఈ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకురావడం చాలా హర్షించదగ్గ విషయం. అట్లాగే గ్రామీణ ప్రాంతాలలో జానపద, సురభి, పౌరాణిక నాటికలు, నాటకాలు వేసే అనేక మంది కళాకారులను పూర్వకాలంలో మహారాజులు పోషించే పద్ధతి వుండేది. ప్రస్తుతం వారిని ఆదరించే పరిస్థితి కరువైంది. ఈ రోజు ఎన్ని వేల మందికి ఐడెంటిటీ కార్డులు ఇస్తున్నామనేది సమస్య కాదు. వృద్ధ కళాకారులందరినీ ఆదరించి ఆదుకోవలసిన అవసరం వుంది. అట్లాగే వారికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నెలకు రు.500 పెన్షన్ సరిపోదని, దానిని కనీసం రు.1000 కైనా పెంచవలసిన అవసరం వుందని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. వారికి ఇళ్ల స్థలాలను కేటాయించి, నాటకోత్సవాలలో ఈ జానపదాలకు చోటు కల్పించి, వాటిని కూడా ప్రోత్సహించవలసిన అవసరం వుంది. టి.వి.లు వచ్చిన తరువాత వారి యొక్క జీవనోపాధి పడిపోయింది కాబట్టి వారిని తగిన విధంగా ప్రోత్సహించవలసిన అవసరం వుందని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.9.00

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) :- అధ్యక్షా, ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. ఎంపిక చేసే విధానం ఏమిటి? ఇళ్ల స్థలాలు ఇస్తునారా? లేదా. గృహవసతి కల్పిస్తున్నారా లేదా. ఇప్పుడున్న పరిస్థితుల్లో కళాకారులు రాష్ట్ర రాజధానిలోను, వివిధ ప్రాంతాల్లోనూ, ప్రభుత్వ కార్యక్రమాలకు వచ్చి పాల్గొంటున్నారు. గిరిజన కళాకారులు ఉన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు సుదూర ప్రాంతాల నుండి కూడా ఈ కళాకారులు వస్తున్నారు. ఇటువంటి వారిని మీరు గుర్తిస్తున్నారా? కళాకారులకు ఇచే పెన్షన్‌ని రూ.1500లకు పెంచాలని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు(చింతపల్లి) :- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి వార్ని, ముఖ్యమంత్రి గారు ఆహ్వానించగా, నవంబరు ఒకటవ తేదీ నహైదరాబాద్ వచ్చి ప్రదర్శనలు చేశారు. ముఖ్యమంత్రి గారు వారికి ఇళ్ల పట్టాలు, ఇళ్లు, చదువుకొన్న కళాకారులకు స్కాలర్‌షిప్స్ ఇస్తామని అన్నారు. వీరికి ఎప్పటిలోపు ఇస్తారు. ముఖ్యమంత్రి గారు దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

SMT CHRISTINE LAZARAS (Nominated): Speaker Sir, stage artists depict our culture, language and our well being. Through you, I request the Hon'ble Minister to please make provision to include the disadvantaged disabled people also in her endeavour while providing housing and other amenities to stage artists.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు :-అధ్యక్షా, గత హైటెక్ ప్రభుత్వం కళాకారులను, కళా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఈ ప్రభుత్వం కళా రంగాన్ని ప్రోత్సహించడానికి గాను రవీంద్ర భారతికి రూ.75 లక్షలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాటక రంగానికిఆద్యుడు, నవయుగ వైతాళికుడైన శ్రీ కందుకూరి వీరేశలింగం పుట్టిన రోజుని 'నాటక దినము'గా ప్రకటించే ఆలోచన ప్రభుత్వా నికి ఉందా. చెప్పాలి. రాజీవ్ గృహ కల్పన ద్వారా కళాకారులకు ఇళ్లు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా, తెలియజేయాలి.

డా.జి. కుతూహలమ్మ (వేపంజరి) :- అధ్యక్షా, రాష్ట్రంలో ఈ రంగస్థల కళాకారుల్లో ఎక్కువ శాతం దళిత, బలహీన వర్గాలకు చెందిన కాళాకారులు ఉన్నారన్న విషయం వాస్తవం. వీరికి స్థిర నివాసం లేకుండా, రాష్ట్రం మొత్తం మీద సంచరిస్తూ, ప్రదర్శనలను వినోదానికి కాకుండా, పొట్టకూటికి చేస్తున్నారు. అటువంటి వారికి, వారి వారి native places లో ఇళ్ల స్థలాలు ఇవ్వడం, రేషన్ కార్డులు ఇవ్వడం, వారి పిల్లలకు చదువు చెప్పించి ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను.

కళాకారులు, ప్రదర్శన సమయంలో హఠాత్తుగా అనారోగ్యానికి గురై , స్టేజీపైనే మరణిస్తున్నారు. ఇటువంటి వారికి, రైతులు ఆత్మహత్యలు చేసుకొంటే ఇస్తున్న సహాయం మాదిరిగా, వీరికీ, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. అలాగే వీరి పిల్లలకు కుడా ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదన చేసి ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (విశాఖపట్టణం - 1):- అధ్యక్షా, ఈ కళాకారుల సమస్య చాలా తీవ్రమైంది. కళలకు భిన్నత్వంలో ఏకత్వం సాధించే శక్తి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో నాటకాలకు ప్రాచుర్యం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా, జిల్లా లెవల్లో కల్చరల్ కమిటిని కలక్టర్ అధ్యక్షతన ఏర్పాటుచేశారు. కళాకారులు రెండు రకాలు. వృ ద్ధ కళాకారులు, ప్రస్తుత విద్య ఉండి ఉపాధి లేని వారు. ఎండోమెంట్ మంత్రి గారు ఎక్కడకు వెళ్లినా కల్చరల్ ప్రోగ్రామ్స్ దేవస్థానంలో ఉండాలని ఒక ఆదర్శమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నా మనవేమంటే, వారికి జీవనోపాధి కల్పించడానికి, ఈ కళలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా నృత్యం, నాటకాలు ఉన్నాయి. కాబట్టి దేవాలయాల్లో ఉత్సవాలు జరిగే సందర్భాల్లోను, ఇతర సందర్భాల్లో, ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తే వారికి కొంత జీవనోపాధిని కల్పించడానికి అవకాశం ఉంటుంది. ఈ కళాకారులను గుర్తించి ఈ దేవాలయాలకు అటాచ్ చేస్తే, ఆ దేవాలయాల్లో జరిగె కార్యక్రమాల ద్వారా వీరికి కొంత ఉపాధి కల్పించడానికి అనుకూలంగా ఉంటుంది ఈ ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి వి.సునితా లక్ష్మారెడ్డి :- అధ్యక్షా, ఒరిస్సా లోని సూర్య దేవాలయంలో 'కోణార్క్ ఫెస్టివల్' నిర్వహించి కళాకారును ప్రోత్సహిస్తున్నారు. మన రాష్ట్రంలో, స్వర్గీయ ప్రధానమంత్రి, శ్రీ పి.వి. నర్సింహారావు గారు ద్రవిడ యూనివర్శిటిని ఏర్పాటు చేసి, ఈ కళాకారులందర్ని ఒకచోటకు తీసుకువచ్చి, ప్రోత్సహించాలన్న ఆలోచన చేశారు. ఆయన కలలను నెరవేర్చే ఆలోచన మీకు ఉందా. ఆ విధంగా చేస్తే, రాష్ట్రంలోని కళాకారులను ఒక చోట చేర్చి వారికి ప్రోత్సాహం ఇచ్చే కార్యక్రమం చేసినట్లు అవుతుంది. ప్రధాన క్షేత్రాలలో, ముఖ్యంగా శ్రీశైలంలో ఈ కార్యక్రమాలను నిర్వహించే ఆలోచన చేస్తారా? కందుకూరి వీరేశలింగం పుట్టిన రోజును 'నాటక రంగ దినంగా' ప్రకటించే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉందా.

శ్రీమతి డా. జె. గీతారెడ్డి :- అధ్యక్షా, కళాకారులను ఆదుకోవాలని ఇంత మంది సభ్యులు స్పందించినందుకు నేను ఈ రోజు చాలా గర్వంగా ఫీలౌతున్నాను. వీరి కళా హృదయాలను అభినందిస్తున్నాను. మీరంతా టికెట్టు కొనుక్కోండి, రోజుకో నాటకం పెట్టించమన్నా పెట్టిస్తాము.

(అంతరాయం)

దయాకరరావు గారు మీరు బెస్ట్ యాక్టర్. మీకు ఒక మంచి పాత్రే ఆలోచించి పెట్టాను. నిజంగానే, I am very touched by the interest shown in art and culture by all our Members. కొంత మంది సభ్యులు ఈ కళాకారులతో ఎయిడ్స్, ఎడ్యుకేషన్, ఫ్యామిలీ ప్లానింగ్ గురించి ప్రజలను ఎడ్యుకేట్ చేసే కార్యక్రమాలు చేయించాల్సిందిగా చెప్పారు. ఐ.ఎమ్.పి.ఆర్. దగ్గర లిస్ట్ ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా డిస్ట్రిక్ట్ కౌన్సిల్‌లో, జిల్లా కలక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. వారు ఎటువంటివాటినైనా వేయించవచ్చు. ఆ స్వేచ్ఛ వారికి ఉంది. తప్పకుండా వారు వేయిస్తారు. మీ సజషన్‌ని వారు తీసుకొంటారు. ఐడెంటిటి కార్డులు మనం ఇచ్చాము. అలాగే, కళాకారులకు పెన్షన్ రావడం లేదన్న విషయాన్ని అచ్చన్నాయుడు గారు చెప్పారు. మీ ప్రభుత్వం వృద్ధ కళాకారులను విస్మరించింది. పేద వారికి ఇచ్చినటువంటి రూ.500ల భృతిని మీరు పూర్తిగా మర్చేపోయిన తరువాత, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అరియర్స్‌తో సహా రూ.4 కోట్లు కేటాయించాము. మీరు ఇప్పుడు మమ్మల్ని విమర్శించడం ఆశ్చర్యం వేస్తోంది. మీరు చేయని పనులు మేము చేస్తున్నందుకు అభినందించండి. నంది నాటకోత్సవాల్లో పెట్టాలని చెప్పారు. పరిశీలిస్తానని జవాబు ఇంతకు ముందు చెప్పాను. ఇళ్ల స్థలాల గురించి చెప్పారు. అది ప్రభుత్వ పరిశీలనకు పంపిస్తాను. ప్రజానాట్యమండలి వారికి, ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. వారు హామీ ఇచ్చి ఉంటే, తప్పకుండా ఆ విషయంలో ముఖ్యమంత్రి గారితో సంప్రతించి, వారికి జవాబు పంపించడం జరుగుతుంది. కందుకూరి వీరేశలింగం జన్మదినాన్ని కల్చరల్ డే గా ప్రకటించాలని అన్నారు. ఇది మంచి సజషన్. తప్పకుండా పరిశీలిస్తాను. ఎస్.సి. ఆర్టిస్టులకు హౌజ్ సైట్స్, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలంటే మన ఆర్థిక పరిస్థితి, సమస్యలు ముందు పెట్టుకొని ఆలోచించాల్సి వస్తుంది. గౌరవ సభ్యులకు చిన్న సజషన్ చేస్తాను. మనందరికి ఎమ్.ఎల్.ఏ.లకు హౌస్ సైట్స్ కోటా 500 ఉంది. డి.ఆర్.సి. ఇన్‌ఛార్జ్ మినిస్టర్ ద్వారా మరో 500 ఇళ్లు వస్తాయి. టోటల్‌గా వెయ్యి ఇళ్లు మన చేతుల్లో ఉన్నాయి. అయరికీ సానుభూతి ఉన్నప్పుడు, మన నియోజకవర్గంలో ఎక్కడక్కడ ఇటువంటి కళాకారులు ఉన్నారో, వారితో కలిసి ఒకటి పెట్టుకొంటే ప్రభుత్వ పరంగా రావాల్సిన అవసరంలేదు. మనకు మనమే చేసుకోవచ్చు అని సజెస్ట్ చేస్తున్నాను. నేను దేవాదాయ శాఖ మంత్రి గారు ఒక కార్యక్రమంలో అనుకొన్నాము. దేవాలయాల్లో డ్యాన్స్ ఆర్ట్‌ని మళ్లీ రివైవ్ చేసి, తప్పనిసరిగా మన రాష్ట్రంలోని పుణ్య క్షేత్రాల్లో డ్యాన్సులు పెట్టాలన్న సజషన్‌ని అంగీకరిస్తున్నాను. సునీతా లక్ష్మారెడ్డి గారు కోణార్క్ ఫెస్టివల్ గురించి చెప్పారు. ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పి..వి. నర్సింహారావు గారి కలగా ఆమె చెప్పారు. ఆ విషయం నాకు తెలియదు. వారు డీటేల్డ్‌గా నాకు చెపితే పరిశీలిస్తాను. కోణార్క్ ఫెస్టివల్ క్యాలండర్ ఈవెంట్‌గా ఉంది. ప్రతి సంవత్సరం, ఒక మాసంలో దీన్ని జరుపుతారు. దీనిని తిలకించడానికి కళాపిపాసులు రాష్ట్ర, దేశ, ప్రపంచ వ్యాప్తంగా వస్తారు. రాజశేఖరరెడ్డి గారిప్రభుత్వ ఆధ్వర్యంలో మా శాఖ ద్వారా మూడు ఫెస్టివల్స్‌ని క్యాలండర్ ఈవెంట్స్‌గా మొదలు పెట్టాము. అక్టోబర్ మాసంలో 'డ్యాన్స్ ఫెస్టివల్', డిసెంబర్‌లో మ్యూజిక్ ఫెస్టివల్, ఫిబ్రవరిలో గోల్కొండ ఫెస్టివల్, కాంపోజిట్ కల్చర్‌లో హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్‌ని చూపించి పేరు ప్రఖ్యాతులు గావించిన కళాకారులే కాకుండా, అసలు ఏమీ భృతి లేని పేద కళాకారులకు అవకాశం ఇచ్చి జానపద కళాకారులకు అవకాశం ఇస్తూ మా ప్రభుత్వం పూర్తిగా సంపూర్ణంగా చిత్తశుద్ధితో కళాకారులను, కళలను ప్రోత్సహిస్తూ ముందుకు వెళుతోందని గౌరవ సభ్యులకు చెపుతున్నాను.

ఉ.9.10

## తిరుమల తిరుపతి దేవస్థానంలో అవకతవకలు

ప్రశ్న నెం.102(2504)

SriE. Dayakar Rao(Wardhannapeta), N. Amaranatha Reddy (Punganur), D. Ramesh (Madanpalli), Smt. L. Lalitha Kumari (Palamanair), A.S. Manohar (Chittoor) Challa Ramakrishna Reddy (Koilakuntla)- Will the minister for Endowments please to state:

(a) Whether it is a fact that special regulations are being implemented for the autonomy of Tirumala Tirupathi Devasthanams;
(b) Whether it has been brought to the notice of the Government that in Tirumala Tirupathi Devasthanams several irregularities are taking place in carrying out the works, in purchases and in giving promotions to the officials; and
(c) If so, the steps being taken by the Government in the matter?

**MINISTER FOR ENDOWMENTS (SRI M. SATYANARAYANA RAO):**

(a) No, Sir. Not at the present time.
(b) The Executive Officer has reported that no such irregularities are being committed.
(c) Does not arise.

శ్రీ ఎన్.అమర్‌నాథరెడ్డి :- అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానంలో మిగులు నిధులను ఛారిటబుల్ ట్రస్టులకు, రిలీజియస్ కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలని టి.టి.డి. యాక్ట్ 1/11 చెపుతోంది. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి దీనికి విరుద్ధంగా 'తుడా'కి పది కోట్ల రూపాయలు గ్రాంటుగా విడుదల చేసిన మాట వాస్తవమా? గతంలో టి.టి.డి. పాలక మండలిలో, ఒక వ్యక్తిని ఏదో ఒక రకంగా నియమించాలన్న ఉద్దేశ్యంతో, ఆర్డినెన్స్ పాస్ చేసి 'తుడా ఛైర్మన్‌ని' నియమించారు. అదీ చాలదన్నట్లు, తిరుపతి శాసనసభ్యుడికి, మహాద్వారా ప్రవేశం కల్పించడానికి జి.ఓ. ఇచ్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిది. తిరుమల తిరుపతి దేవస్థానం, ఛైర్మన్ గారు, నేనేమి తక్కువ కాదని, సినిమా వారికి, పారిశ్రామిక వేత్తలకు, స్వాములకు, వారి కుటుంబ సభ్యులకు ముఖద్వారం ద్వారా ప్రవేశం కల్పించిన మాట వాస్తవమా? కాదా.

తమిళనాడు కి చెందిన ఒక సంస్థ, టి.టి.డి.కి నాణ్యత లేని నెయ్యి సరఫరా చేసింది. ఆ సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి రద్దు చేస్తే, రాజకీయ వత్తిడి తెచ్చి, వర్క్స్ కమిటి ద్వారా, అదే సంస్థకి తిరిగి కట్టబెట్టిన మాట అవాస్తవమా? తిరుమలలో డ్రింకింగ్ వాటర్ నిమ్మిత్తం , కుమారధారా-పసుపుధార ప్రాజెక్టుకి, కావాల్సిన టెండర్లలో పనులు కట్టబెట్టడంలో అవకతవకలు జరిగాయి. సత్యనారాయణ అనే ఎస్.సి. పై ఆరోపణలు వచ్చాయి. అయనను రిటైరైన తరువాత, ఓ.ఎస్.డి. గా నియమించి, అదే నిర్మాణ పనులను అప్పగించిన మాట ఈ ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? దీనిపైన మీరు తీసుకొన్న చర్యలు ఏమిటి? అప్పుడప్పుడు జరిగే పాలక మండలి సమావేశాలకు, పాలక సభ్యులు హాజరౌతారు. ధర్మిక సంస్థలో పనిచేసే సభ్యులు నిబద్ధతతో ఉండాలి. పాలక మండలి సభ్యులే స్వామి డబ్బుని దుర్వినియోగం చేస్తుంటే, ఏ విధంగా అనుకోవాలో తెలియడం లేదు. ఆ పాలక మండలి సభ్యులు, 50లక్షల రూపాయలు ఖర్చు చేసి, 'స్కార్పియో వాహనాలు' కొన్నారు. ఇది ఆవాస్తవమా? ఇలా చేయడం, డ్రైవర్‌లు, డీజిల్ ఖర్చులు కూడా స్వామి సెత్తిన రుద్ధడం కాదా. ఇటువంటి వాటిని మీరు అరికడతామని అంటున్నారు. ఏమి చర్యలు తీసుకొంటున్నారు. మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎ.ఎస్.మనోహర్ :- అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రంచంలోనే అతి పెద్ద ధార్మిక సంస్థ . ప్రంచంలో హిందూ ధర్మ ప్రచారానికి, హిందుత్వం కాపాడే సంస్థలలో ఇది మొదటిది. దీనిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఈ దేవాలయం ఆంధ్రప్రదేశ్ లో ఉండడం మనకెంతో గర్వకారణం. గత కొన్ని నెలలుగా ఈ సంస్థ సరిగా నడవడం లేదన్న మాట వాస్తవం. కొంత మందికి మాత్రమే అనుమతి ఉన్న మహాద్వార ప్రవేశం, ఈ రోజు స్థానిక ఎమ్.ఎల్.ఏ.కి, ఎం.పి.కి ఇచ్చారు. ఇక్కడ ఉన్న ఎమ్.ఎల్.ఏ.లకు ఎం.పి.లకు కూడా ఇస్తే బాగుంటుంది. మాకు కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఇటువంటి ఉదంతాలు అక్కడ చాలా జరుగుతున్నాయి. కాళహస్తిలో ఒక భక్తుడు ఇచ్చిన భూమిని అతి తక్కువ రేటుకి ఈ పాలక వర్గం అమ్మింది. ఈ పాలక వర్గం, ఈ సంస్థని, వ్యాపార సంస్థగా చూస్తోందే తప్ప, ధార్మిక సంస్థగా చూడడం లేదని మా జిల్లాలోని వారికి అనిపిస్తోంది. మంత్రి గారు దీని విషయమై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు :- అధ్యక్షా, 'తుడా'కి పది కోట్లు మంజూరు చేయమని ఒక ప్రపోజల్ వచ్చిన మాట వాస్తవమే. కానీ, తిరస్కరించడం జరిగింది. పది కోట్ల రూపాయలు ఇవ్వలేదు. ముఖ్యద్వారం ద్వారా అలౌ చేస్తున్నారని చెప్పారు. ఒక స్థానిక ఎమ్.ఎల్.ఏ., ఎమ్.పి. వారిద్దరు, ముఖ్యద్వారం ద్వారా అలౌ చేయమని కోరారు. ఇతరులకు అవకాశం ఇచ్చినప్పుడు మా కెందుకు అనుమతి ఇవ్వడం లేదని, వారు కోరారు. ఆ ఇద్దరికి ఇవ్వడం జరిగింది. అక్కడ ఇర్రెగ్యులారిటీలు లేవని ఇ.ఓ. గారు

చెప్పారు. మీరు కొన్ని విషయాలు మెన్షన్ చేశారు. వాటి విషయంలో యింక్వైరీ జరిపిస్తాను. మీరు చెప్పిన విషయాలు నిజమైతే, సివియర్ యాక్షన్ తీసుకొంటానని అస్యూరెన్స్ ఇస్తున్నాను. గతంలో వాటికాన్ సిటీ, భక్తుల సందర్శనలోనూ, ఆలయానికి వచ్చే ఆదాయంలోనూ నెం.1 గా ఉండేది. నేను రెండుపర్యాయాలు వాటికాన్ సిటికి వెళ్లి వచ్చాను. నేడు, తిరుపతి దేవస్థానం భక్తులరాకలోనూ, దేవాలయానికి వచ్చే ఆదాయం లోను వాటికాన్ సిటీని మించిపోయింది. ఈ తిరుపతిని కాపాడాలన్న ఆదుర్దా మీకెంతైతే ఉందో, దానికి రెండింతల ఆత్రుత నాకూ ఉంది. తప్పకుండా కాపాడుకొందాము. దీనిని రక్షించుకోవాల్సిన బాధ్యత నాపైన, మనందరిపైనా ఉంది. మీరంతా నాతో సహకరించాలని కోరుతున్నాను. మీరు ఇంకేమైనా ఇర్రెగ్యులారిటీలు ఉంటే నాతో చెప్పండి. తప్పకుండా డీటేల్డ్ యింక్వైరీ చేయిస్తాను. ఇటువంటివి జరిగితే తప్పకుండా యాక్షన్ తీసుకొంటాను.

శ్రీమతి ఎల్. లలితకుమారి:- అధ్యక్షా, ఇంతకు ముందు మాట్లాడాని సోదర సభ్యులు చాల ప్రశ్నలు అడిగారు. ఇది ఒక స్వతంత్ర ప్రతిపత్తి కల దేవస్థానం. అటువంటి దేవస్థానం, ఈ మధ్య కాలంలో ప్రపంచ వార్తల్లోకి ఎక్కింది. అక్కడ ఏమి జరుగుతోంది. ఇటువంటి వార్తలు వచ్చి సంచలనాలను సృష్టిస్తున్నాయి.
ఉ. 9.20

తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణలో ప్రభుత్వం జోక్యం ఎక్కువ అవుతున్నది. ఈ మధ్య కాలంలో ఈ ప్రభుత్వం జోక్యం వల్ల అసలు భక్తులు కాని రాజకీయ భక్తుల ప్రమేయం ఎక్కువ అవుతున్నది. వీరి ప్రమేయంతో సామాన్య భక్తులకు ఎకామిడేషన్, దర్శనం దొరకక ఇబ్బందుల పాలవుతున్నారు. అందరికీ, ఈ విషయం తెలిసిందే. ఇలాంటి దానిని తగ్గించడానికి అసలు భక్తులకు అకామిడేషన్, దర్శనం ఏర్పాట్లు చేయడానికి మీరు ప్రత్యేకంగా ఏం చర్యలు తీసుకుంటారు? ఇంకొకటి, భక్తులు వచ్చినపుడు అకామిడేషన్ తీసుకుంటే అడ్వాన్సు పే చేసి, పోతూ వుంటారు. దర్శనానంతరం తిరుగు ప్రయాణం హడావుడిలో అడ్వాన్సు తీసుకోకుండానే రిటర్న్ పోతున్నారు. ఆ విధంగా వచ్చిన అడ్వాన్సు మిగిలిన డబ్బు రూ.8 లక్షల 50 వేలు సుమారుగా ఉన్నట్లు తెలుసింది. దీనిని ఆడిట్ ఏమైనా చేశారా అని అడుగుతున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు : అధ్యక్షా, మంత్రి గారు వారి జవాబులో అవకతవకలు జరిగితే విచారణ చేయిస్తామని అన్నారు. చాలా సంతోషం. టిటిడి నిధులు లూటీ చేస్తున్నారని దేవాదాయ శాఖా మంత్రి ఎమ్మెస్ గారి సంచలన వ్యాఖ్య. అధ్యక్షా, మీ దృష్టికి టిటిడి బోర్డు సుబ్బిరామిరెడ్డి గారు ఒక అడ్వయిజరీ కౌన్సిల్ 50 మందికి వేయడం జరిగింది. డబ్బున్న వారు, వ్యాపారస్థులు అక్కడ బిజినెస్‌లో సహకరించడంలోనో, ఎందులోనో వాళ్లను వేయడం జరిగింది. అది మీ దృష్టికి వచ్చిందా? మహా ముఖ ద్వారం ద్వారా ఎవరు పోతారో ఏ నిబంధనలు ఉన్నాయో మీకు తెలుసు. అలాంటిది. వ్యాపారస్థులు, సినిమా యాక్టర్సు, డబ్బులున్న వాళ్లు , రాజకీయ పలుకుబడి ఉన్న వారందరికీ ఈ మహా ద్వారం ద్వారా పంపుతున్నారు. అందు వల్ల దాని పవిత్రత దెబ్బ తింటుంది. మీరు ఈ విధానం ద్వారా రాష్ట్రాన్ని చెడ గొడుతున్నారు. టిటిడి ని కాపాడండని నేను మిమ్మల్ని కోరుతున్నాను. ఎందుకంటే దాని పవిత్రతను కాపాడాలి. ఆ విధంగా మీరు దాని పవిత్రతను నాశనం చేయకండని కోరుతున్నాను. ఈ రోజు జె.టి.ఓ. గా ధర్మారావును వేశారు. పోయినసారి ఇదే విషయాన్ని అసెంబ్లీలో అడిగితే ఆ రోజు నాకు తెలియదు, ఎలా పడిందో అన్నారు. మరి జె.టి.ఓ.ను కోర్టు కూడా మందలించడం జరిగింది. అది అడిగితే మళ్లా అతనిని ఓఎస్‌డి గా పోస్టు వేశారు. రాష్ట్రంలో ఎన్నో పోస్టులు మీరు సృష్టించారు. ఈ సలహాదారు, ఆ సలహాదారు అని మీరు పెట్టుకోండి. దయచేసి, టిటిడిని కూడా నాశనం చేయకండి. ఓఎస్‌డి పోస్టు ఎన్నడూ లేనిది మీరెలా పెట్టారు? అది మీ మనస్తత్వానికి పడదు. దయచేసి, హోటల్సు, ధర్మ సత్రాలు, గెస్ట్ హౌసులు, కట్టాలంటే సీనియారిటీ ఉండాలి. దానిలో ఎటువంటి పైరవీలు ఉండవు. స్థలాలు కేటాయించాలంటే చాలా ఇబ్బంది. మంత్రి తలుచుకున్నా స్థలాన్ని సేకరించడం చాలా కష్టం. అలాంటిది ఎవరడిగితే వాళ్లకు, డబ్బున్న వాళ్లకు, పలుకుబడి ఉన్న వాళ్లకు అందరికీ స్థలాలు సేకరించడం జరుగుతున్నది. ఇది నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నది. సుబ్బిరామిరెడ్డి గారు ఇంతకు ముందు గెస్ట్ హౌసు కట్టారు. మళ్లీ రెండు మూడు కడుతున్నారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, 'తుడా' కు పది కోట్ల రూపాయలు శాంక్షను చేశారు. కాని ఇంత వరకూ ప్రపోజల్స్ రాలేదు. ఆ విషయం ఏమిటి? ఈ రోజు టిటిడిలో 16 వేల మంది స్టాఫ్ ఉన్నారు. రోజూ నలభై యాభై వేల మంది భక్తులు వస్తారు. అంటే ముగ్గురు భక్తులకు ఒక స్టాఫ్ లెక్కన అక్కడ ఉన్నారు. ఈ స్టాఫ్ కారణంగా విపరీతంగా బడ్జెట్ మీద భారం పడుతోంది. దానికి ఏమైనా మీరు ఆలోచన చేస్తారా? అదే విధంగా సుదర్శన్ కంకణానికి నాలుగున్నర రూపాయలు చెల్లిస్తున్నాము. అది చాలా తక్కువగా ఉంది. దానిని గురించి కూడా మంత్రి గారు ఆలోచన చేయాలి. మన రాష్ట్రంలో 36 వేల దేవాలయాలు ఉన్నాయి. వేలాది మంది ఉద్యోగులు, అర్చకులు ఉన్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నదేమంటే దేవుడికి వస్తున్నటువంటి వస్త్రాలు, వస్తువులు గానీ ఇతరత్రా గానీ కారు చౌకగా అమ్మడం వల్ల తిరుపతి దేవస్థాన ఆదాయానికి గండిపడుతోంది. ఐదు పైసల బిళ్ల లేకుండా ఉన్న ప్రాజెక్టు అది . డబ్బులు వస్తున్నాయి. అనేక సార్లు కమిటీలో దీనిని మేము ఎత్తి చూపించాము. దీని మీద మీరు ఏమైనా పరిశీలన చేస్తారా? అక్కడ లడ్డు రూ. 5 కు అమ్ముతున్నారు. హైదరాబాద్‌లో వినాయకుని చేతిలో పెట్టిన లడ్డు రూ. 50 వేలకు అమ్ముడు పోతున్నది. మరి మీరు అక్కడ ఆదాయం రావడానికి ఏమి చేస్తున్నారు? అక్కడ అధికారులు లాంగ్ స్టాండింగ్‌గా 10, 15 సంవత్సరాలు ఉండి పాతుకు పోవడం మూలంగా అవకతవకలు జరుగుతున్నాయి. అక్కడి కార్మికులను హింసిస్తున్నారు. దాని మీద మీరు ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ జి. కిషన్ రెడ్డి : ధార్మిక కార్యక్రమాలకు ఎంత ఖర్చు పెడుతున్నారు?

శ్రీ ఎమ్. సత్య నారాయణ రావు : అధ్యక్షా, సభ్యురాలు లలిత గారు వేసిన మొదటి ప్రశ్న, ఈ మధ్య ప్రభుత్వం తరఫునుంచి అక్కడ ఇంటరప్షన్స్ చాలా ఎక్కువ అవుతున్నాయని, ఎకామిడేషన్, ఇతర విషయాలలో గానీ జోక్యాలు ఎక్కువ అవుతున్నాయని అంటున్నారు. ఇంకోరు అక్కడ అన్నీ అవకతవకలు అవుతూ ఉంటే మీరు చూసుకుంటూ కూర్చుంటున్నారు. ఏమి చర్యలు తీసుకుంటారు అని అడుగుతున్నారు. లూటీ చేస్తున్నారని మాట్లాడుతున్నారు. లూటీ అంటున్నారు. దానిపై ఏమి స్టెప్ తీసుకుంటారు అని అడుగు తున్నారు. లూటీ ఏమీ లేదు. లూటీ మీరు చేశారు. బాబు గారి హయాంలో రెండు హాస్పటల్స్, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ కోసం కోట్లాది రూపాయలను మీరు శాంక్షన్ చేశారు. మేము కాదు. మీరు శాంక్షన్ చేశారు. అందువల్ల నేను బాధతో చెప్పాను. ఇప్పుడు ఏదయితే ఆ బాధ్యత ఉందో దానినుండి తప్పించండని మేము అడిగాము. ఆ విధంగా తప్పిస్తే , మేము దిక్కులేని దేవాలయాలను ఆదుకుంటాము. దాని విషయం చెప్పాను. ఇది చేసింది మీరు. దయాకర్ గారూ ఇది చేసింది మేము కాదు. మీరు. ఇది బాబు హయాంలో చేసింది. చాలా డబ్బు డైవర్ట్ చేశారు. అది రాంగ్. ఇది మంచిది కాదు. దీని మీద చాలా క్లియర్‌గా సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వచ్చింది . రిలీజియస్ పర్పసెస్‌కు తప్ప వేరే వాటికి దీనిని వాడవద్దు అంటున్నారు . అయితే ఇది చేసింది మేము కాదు. ఆ గవర్నమెంట్ చేసింది కాబట్టి ఇప్పుడు మేము ఏమీ చేసే పరిస్థితి లేదు . ఒక వేళ రిట్రాస్పెక్టివ్‌గా చేయాలంటే అది చేసే పాజిబిలిటీ లేదు. కాదు. ఇక మీదట ఇటువంటి వ్యవహారం చేయకుండా ఉంటాము. తర్వాత మిస్ యూజ్ చేయకుండా చూస్తాము. మహాద్వారం నుంచి వెళ్లడం గురించి చెప్పారు. సుబ్బి రామి రెడ్డి గారి పేరు ప్రస్తావించారు. 52 మందిని ఆ ద్వారం నుండి తీసుకు పోయారని అన్నారు. అలా తీసుకు పోవడం అనేది తప్పు. మీరిచ్చిన ఆ ఇన్ఫర్మేషన్ కరెక్టు కాదు. నేను కూడా ఆ త్రోవ నుండి పోను. నేను వెళ్లవలసి వచ్చినా , అటునుంచి వెళ్లడానికి ఎన్‌టైటిల్ అయినప్పటికీ క్యూలోనే పోతాను తప్ప అలా వెళ్లను. ఎందుకండీ మీరు క్యూలో వెళతారు అని అక్కడి వాళ్లు అడిగినప్పటికీ, నేను స్వయంగా క్యూలోనే వెడతాను గానీ మహా ద్వారం నుంచి వెళ్లను. మీరు 52 మందిని అక్కడి నుంచి తీసుకు వెళుతున్నారని చెప్పిన విషయం తప్పు . ఎవరినీ తీసుకు పోవడం జరగలేదు. మేము ఎవరినీ ఎలవ్ చేయడం లేదు. వారు ఎవరిని తీసుకుపోతున్నారో చూపించమనండి. నేను చర్య

తీసుకుంటాను. ఆ విషయంలో స్ట్రిక్ట్ ఆర్డర్స్ ఇష్యూ చేశాము. ఎవరూ కూడా అక్కడ నుంచి వెళ్లరు. అక్కడ నుంచి వెళ్లడానికి చీఫ్ మినిష్టర్, ఎండోమెంట్స్ మినిష్టరుగా నేను, రాష్ట్రపతి, ప్రధాన మంత్రి , గవర్నరు గారికి తప్ప ఇక ఎవరికీ అక్కడ నుండి వెళ్లడానికి వీలు లేదు. అక్కడి ఛైర్మన్ , మెంబర్స్ కూడా వెళ్ల వచ్చు. తప్ప ఇంక ఎవరూ వెళ్లడానికి లేదు. ఎవరినీ తీసుకు వెళ్లరు.

**ఉ.9.30**

అధ్యక్షా, నాకు ఎంత ఆతురత ఉన్నదో ద యాకరరావుకు తెలుసు. ఐ వాంట్ టు ప్రొటక్టు . సభ్యురాలు కూడా మాట్లాడుతూ మనకు ఎంతో అదృష్టం వున్నది దానిని మనం కాపాడుకోవలసిన అవసరం వున్నదని చెప్పారు. మనకు చెడ్డపేరు వచ్చేటట్టు వుంటే భక్తుల మీద కూడా ఇన్‌ఫ్లూయన్సు పడుతుంది. ఎందుకంటే ప్రపంచ దేశాల నుంచి భక్తులు వస్తున్నారు. మాకు దర్శనం కావాలని ఎన్ఆర్ఐల నుంచి ప్రెజర్ వస్తున్నారు. అది ఒక్కటే మనకు ఉన్న ఎసెట్టు. ఆ దేవుడ్ని రక్షించుకుంటే అన్ని విధాలుగా మనం క్షేమంగా వుంటాము. ఆ దేవుడ్ని బాగా చూసే దాంట్లో మీరు సహకరించండి ఏమైనా పొరపాట్లు వుంటే నా దృష్టికి తీసుకురండి, నేను యాక్షన్ తీసుకోకపోతే అప్పుడు అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం ): అధ్యక్షా, మంత్రిగారు ఒక మాట చెప్పారు డబ్బులు అంతా ఖర్చు పెట్టారని, తిరుపతిలో హాస్పటల్ ఒకటి పెట్టిన మాట వాస్తము. ఎందుక ంటే ఒక వెనుకబడిన జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నప్పుడు అభివృద్ధి చేయకపోతే పిల్గ్రిమ్స్ వచ్చినప్పుడు దాని ఇండికేషన్ తిరుపతి డెవలప్ కానప్పుడు ఇంకో విధంగా ఉంటుంది. తిరుపతికి వచ్చేపాపులేషన్ మొత్తం దేవుడి దగ్గరకు వచ్చే వాళ్లు తప్ప ఇంకొటి కాదు. ఆ విధంగా వచ్చినప్పుడు కనీస అవసరాలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డిప్ చేయాలి, ఆ ఉదేశ్యంతోనే కొంతవరకు చేశాము. పుటపర్తి సత్యసాయిబాబాగారు ఒక ఆసుపత్రి కట్టి చాల ఫ్రీగా ట్రీట్‌మెంటు చేస్తున్నారు. ఈవిన్ హార్టు ఆపరేషన్ చేస్తున్నారు. అదే ఉద్దేశ్యంతో ప్రాణదానం అనే కార్యక్రమం చెప్పారు. డబ్బులు వసూలు చేసి ఆ డబ్బులు ఆ హాస్పటలకే ఖర్చు పెడితే బాగుంటుంది, బ్యాక్ వర్డు జిల్లాలు ఉన్నాయి అదే ఉద్దేశ్యంతో చేసింది. మీరు ఆలోచించి ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలో తీసుకోండి. ఈ రోజు పవిత్రత దెబ్బతినే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. దాని గురించి మీరు ఆలోచించండి. నేను బాగా చేస్తున్నాను అని మీరు చెప్పారు. కాని ఈ రోజు పేపర్లో ఆర్టికల్సు వస్తున్నాయి, అక్కడకు పోయిన వాళ్లు చెబుతున్నారు, కరప్షన్ పెరిగింది క్లీన్‌నెస్ తగ్గింది, పవిత్రత దెబ్బతింటూ వున్నది . రాజకీయ మీటింగ్‌లు పెట్టే పరిస్థితికి వస్తున్నారు. దయచేసి ఆ విషయాలు ఆలోచించండి. నేను మిమ్ములను కామెంటు చేయడానికి కాదు. మనకు ఒక పెద్దవరం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచంలోనే వ్యాటికన్ తరువాత పెద్దది తిరుమల తిరుపతి దేవస్థానం, పవిత్రత వుంటే ఎక్కువ ప్రజలు వస్తారు. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి . అవి అన్ని చెప్పడం కరెక్టు కాదు.దయచేసి ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోండి రాబోయే రోజుల్లో పవిత్రత కాపాడడం కోసం మంచి నిర్ణయాలు తీసుకోమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .సత్యనారాయణరావు: అధ్యక్షా, బాబుగారి ఆదుర్దా అర్థం చేసుకుంటా, వారి జిల్లా. అంత మాత్రం చేత.... he can not say like that. కానిస్ట్యుషన్‌లో అంబేద్కర్ రాశారు. ఎడ్యుకేషన్ ప్రభుత్వం ఇవ్వాలి, హెల్త్ కూడా ప్రభుత్వం ఇవ్వాలి, దానిని చేయకుండా ఒక రిలిజియన్ ఇన్‌స్ట్యూషన్, దానికి మంచి పర్పస్ చేస్తున్నాను. బ్యాక్‌వర్డు జిల్లా అని చేశాము అంటే ఏమి అర్థం అండీ, ఇది న్యాయం కాదు. సుప్రీమ్‌కోర్టులో జడ్జిమెంటు వచ్చింది, మొత్తం రూల్సు చూపించుతాను, డిటైల్డు జడ్జిమెంటు ఇచ్చినది.ఒక రిలిజియస్ ఇన్‌స్ట్యూషన్ నుంచి ఏట్టి పరిస్థితులలో కూడా అదర్ పర్పస్ కోసం డబ్బులు డైవర్టు చేయవద్దు. హై యెస్టు బాడీ ఆఫ్ ద కోర్ట్సు. అది మీరు చేసిన పనే ఇప్పుడు మేము ఏమి చేయకున్నా ఉన్నాము. అందుకే నేను చెప్పాను మేము చేయడం లేదు అది మీ కాలంలోజరిగింది. మీ ఉద్దేశ్యం మంచిదే కాదనను. బ్యాక్‌వర్డు ఏరియాలో హాస్పటల్ పెట్టారు. అక్కడ మా పని మీరు చేస్తున్నారు. మీ వాళ్ల అంతా నాకు రిప్రజంటేషన్ ఇస్తున్నారు. సి.జి.ఎఫ్. 48 కోట్ల రూపాయల

శాంక్షన్ చేశారు.ఇప్పుడు నా నెత్తి మీద కూర్చొన్నారు. సిజిఎఫ్‌లో ఒక్క నయాపైసా లేకుండా చేశారు, పోతు పోతు 48 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి పోయారు. నేను ఎక్కడ నుంచి తేవాలి 48 కోట్ల రూపాయలు. మిత్రులు అందరు వచ్చి అడుగుతున్నారు మా దేవాలయానికి డబ్బు ఇవ్వండని, డబ్బు లేదు. మీరు 48 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసిన నేను ఒబ్లయిజ్ చేయవలసి వుంటుంది. అందు కొరకు రిసోర్సుసెస్ మొబలైజ్ చేస్తున్నాము. దయచేసి సహకరించండి. ఆయొక్క ఫండ్సు డైవర్టు కాకుండా చూడండి. మీరు అదృష్టవంతులు మీ జిల్లాలో దేముడు ఉన్నాడు. ఆ దేవుని దయవల్లనే మీరు ముఖ్యమంత్రి అయ్యారు. వారు లేకపోతే ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతారు. ఆ దేవుని కృపా, చంద్రగిరి ప్రక్కన క్రిందకే మీ ఊరు నారావారి పల్లె, దగ్గరే వున్నది. దేవుడు మంచి వారు మిమ్ములను ముఖ్యమంత్రి చేసినాడు, రెండు టర్మ్స్ చేశావు, మొత్తం సెంట్రల్ గవర్నమెంటుని కంట్రోల్ చేశావు. వెంకటేశ్వరుని కృప, తప్పింది కాబట్టి నీ పని అయిపోయింది. అందుకొరకే దేవుడ్ని రక్షించుకుందాము. దేవుడ్ని రక్షించుకొంటే మేము క్షేమంగా వుంటాము. దేవుడిని రక్షించుకోకపోతే మా పని కూడా అవుతుంది. అది కూడా చెబుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇటీవల కాలంలో వెటర్నరీ యూనవర్శిటీకి డబ్బు కేటాయించారు. అదే విధంగా తిరుపతికి కూడా కొంత డబ్బులు ఇచ్చారు. అవి వెరిఫై చేసుకోండి. మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేకపోతే నేను ఏమి చేయలేను. నేను అడిగింది పవిత్రతను కాపాడమన్నాను. మంత్రిగారు మీరు ఒకటి గుర్తు పెట్టుకోండి. నేను 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుండి ఒక్క బ్రహ్మోహోత్సవాలు సందర్భంలో తప్ప మిగతాప్పుడు క్యూలోనే పోయేవాడిని, నాకు ఎల్జిబుల్టి వున్నా అది గుర్తు పెట్టుకోవాలి. ఈ రోజు మీరు కాదు అందరు లీడర్సు పెత్తనం చేస్తున్నారు, మెయిన్ గేట్ ద్వారా పోతున్నారు. ఇది మంచిది కాదు. నేను అడిగేది మిమ్ములను పవిత్రత కాపాడితే, ప్రజలు, డబ్బులు వస్తాయి. అపవిత్రత మాత్రం చేయవద్దు దయచేసి కోరుతున్నాను. ఆ డిసిప్లయిన్ తీసుకురండి, రాజకీయాలు చేస్తే మరొక ప్లేస్‌లో చేయండి. తిరుమల తిరుపతి దేవస్థానం దగ్గర రాజకీయాలు, అపవిత్ర కార్యక్రమాలు చేయవద్దు అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .సత్యనారాయణరావు: అధ్యక్షా, అపవిత్రత చేసే ప్రశ్నే లేదు. So long as I am the Endowments Minister, I would assure you that I won't allow such things to take place. మిస్‌యూజ్ చేసేటటువంటి పరిస్థితి లేదు. నేను స్వయంగా క్యూలో పోతున్నాను. నేను పవిత్రత కాపాడాలని చెప్పి నేను అదే దీక్షతో, పట్టుదలతో ఉన్నాను. మీరు సహకరించండి నేను తప్పకుండా చేస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మా పార్టీ తరుపున తప్పకుండా సహకరిస్తాము.స్థానిక ఎంపిటి, ఎంఎల్‌వి, నేరుగా ముఖద్వారం ద్వారా పంపేదానికి జి.ఒ. ఇస్యూ చేశారు. ఇవి అన్నీ మాట్లాడితే ఏ విధంగా సమర్ధించుకుంటున్నారు. నాకు అర్ధం కాలేదు. మీరు తెలిసే చేశారా? మీకు తెలియకుండా చేస్తున్నారా? మీరు ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. ఎండోమెంటు యాక్టు పర్మిట్ చేయకపోతే ఒక అతన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి జాయింట్ ఇ.ఒ.గా వేశారు. ఇదే హౌస్‌లో మీరు సమాధానం చెప్పారు నాకు తెలియదని ఒకవేళ కోర్టుకు వేరే వాళ్లుపోతే కోర్టులో తప్పకుండా వ్యతిరేకంగా వస్తుందని జి.ఒ. ఇచ్చి ఒ.ఎస్.డి.గా వేశారు. అది ఈ రోజు మళ్లీ యాక్టులో పెడుతున్నారు. ఇవి అన్ని మీరు చేస్తూ మేము పవిత్రత కాపాడుతున్నాము, చాల పర్‌ఫెక్టుగా ఉన్నాము అంటున్నారు. దయచేసి మిమ్ములను కోరేది నూటికి నూరు పాళ్లు మేము మీకు సహకరిస్తాము, పవిత్రను కాపాడుకోడానికి ప్రయత్నం చేయండి, నేను చెప్పుకుంటూపోతే ఇంకా చాలా ఉన్నాయి ఇది మంచిది కాదు. ఇప్పుడు మీరు కొంతవరకు కాన్‌సెంట్రేట్ చేసి పవిత్రతను కాపాడండి.

## వక్ఫ్ భూముల దురాక్రమణ

**ప్రశ్న నెం .103 (2027)**

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు), ఆనం రామనారాయణరెడ్డి(రాపూరు), ఆదాల ప్రభాకర్‌రెడ్డి(సర్వేపల్లి), పి.శ్రీనివాసులురెడ్డి (కోవూరు), టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్), దేవినేని ఉమమహేశ్వరరావు (నందిగామ), వి.నరేందర్‌రెడ్డి (మహబూబాబాద్), జి. వీర శివారెడ్డి(కమలాపురం), కె.జోగులు (పాలకొండ), డి.రమేష్, అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకత్‌పురా), మహ మ్మద్ ముక్తదా ఖాన్ (కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి (చార్మినార్), మహ్మద్ మొజాం ఖాన్( ఆసిఫ్‌నగర్) – గౌరవనీయులైన మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డు నిర్వహణ క్రింద ఉన్న ఆస్తుల విలువలను ప్రభుత్వం అంచనా వేసిందా?

ఆ) చాల మటుకు వక్ఫ్ భూములు ఆక్రమణకు గురి అయిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోదలచిన చర్య ఏమిటి?

**మైనార్టీల సంక్షేమ శాఖ (శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్)ః**

అ) మొదటి సర్వే నివేదికలో అందిన సమాచారం ప్రకారం వక్ఫ్ ఆస్తుల విలువ రూ. 1,385 కోట్లగా అంచనా చేయడమయింది.

ఆ) అవునండీ

ఇ) 1995, వక్ఫ్ చట్టంలోని 51,52,54,55 విభాగాల క్రింద చర్య తీసుకోవడం జరుగుతున్నది.

**ఉ.9.40**

శ్రీ ఆనం వివేకానందరె డ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్నకంటే అడిగేవారి సంఖ్య జాస్తి అయినది. ప్రశ్నవేసినవారు ఎక్కువ అయ్యారు. ఈరోజు దీని ప్రాధాన్యత ఈవిధంగా ఉన్నది. ఇప్పటిదాకా టి.టి.డి.పై చర్చ అయినది, ఇప్పుడు వక్స్ ఆస్తులపై చ ర్చ జరుగబోతున్నది. వీరిద్దరూ కవలపిల్లలు. వక్ఫ్ ఆస్తులు అనేవి మన రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క ఊరిలో, ప్రతి ఒక్క గ్రామంలో ఉన్నాయి. ముఖ్యంగా దర్గాలు, పటియాలు, పీర్లచావడిలు, ఖాజా మాన్యాలు, ముసాఫిర్‌ఖానాలకు ప్రాపర్టీస్ ఉన్నాయి. ఈ ప్రాపర్టీస్‌లో 75%కంటే ఎక్కువ భూములను ఆక్యుపై చేశారు. వీటి విక్రయాలు జరిగిపోయి అక్కడ పర్మనెంట్ కన్‌స్ట్రక్షన్స్ కూడా వస్తున్నాయి. ఇళ్లు, కాంప్లెక్సులు వచ్చాయి. వీటిపైన సరైన అవగాహన ఉన్న అధికారిగాని, వ్యవస్థగాని ఈరోజువరకు లేదు. ఒక్క హైదరాబాద్ సెంటర్‌లో ఉన్న వక్ఫ్‌బోర్డ్ తప్ప మిగతా ఏ జిల్లాలోనూ వక్ఫ్‌బోర్డ్‌కు సంబంధించిన వివరాలు మనకు దొరకవు. వక్ఫ్‌బోర్డ్ ఆఫీస్‌కు వెళితే ఎంత అభద్రంగా ఉంటుందంటే అంత అభద్రంగా ఉంటుంది. ఈ వక్ఫ్ ప్రాపర్టీస్‌ను కాపాడవలసిన అవసరం మనమీద ఎంతో ఉన్నది. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాపర్టీస్‌ను తెగ అమ్మారు. దీంట్లో చాలామంది గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఉన్నారు. వారి ఇష్టం వచ్చినట్లు ఈ ప్రాపర్టీస్ అన్నీ అమ్ముకున్నారు. ఆ పరంపర ఈరోజుకూ కొనసాగుతోంది. దానికోసం వక్ఫ్‌బోర్డ్ ఆఫీసుకు వెళితే, నిజంగా చెబుతున్నాను, అక్కడ ఎవరికి ఏ ఒక్క ఇన్ఫర్మేషన్ రాదు. ముఖ్యంగా ముజావిర్లు, ఫకీర్లు, ముల్లాలు అక్కడకు వెళితే అక్కడ ఇన్ఫర్మేషన్ ఇచ్చే మెకానిజం లేదు. అదే ఒక కబ్జాదారుడు, ఒక ల్యాండ్‌గ్రాబర్ వక్ఫ్‌బోర్డ్‌కు వెళితే మొత్తం ఇన్ఫర్మేషన్ అతని చేతులలో ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే ల్యాండ్‌గ్రాబర్స్‌కు అది ఒక సువర్ణభాండాగారము, ఒక ధనభాండాగారం. ఎప్పుడుపడితే అప్పుడు ఆ ప్రాపర్టీస్ వివరాలు తీసుకురావటం, అమ్ముకోవటం చేస్తున్నారు. దీనికి సరైన, నిర్దిష్టమైన ఒక చట్టం ఏర్పాటుచేయాలి. దీనికి సరైన మెకానిజంలేదు. ఎండోమెంట్ యాక్ట్‌లో ఉండే పకడ్బందీ వ్యవహారాన్ని ఈ వక్ఫ్‌బోర్డ్‌లో కూడా ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఉన్నది. ఈ ప్రాపర్టీస్ అన్నింటినీ ఆన్‌లైన్‌లోకి

తీసుకురావాలి. అదేవిధంగా కార్పొరేషన్ ఆఫీస్‌లలోగాని, మునిసిపల్ ఆఫీస్‌లలోగాని, రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లలోగాని ఈ వక్ఫ్ ఆస్తులను ఇయర్‌మార్క్‌చేసి వీటిని ఎవరూ కబ్జా చేయకుండా సేల్‌డీడ్‌లో ............

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌లో మొత్తం బ్యాక్‌గ్రౌండ్ చెబుతూపోతుంటే సమయం సరిపోదు. ప్రశ్నపై మినిస్టర్‌గారు జవాబు చెప్పారు. దానిపై ఫర్‌దర్ సప్లిమెంటరీస్ 1, 2, 3గా అడిగితే దానికి జవాబు చెప్పవచ్చును. అందరూ కోఆపరేట్‌చేస్తేనే క్వశ్చన్ అవర్ అవుతుంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: నేనేమీ అనటంలేదు సర్. ధార్మికసంస్థలకు ధర్మగుణం కలిగినవారు దానం ఇచ్చినందువలన ఏర్పడిన ఆస్తులు ఇవి. వీటిగురించి కూడా మనం చర్చించకుండా బాంబులగురించి, వేటకొడవళ్లగురించి, మాఫియా లీడర్లగురించి మనం చర్చించాలా? అందుకనే అడుగుతున్నాను. అందువలనే వివరంగా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఇప్పుడు మిగిలిన 25% భూమినైనా ఇయర్‌మార్క్ చేసే అవకాశం ఉన్నదా, లేదా అని నేను ఖచ్చితంగా అడుగుతున్నాను. వాటిచుట్టూ కంచెవేసే అవకాశం ఉందా, లేదా? ఈ ప్రాపర్టీస్ అన్నీ ఆన్‌లైన్‌లోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ జరగకుండా చేసే అవకాశం ఉన్నదా, లేదా? ఉదాహరణకు ఒక్క నెల్లూరు టౌన్‌లోనే 187 ఎకరాల 38 సెంట్ల వక్ఫ్ భూమి ఆక్రమించి ఇళ్లు కట్టారు. ఖాజా సర్వీసెస్‌క్రింద 177 ఎకరాలు ఆక్రమించి వారు సొంతంగా చేసుకుంటున్నారు. 5 సంవత్సరాలకు ఈ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టారు. ఆ కట్టింది కూడా వక్ఫ్‌బోర్డు మెంబరే.

మిస్టర్ స్పీకర్: మీరు పూర్తిచేయండి. This is Question Hour. మీవద్ద ఇన్ఫర్మేషన్ ఉంటే డిమాండ్స్ ఉన్నాయి, దాంట్లో చర్చిద్దాం.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: పోయినసారి వక్ఫ్‌బోర్డు డబ్బులతో షాపింగ్ కాంప్లెక్స్ కట్టారు. గతంలో ఉన్న వక్ఫ్‌బోర్డ్ మెంబర్సే ఈ రోజుకు దానిని అనుభవిస్తున్నారంటే ఇంతకంటే నేను ఏమి చెప్పలేను. మీద్వారా మంత్రిగారిని ఒకటి అడుగుతున్నాను. నెల్లూరులో ఉన్న బారాషాహిద్ దర్గా ల్యాండ్ ప్రాబ్లమ్‌ను ఎప్పటిలోగా తీరుస్తారు? దానికి ఒక నిర్దిష్టమైన టైమ్, డేట్ ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఆక్యుపై చేయబడిన వక్ఫ్ ప్రాపర్టీస్‌కు మార్కెట్‌రేటు విధించి వాటినుండి కలెక్ట్ చేసిన ధనాన్ని, అలాగే ఈరోజు ఖాళీగా ఉన్నటువంటి వక్ఫ్ భూములను ఆక్షన్‌వేసి వాటిద్వారా వచ్చే ధనంతో కొన్ని మంచి కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేయటానికి, ముఖ్యంగా ఉర్దూ పాఠశాలలు, ఉర్దూ భాషాభివృద్ధికి సహాయం చేయటంతోపాటు మతగురువులు, వారి కుటుంబాల అభివృద్ధికి పాటుపడే అవకాశం ఏదైనా ఉన్నదా?

MR. SPEAKER: Vivekananda Reddy garu, this is not proper. నేను చెప్పేది చెబుతున్నాను. మీరు అయినప్పటికీ కొనసాగిస్తున్నారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అయిపోయింది సర్, ఒక్క నిమిషం సర్. ఈ ధనంతో, ఈ నిధితో ఓల్డ్ ఏజ్‌లో ఉండే ముస్లింల కొరకు ఓల్డ్ ఏజ్ హోమ్‌లు ఏర్పాటుచేస్తే బాగుంటుంది. వీటన్నింటికీ సరైన మెకానిజం తయారుచేసి ప్రతి జిల్లాలో వక్ఫ్‌బోర్డ్ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రయత్నించే అవకాశం ఉన్నదా, లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, the answer given with regard to the first question is that the Wakf Properties were estimated at a value of Rs.1,385 crores. But this is found to be not correct. The above value was arrived at in the year 1962 or 1970, So, the Hon'ble Minister has given us a value which was arrived at in the year 1970. Now, we are in 2005 and the value of Wakf Properties might have certainly increased manifold. Therefore, instead of giving a value which is 30 to 35 years old, the

Minister might have made us available the value arrived at, at least 10 years back. Sir, with regard to Wakf Institutions, we have got 35,703 wakf institutions, covering an area of 1,45,511.74 acres. Sir, it is painful to point out that out of these 1,45,511.74 acres, nearly 81,591.40 acres of land, i.e., 56% of the land has been subjected to encroachments.

**ఉ.9.50**

56% is under encroachment. The Minister has furnished answer to © that action is being taken under section 51, 52, 54 and 55 of Wakf Act, 1995 duly serving notices. It needs a very big debate in this House but I am going to be very brief and short.

The total land under encroachment is 16349.36 acres, for which 1730 notices were issued in Andhra region to the extent of 1576.62 acres, 711 notices were issued in Rayalaseema region covering 1089.47 acres and 1122 notices were issued in Telangana region that covered 1526 acres. I want to bring to your notice that notices were served only to the extent of 10% of the total wakf encroached lands.

Before going further into the details, I want to mention few things. The House Committee on Wakf Properties has submitted its first report to the Hon'ble Speaker on 10-01-1997 and the second and final report was submitted to the legislature on 28-09-1999. I want to inform the Hon'ble Minister that the House Committee has submitted a beautiful report after making a thorough inspection of the wakf properties. So many years elapsed but so far action has not been taken to implement the recommendations of the House Committee. When the Minorities Welfare Committee questioned the officials of Wakf Board about the action taken report, they have informed that they took action to the extent of fifty wakf properties. But the House Committee gave recommendations to the tune of two hundred. There are hundreds of wakf properties that are under encroachment. I request the Hon'ble Minister to please tell the officials of Wakf Board to take immediate action on the House Committee's recommendations. There is a very good recommendation made by the House Committee, which I will read it now. " The Registration Act and Transfer of Properties Act may be amended suitably, imposing a general prohibition on registration of wakf properties ". Why I am saying this is that recently the Government at the instance of Chief Minister's peshi issued a G.O., releasing wakf land in Vijayawada in favour of an encroacher. However, the Government subsequently cancelled the G.O., and that person approached the court challenging the decision of the Government. The Wakf Act clearly says that no wakf property should be released/transferred in favour of any person, even though it is in his possession for hundreds of years.

Sir, there have been tall claims made by the previous Government saying that they have constructed the Haj House. But it is not true sir. I want to make it clear that Haj House was constructed with the money of the Muslims but not with the money of the Government. The lands belonging to Dargah Isaac Madani, situated in Visakhapatnam were sold to Hindujas and with that money the Haj House was constructed but the Government did not release any funds. But still Rs.6-00 crores were lying with the District Collector, I request the Hon'ble Minister to please release Rs.6-00 crores forthwith.

Sir, the Wakf Board has been dissolved and it has to be reconstituted. Through you, I would like to know from the Government as to when the Government is going to reconstitute the Wakf Board.

اللہ کے واسطے ایک اچھے قابل آدمی کو وقف بورڈ کا چیرمن بنایئے - سابق صدر نشین وقف بورڈ کتنے قابل تھے ان کو ہر شخص اچھی طرح سے جانتا ہے -
چندرابابو نائیڈو صاحب نے جس شخص کو چیرمن وقف بورڈ بنائے تھے وہ اب تلگودیشم کو چھوڑکر محمد علی شبیر صاحب کے پاس گھوم رہا ہے کانگریس میں شامل ہونے کیلئے
- وہ شخص پہلے ہمارے پاس بھی تھا اب وہ کانگریس پارٹی میں شامل ہونے کیلئے پھر رہا ہے -

---

I do not want to mention his name. I want to say that there are qualified, learned and educated people are available in Muslim Community also. If the Government is going to constitute the Board, please make sure that a person with the real knowledge be nominated for the post so that wakf properties could be saved.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, గౌ.సభ్యులు ఆనం వివేకానంద రెడ్డి గారు బాలా షాహి దర్గా నెల్లూరుకు సంబంధించిన ల్యాండ్ విషయం ఎప్పుడు పరిష్కరిస్తారని అడిగారు. ఈ విషయం గత సమావేశంలో కూడా చర్చకు వచ్చింది. సూటబుల్ ల్యాండ్ మీరే ఐడెండిఫై చేసుకుంటే ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని అప్పుడు కూడా చెప్పాం. అయితే వాళ్లు ట్విన్ సిటీస్ ఔట్స్కర్ట్స్‌లో కావాలని అడగడంతో అక్కడ ఫ్రీ ఆఫ్ ఎన్‌క్రోచ్‌మెంట్ మరియు ఫ్రీ ఆఫ్ లిటిగేషన్ ల్యాండ్ అవైలబుల్ కాకపోవడంతో నెల్లూరులోనే ఇంకొక చోట ల్యాండ్ ఇవ్వమని వారి నుండి ఒక ప్రపోజల్ రావడంతో దానికి సంబంధించి ఒక మీటింగ్ ఏర్పాటు చేసి త్వరలోనే ఆ సమస్యను పరిష్కారం చేస్తామనే మాట తెలియజేస్తున్నాను. వాల్యుయేషన్ నిర్ధారణ అనేది బేసిక్ వాల్యూ ఆఫ్ రిజిస్ట్రేషన్ నుంచే చేయడం జరుగుతుంది కాని మార్కెట్ వాల్యూ ప్రకారం కాదు. రిజిస్ట్రేషన్ వాల్యూ ప్రకారం వక్ఫ్ ఆస్తుల విలువ రు.36 వేల కోట్ల వరకు వుంది. అదే విధంగా వక్ఫ్ ఆస్తులు చాలా ఎక్కువగా ఎన్‌క్రోచ్‌మెంట్‌కు గురయ్యాయన్న మాట వాస్తవం . వారు చెప్పినట్లు దాదాపు రు.81 వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. వీటిని తిరిగి స్వాధీనపరచుకోవడానికి అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. వక్ఫ్ యాక్ట్, 1995 లోని అధికరణముల మేరకు చర్యలు చేపట్టడం జరుగుతుంది. అదేవిధంగా విశాఖపట్నంలోని ఆరు కోట్ల విలువైన డబ్బు కలెక్టర్ గారి నుండి తెప్పించాలని కోరడం జరిగింది. ఆ డబ్బు ను ఎవరూ వాడుకోలేదు. అది బ్యాంకులో వుంది. దానికి సంబంధించిన విషయంలో కోర్టు స్టే వుంది కాబట్టి కోర్టు స్టే వెకేట్ చేయించి ఆ డబ్బు తిరిగి తెప్పించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ షేక్ నాసర్ వలి: అధ్యక్షా, మంత్రి గారు రాష్ట్రంలోని వక్ఫ్ ప్రాపర్టీస్ విలువ మొదటి సర్వే ప్రకారం రు. 1,385 కోట్లని చెప్పారు. అంటే దీనిపై ఇంకా అనేక పద్ధతులలో సర్వే జరగవలసిన అవసరముందని తెలుస్తున్నది. ముఖ్యంగా విశాఖపట్నంలోని సయ్యద్ అలీ ఇషాక్ మజీద్ దర్గాకు సంబంధించి 5,307 ఎకరాల భూమి వుంది. దానిలో 550 ఎకరాలు ఇళ్లస్థలాలకు కేటాయించినట్లు తెలుస్తున్నది. అలాగే హిందుస్తాన్ నేషనల్ పవర్ కార్పోరేషన్‌కు గత ప్రభుత్వం 1883 ఎకరాలు, 375 ఎకరాలను దఫ దఫాలుగా సర్వే చేసి అక్వైర్ చేసి ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించిన డబ్బు మాత్రం ఎవరికీ చెందకుండా కోర్టులోనూ, కలెక్టరు దగ్గర వున్నాయని స్థలం మాత్రం వారి స్వాధీనంలోకి వెళ్లిపోయిందని తెలుస్తున్నది. దీనిని పరిష్కరించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు, దీనిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.
ఉ.10.00

అలాగే నిడమానూరులో గల 36.96 ఎకరాలకు సంబంధించి అనేక మాసాలుగా గందరగోళం జరుగుతోంది. దాన్ని ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. తర్వాత దాన్ని రద్దు చేశారు, అయితే కొన్నవాళ్లు దాని మీద కోర్టుకెళ్లారు. ప్రభుత్వం గాని, వక్ఫ్ బోర్డు గాని కోర్టుకెళ్లిన విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారు? వక్ఫ్ బోర్డు ఆస్తులను తిరిగి తీసుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఈ ఆస్తులను పేద ముస్లిం వర్గాలకు ఇవ్వడానికి ఆస్కారం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం) : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య . రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు భూములు, ఆస్తులు ఆక్రమణకు గురయ్యాయని మంత్రిగారే స్వయంగా ఒప్పుకున్నారు. ఈ ఆస్తులు ఆక్రమణకు గురవ్వడానికి కారణం వక్ఫ్‌బోర్డ్ మరియు ప్రభుత్వాల అసమర్థత . ఈ అసమర్థత జరిగింది ఇటువైపు నుంచైనా దానికి శిక్ష ఎవరికి వేయబోతున్నారన్నది ముఖ్యమైన సమస్య . ఆక్రమణలు రెండు రకాలుగా వున్నాయి, ప్రభుత్వం, మంత్రిగారు దయచేసి గుర్తించాలని కోరుతున్నాను. ఒకటి – రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ధన మదాంధులు ఈ ఆస్తులను ఆక్రమించడం, వ్యాపారాలకు ఉపయోగించు

కోవడం, డబ్బులు సంపాదించడం . రెండవది – ఏమీ లేని పేద వాళ్లు అది వక్ఫ్‌బోర్డు ప్రాపర్టీ అని గాని, వక్ఫ్‌బోర్డు భూములని తెలియకుండా చాలా కాలంగా 40, 50 ఏళ్లుగా పొస్సెషన్ లో వుంచుకుని చిన్నచిన్న గుడిసెలు వేసుకుని, పెంకుటిల్లు వేసుకున్న వాళ్లు కొన్ని వేల మంది వున్నారు. ఇంకొకవైపు వక్ఫ్‌బోర్డు క్రింద వ్యవసాయ భూములు వున్నాయి . అవి వక్ఫ్‌బోర్డు ఆస్తులని తెలియక చిన్నచిన్న రైతులు 5,3,1 ఎకరాల చొప్పున గత 40,50 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు వాళ్లకు వక్ఫ్ బోర్డు నోటీసులు ఇవ్వలేదు, కౌలు వసూలు చేయలేదు, లీజు వసూలు చేయలేదు. ఏమీ లేకుండానే గత 40, 50 ఏళ్ల నుంచి వాళ్లు సాగు చేసుకుంటున్నారు ఈ వక్ఫ్ భూములను . ఈవిధమైన వ్యవసాయభూములు ఖమ్మం నియోజకవర్గంలో, ఖమ్మం చుట్టు ప్రక్కల వున్నాయి, ఖమ్మం పట్నంలో ఇళ్లు కట్టుకున్న వాళ్లు కూడా వున్నారు. వాళ్లకు మీరు ఏ రకమైన రక్షణ ఇస్తారు? అధ్యక్షా, ఇక్కడ రెండు రకాలుగా వ్యవహరించడానికి అవకాశాలున్నాయి. ఆమేరకు వ్యవహరించాలని కోరుతున్నాను. మంత్రిగారు కేటగారికల్‌గా సమాధానం చెప్పాలి. భూస్వాములపై ఒక రకంగా యాక్ట్ చేయాలి, ఏమీ లేని పేద వాళ్లు ఆక్యుపై చేసుకున్న దాని విషయంలో అవసరమైతే వాళ్ల నుంచి మార్కెటు రేటు కొంత వసూలు చేసైనా వారికి రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అవుతుందా?

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, నిడమానూరు వద్ద ఎన్.హెచ్.5 మీద దగ్గర దగ్గర 40 ఎకరాల వక్ఫ్ ఆస్తులను ఎకరం కేవలం రూ. 6 లక్షల చొప్పున ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు. వీళ్లు పత్రికలను ఆడిపోసుకుంటున్నారు. ఈ విషయాన్ని ఈనాడు, ఈ టివి లు వెలుగులోకి తీసుకరావడం జరిగింది. అక్టోబర్ 28 న ముఖ్యమంత్రిగారి పేషీ ప్రోత్సాహంతో జీ.ఓ. 22 జారీ చేస్తూ ఎకరం రూ. 6 లక్షల చొప్పున 40 ఎకరాలను రూ. 2.40 కోట్లకు కట్టబెట్టారు. అధ్యక్షా, నేను చాలా గర్వంగా చెబుతున్నాను, గత తొమ్మిది సంవత్సరాలుగా మా నాయకులు చంద్రబాబు నాయుడుగారు ఈ ఆస్తిని కాపాడుతూ వచ్చారు. కాని ఈనాడు ముఖ్యమంత్రిగారి పేషీ ప్రోత్సాహంతో ఎకరం కేవలం రూ. 6 లక్షల చొప్పున 40 ఎకరాలను రూ. 2.40 కోట్లకు కట్టబెట్టారు. ఈ విషయం పత్రికలలో వస్తే మళ్లీ జీ.ఓ. 8 ద్వారా దాన్ని రద్దు చేశామని చెప్పారు. దీంట్లో జరిగిన మతలబు ఏమిటి? ముఖ్యమంత్రిగారి పేషీ పాత్ర ఏమిటి? , జిల్లా యంత్రాంగం పాత్ర ఏమిటి? మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఈ ఆస్తులను ప్రొటెక్ట్ చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) : అధ్యక్షా, మంత్రిగారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. మా జిల్లాలో మూడు లక్షల ఎకరాల వక్ఫ్ బోర్డు ఆస్తులున్నాయి. దీంట్లో 1800 ఎకరాలు కబ్జాకు గురైంది. ఏదైనా పాలసీ తీసుకుని కబ్జా ల్యాండును మైనారిటీస్‌లో వున్న పేద ముస్లిం వర్గాలకు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? లేకపోతే కబ్జాకు గురైన ల్యాండులో కాలేజీలుగాని, ముస్లిం స్కూల్స్ గాని ఏర్పాటు చేయడానికి అవకాశం వుందా? మొన్న మిత్రులు గఫూర్ గారు విజయవాడ వచ్చారు. మా కంకిపాడు నియోజకవర్గంలో ఎకరం కోటి రూపాయల విలువ చేసే మూడు వందల ఎకరాల వక్ఫ్ ప్రాపర్టీ వుంది. గఫూర్‌గారు అక్కడికి వచ్చి ఒక పిలుపునిచ్చారు, ఆ భూమిని పేద ముస్లింలంతా ఆక్రమించుకోండని చెప్పారు. దాంతో నా నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం అరైజ్ అయింది. వారి మాట విన్న తర్వాత ముస్లింలంతా నాదగ్గరకు వచ్చి, ఆ ఎంఎల్ఏ గారు గుడిసెలు వేసుకోమంటున్నారు, మీరెందుకు వేసుకోమని చెప్పడం లేదు, మీరు కూడా మాతోబాటుంటే వేసుకుంటామన్నారు. ఈవిధమైన సమస్య వస్తోంది కాబట్టి గవర్నమెంటు తరపున ఏదైనా పాలసీ తీసుకుని ఏదైతే కబ్జా అయిన ఆసి వుందో దాన్ని పేద ముస్లిం వర్గాలకు ప్లాట్లుగా చేసి ఇచ్చే అవకాశం ఏదైనా వుందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, through you I would like to bring two issues to the notice of the House. In order to safeguard the properties of the Wakf Board, executive powers should

be given to the Wakf Board. The House Committee on Wakf Properties has given a recommendation to that effect.

Secondly, the House Committee also recommended to the Government to consider decentralization of the administration of Wakf Board into three wings viz., Administration, Development and Welfare. Let the Hon'ble Minister for Minorities Welfare take 3-6 months period but let him ensure the implementation of the recommendations made by the House Committee.

Thirdly, the first survey of the wakf properties was started in the year 1962 and completed in the year 1970 and now the second survey is going on. I request that a suitable officer should be deputed to carry on the survey because no proper officer is there to look after the survey works. Further, the survey relating to East Godavari, Srikakulam, Hyderabad and Rangareddy districts has been completed and I request the Minister to take action on the same.

Further, there are number of properties, which have been encroached none other than by the Government. Could the Minister please tell the House as to the number of properties occupied by the Government and when are they going to vacate them?

MR. SPEAKER: You have made your points very clear. Please take your seat. There are so many points put forth to the Minister, let him answer those points.

SRI AKBARUDDIN OWAISI: Sir, lastly in today's newspaper it was reported that in Dichpally, Nizamabad district one "Kabarsthan
ایک قبرستان جو ڈچپلی ضلع نظام آباد میں واقع ہے وہاں پر پورے قبرستان کو مسمار کردیا گیا ہے اس کا سروے نمبر 2021 ہے فوری حکومت کو چاہئے کہ کاروائی کریں۔

---

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, లోకల్ ఎంఎల్ఏ గారు గఫూర్‌గారి పేరు తీసుకున్నారు. ఆ 40 ఎకరాల భూమిని ఏడుగురు పెద్దలకు కట్టబెట్టారు. ఎకరం రూ. 50, 60 లక్షలుండే భూమిని కేవలం రూ. 6 లక్షలకే కట్టబెట్టారు. ఇందులో నరసింహారావు, చొక్కారావు, పుల్లారావు అని ఏడుగురు పెద్దలున్నారు. అక్కడ లక్ష యాభై వేల మంది పేద ముస్లింలున్నారు. ఈ రకంగా పోయేదాని కంటె పేద ముస్లింలకు ఇళ్ల స్థలాల కోసం ఇవ్వమని చెబుతున్నాం . ఈరోజు నుంచి అక్కడ నిరాహార దీక్షలో కూర్చున్నారు. It is our duty. పేద ముస్లింలకు కాకుండా పెద్దలకు పోతోంది ఈ ఆస్తి. ఇక్కడ అన్యాయం జరిగిందని చెప్పాం . నిడమూరు ఆస్తులు కావాలని కొంతమంది పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారు, కోర్టుకెళ్లారు. ప్రభుత్వం జీ.ఓ. జారీ చేసి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసిన తర్వాత ఆ తదుపరి తీసుకున్న చర్యలు ఏమిటి? మీరు ఏ అడ్వకేటును ఎంగేజ్ చేశారు? కేసు ఏ పరిస్థితుల్లో వుంది, పేద మైనారిటీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధపడుతుందా? తెలియజేయవలసిన అవసరం వుంది.

శ్రీ దేవినేని రాజశేఖర్ ః అధ్యక్షా, నేను అన్నదేమంటే, మీరు ఇల్లీగల్‌గా వెళ్లి ఆక్యుపై చేసుకోమని వాళ్లకు చెబుతున్నారు. గవర్నమెంటు ఏదైనా పాలసీ తీసుకుని ఆ భూమిని పేద మైనారిటీస్‌కు ఇచ్చే అవకాశం వుందా అని నేను అడిగానే తప్ప నేను ఆవిధంగా ఎవ్వరికీ సపోర్టు చేయలేదు. గవర్నమెంటు ఒక పాలసీని అడాప్ట్ చేయమని చెబుతున్నాం .
ఉ.10.10

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్‌గారిని చెప్పనివ్వండి. మీరు మీరు మాట్లాడుకుంటే ఎలా?

/అంతరాయం/

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నెహ్రూగారు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. మేము ఇల్లీగల్‌గా ఆక్రమించుకున్నారనటం లేదు. నెస్సిసిటీ నోస్ నో లాసెస్ అని అన్నాము. మంత్రిగారు పెడితే సంపూర్ణ మద్దతు ఇస్తాము.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ః వక్ఫ్ యాక్ట్ సెంట్రల్ యాక్ట్ . దీనిలో ప్రభుత్వానికి ఆల్టరేషన్స్ చేయడానికి ఆస్కారం లేదు . చట్టం చూసినట్లయితే - Propery once declared as wakf, it is a wakf property upto quamat - లోకం ఉన్నంత వరకు వక్ఫ్ కొనసాగుతుంది, అప్పటి వరకు దానిలో ఏ మార్పిడి చేయడానికి లేదని చట్టంలో ఉంది. దానిని పరిరక్షించడానికి ప్రభుత్వంలో అసమర్థత ఉందని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఒక జిల్లాకు ఒక వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ ఉంటాడు. మొత్తం ప్రాపర్టీస్ చూడడానికి ఒక్క ఆఫీసర్ ఉంటాడు. అతని దృష్టిలోకి వస్తే వక్ఫ్ బోర్డుకు మనం ఇంటిమేట్ చేస్తే యాక్షన్ తీసుకుంటుంది. అయినా వక్ఫ్ బోర్డు డైరెక్టుగా యాక్షన్ తీసుకోవడానికి అవకాశం లేదు. దురాక్రమణదారులు అక్కడ అక్రమ కట్టడాలను తొలగించుటకు వక్ఫ్ బోర్డు సిఇఒకు, రెవిన్యూ – మున్సిపల్ అధికారుల మాదిరిగా ఆయనకు విస్తృతాధికారములు లేవు. అందువల్ల రెవిన్యూ, మున్సిపల్ అధికారులపైన ఆధారపడవలసి వస్తుంది. ఆక్రమణదారులు కోర్టు ద్వారా వారికి అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులను తేవడం జరుగుతుంది. అందువల్ల ఆ భూములను తిరిగి పొందడంలో విపరీతమైన

جناب محمد فرید الدین - چھ مہینے میں مکمل کر لیا جائے گا -

జాప్యం జరుగుతుంది. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనల మేరకు భూస్వాములకు కాకుండా పూర్ ముస్లిమ్‌లకు అలాట్ చేయడానికి ఆస్కారం ఉందా? అని అడిగారు. అటువంటిది యాక్ట్‌లో లేదు. చట్టంలో మార్పు తెచ్చి ఏదైనా చేస్తున్నా, అవకాశం లేదని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. అక్బరుద్దీన్ ఒవైసీ డిస్ట్రిక్ట్స్‌లో సర్వే గురించి ప్రస్తావించారు. గత 15 రోజుల క్రితం కమీషనర్ రిటైర్ అయ్యారు. ఆ పోస్టు వేకెంట్‌గా ఉంది. త్వరలో ఫిలప్ చేస్తాము. 18 జిల్లాలలో సర్వే పూర్తి అయింది. ఆరు జిల్లాలల్లో పని జరుగుతుంది. ఇంకొక ఆరు నెల్లల్లో సర్వే కంప్లీట్

హౌస్ కమిటీ రికమండేషన్సుకు ఆరు నెలల్లో దానిని ఇంప్లిమెంట్ చేసి తగు విధంగా చర్యలు తీసుకుంటాము. నిడమనూరు విలేజికి సంబంధించి గతంలో ప్రతిపాదనలు వచ్చాయి. టెనెన్సీలో ఉన్నారు. అది ఓపెన్ ఆక్షన్ పెట్టినా టెనెంట్లు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. గతంలో 94 నుండి స్టార్ట్ అయింది. చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దానిని 2 సార్లు పరిశీలన చేశారు. ఆ సమయంలో రు.1.85 లక్షలు పర్ యాకర్ అని ఫిక్స్ చేశారు. తరువాత పది సంవత్సరాల తరువాత లేటెస్ట్ వాల్యూయేషన్ తెప్పించడం జరిగింది. కలెక్టరుగారు మాగ్జిమమ్ రు.6 లక్షలు పర్ యాకర్ కేటాయించడం జరిగింది. పత్రికలలో తెలంగాణా ఫార్మ్ అవుతుందని వార్తలు రావడం, విజయవాడ హెడ్ క్వార్టర్ అవుతుందని , ఈ మధ్య రేట్లు విపరీతంగా పెరిగాయి. As such the GO was cancelled. దాని తదుపరి చర్యలు కోర్టులో ఉన్నాయి. ఎక్కువ , తక్కువ మాట్లాడడానికి వీలు లేదు. ఇంకొక స్పెసిఫిక్ క్వశ్చన్ రాబోతుంది. దానిలో సమగ్రంగా సమాధానం ఇస్తానని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః దీనికి సంబంధించి మినిస్టరుగారు ఒకసారి ఫైల్ చూడాలి. ఎక్కడా కూడా నేను ఓపెన్ ఆక్షన్ కాకుండా టెనెంట్ కాని మామూలు వ్యక్తులైనా అర్బన్ ఏరియాస్‌లో ఎక్కడా ఇవ్వవద్దని చాలా స్పష్టంగా డెసిషన్ తీసుకున్నాము. వారు హౌస్‌ను మిస్‌లీడ్ చేశారు. ఫైల్ నా దగ్గరకు వ స్తే, ఓపెన్ ఆక్షన్ తప్ప ఎక్కడా కూడా ప్రైస్ కలెక్టర్ ఫిక్స్ చేయడం కరెక్ట్ కాదు. రు.6 లక్షలు ఫైనలైజ్ చేశామని అన్నారు. ఆ రేటు చాలా తక్కువ.. ఇటీవల రేట్లు కాదు, అంతకు ముందే రేట్లు పెరిగాయి. ఫైలులో మొత్తం చూడండి. ఆ విధంగా ఎవరు, ఎందుకు ఇనీషియేట్ చేశారో చూడండి. ఒక ఎంక్వైరీ వేయండి. లేదా హౌస్ కమిటీ వేయండి. వాస్తవాలు బయటికి వస్తాయి. ప్రీవియస్ గవర్నమెంట్ చేసిందనేది కరెక్ట్ కాదు. ఈ ప్రాపర్టీ కాపాడాలని ఆ రోజు అనుకున్నాము.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్: గతంలో చేసిందని అనలేదు. ఆ ఫైల్ ఇనీషియేట్ అయిందని అన్నాను. ఫరూక్‌గారు మంత్రిగా ఉన్నప్పుడు వారు కూడా క్లియరెన్సుకు వ్రాశారు. పబ్లిక్ ఆక్షన్ పెట్టండని చెప్పారు. గత ప్రభుత్వంలో ఎన్నో పబ్లిక్ ఆక్షన్‌లను ప్రక్కకు పెట్టి డైరెక్టుగా డీల్ చేశారు. దానిని దృష్టిలో పెట్టుకొని ఫైల్ బిల్డప్ అయింది. మీ పీరియడ్‌లో బిల్డప్ అయింది. గత ప్రభుత్వం రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు జి.ఒ. నెం .239 తే.22.3.99, జి.ఒ. నెం .711 తే.5.10.99 ఉత్తర్వుల ద్వారా విశాఖ జిల్లాలో, ఇతర గ్రామాలకు 5 వేల ఎకరాలు వక్ఫ్ భూమి నుండి ఎన్‌టిపిసికి 836 ఎకరాలు అదే విధంగా ఇచ్చాము . అటువంటి సందర్భాలు చెబుతున్నాయి. పబ్లిక్ ఆక్షన్ ప్రక్కకు పెట్టి డైరెక్టుగా ఇవ్వడం జరిగింది.

## అజాం జాహీమిల్లు పునరుద్ధరణ

ప్రశ్న నెం .104(2416)

శ్రీ కొమ్మూరి ప్రతాప రెడ్డి (చేర్యాల), శ్రీమతి బి.శారా రాణి (పరకాల) - గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. వరంగల్లులో ఆజాంజాహి మిల్లును పునరుద్ధరించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?
ఆ. అయితే, దానిని ఎప్పటిలోగా తెరవడమవుతుంది?

**గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు(శ్రీ డి. శ్రీనివాస్):**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, ఆజంజాహి మిల్లు వరంగల్ పట్టణంలో ఆనాటి నిజాం ప్రభుత్వం 1931 వ సంవత్సరంలో జెయిన్ స్టాక్ కార్పొరేషన్‌కు రిజిస్ట్రేషన్ చేసి 1934లో ఉత్పత్తులను మొదలు పెట్టింది. ఈ మిల్లు కాంపోజిట్ మిల్లు అంటే నూలు, వస్త్రాలు రెండింటిని ఉత్పత్తి చేసే మిల్లు. వరంగల్ జిల్లాలో ఆనాటి నిజాం ప్రభుత్వం తెలంగాణా ప్రజల నుండి సిస్తు రూపంగా పన్నులు వసూలు చేసి 200 ఎకరాల భూమిని తీసుకుని దానిలో ఈ ఆజంజాహి మిల్లును పెట్టారు. ఈ మిల్లు మంచి లాభాలతో నడచింది. 1965-66లో దాదాపు 7 వేల మంది ఉద్యోగులున్నారు. దాదాపు 5 రెట్లు మంది 35 వేల మందికి దీనిలో ఉపాధి లభించింది. ఈ రకంగా వరంగల్‌లో తెలంగాణా ప్రజలు ఎంతోమంది కార్మికులు పని చేస్తు న్న రోజులలో 1968 నుండి ఈ మిల్లును నష్టాలలోకి పంపించారు. అప్పటి నుండి కొంతమంది కార్మికులను రిట్రెంచ్‌మెంట్ చేశారు. దీనిని 1974లో జాతీయం చేయడం జరిగింది. 1974లో ఈ మిల్లును ప్రభుత్వం జాతీయం చేసి నేషనల్ టెక్స్‌టైల్ కార్పోరేషన్‌కు అప్పచెప్పారు. వారైనా దానిని పునరుద్ధరిస్తారని అనుకుంటే ఆ పని చేయకుండా నష్టాలలోకి తీసుకువెళ్లారు. ఇటువంటి తరుణంలో జిల్లాలో ఉన్న నాయకులు, చాలామంది కార్మికులు ఈ మిల్లును పునరుద్ధరించాలని దీనిలో ఉన్న పది వేల మంది కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రత్యక్షంగా కాకున్నా, పరోక్షంగా అయినా ఉపాధి కల్పించాలని కోరారు. వారు కోరినప్పటికీ లాభం లేదు. 1992లో అన్ని రాజకీయ పార్టీలు కలిసి వరంగల్ జిల్లాలో పెద్ద యెత్తున 54 రోజులు ఉద్యమం చేశారు.
ఉ.10.20

అధ్యక్షా, గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పురుషోత్తమ రావు గారు ఈ మిల్లును పునరుద్ధరించాలని నిరాహారదీక్ష కూడా చేశారు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీ డిమాండ్ ఏమిటి?అడగండి. What do you want? You tell.

( అంతరాయం )

ప్రతాపరెడ్డి గారూ, మీరు ప్రశ్న అడగండి.

శ్రీ కె. ప్రతాపరెడ్డి ః నన్ను డిస్టర్బ్ చేస్తే నేను మాట్లాడలేను కదా? ముందు నన్ను మాట్లాడనివ్వండి.

( శ్రీ ఇ. దయాకర్ రావు నుండి అంతరాయం )

శ్రీ కె. ప్రతాపరెడ్డి ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది. యాభై వేల మందికి ఉపాధిని కల్పించే సంస్థ ఈ మిల్లు. అందుకని మీరు నాకు కొంచెము సమయం ఇవ్వాలి. 1934 నుండి 1966 వరకు లాభాలలో నడిచిన ఈ మిల్లు 1966-67వ సంవత్సరానికి వెళ్లేసరికి నష్టాలలోకి ఎందుకు పోయింది? ఈ మిల్లు యొక్క ప్రత్యేకత ఏమిటంటే ఈ మిల్లుకు కావలసిన విద్యుత్‌ను ఆ మిల్లు నుండి ప్రొడ్యూస్ చేశారు. మిల్లు ప్రొడ్యూస్ చేసిన విద్యుత్ వరంగల్, హనుమకొండకు, ఖాజీపేట పట్టణానికి, కాలనీలకు సరఫరా చేసేవారు. ఇటువంటి కాంపోజిట్ మిల్లును నష్టాల ఊబిలోకి దింపి దాదాపు యాభై వేల మందికి ఉపాధి కోల్పోయేటట్లు చేసినందున చాలా విచారిస్తున్నాను. ఆనాడు మాజీ శాసనసభ్యులు శ్రీ పురుషోత్తమ రావు గారు ఈ మిల్లును పునరుద్ధరించాలని అంటే తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు, కాని దానిని పునరుద్ధరించలేదు. ఇటువంటి పరిస్థితులలో 2001వ సంవత్సరములో 19.2.2001 నాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ మిల్లును దాదాపు 210 కోట్ల రూపాయలతో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో టెక్స్‌టైల్ అపెరల్ పార్కును ఏర్పాటు చేస్తామని శంఖుస్థాపన చేశారు. శంఖుస్థాపన చేసిన తరువాత మూడు నుండి మూడున్నర సంవత్సరములు ఆ ప్రభుత్వం వుంది. కేంద్రములో కూడా వారి ప్రభుత్వమే వుంది. దానికి ఒక్క రూపాయి కూడా పెట్టకుండా దానిని శంఖుస్థాపనకు పరిమితి చేశారు గాని నిర్మాణం చేయలేదు. ఈ రకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో, 210 కోట్ల రూపాయలతో మిల్లును మరలా పునరుద్ధరించాలని కోరుతున్నాను. దీని ద్వారా ప్రత్యక్షంగా పది వేల మందికి, పరోక్షముగా యాభై వేల మంది బ్రతుకుతున్నారు. ఇటువంటి ప్రపోజల్‌ను ఇంతవరకు ఎందుకు మొదలు పెట్టలేదని నేను అడుగుతున్నాను. దీనిని వెంటనే మొదలు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, ......

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మినిష్టరు గారు జవాబు చెబుతున్నారు, వినరా మీరు? కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, నేను గౌరవ శాసన సభ్యుల యొక్క యాంగ్జయిటీతో ఏకీభవిస్తాను. అయితే ఇది 1966-67 వరకే కాదు, 1974లో యన్.డి.సి., టేకప్ చేసిన తరువాత 1980వ సంవత్సరం మధ్య వరకూ కూడా చాలా బాగా నడిచింది. ఆ తరువాత వివిధ కారణాల వలన యూనిట్ సిక్ అయింది. ఆ తరువాత రివైవ్ చేసే ప్రయత్నం జరిగింది. సబ్‌సెక్వెంట్‌లీ బిఐయఫ్ఆర్ వాళ్లు ఈ మిల్లును క్లోజ్ చేస్తున్నట్లుగా చెప్పడం జరిగింది. ఆ మిల్లును వారు క్లోజ్ చేసిన తరువాత ప్లాంట్ అండ్ మిషనరీ కూడా అమ్మివేయడానికి కార్యక్రమాలు జరిగాయి. అజాంజాహి మిల్లును వారు చెప్పినట్లుగా రెండు చోట్ల స్థలాలు వున్నాయి. ఒకచోట 135.33 ఎకరాలు వుంది. రెండవచోట 65.69 ఎకరాలు వుంది. దీనిలో ఒక మినీ టెక్స్‌టైల్ పార్కును నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యముతో 65 ఎకరాలను 18 కోట్ల రూపాయలతో కొనుగోలు చేయడం జరిగింది. దీనిలో ముప్ఫయి

ఎకరాలను మినీ టెక్స్‌టైల్ పార్కు కొరకు కేటాయించడానికి అంగీకరించడం జరిగింది. దానిలో భాగంగా తొమ్మిది కోట్ల రూపాయలను ప్రభుత్వ హౌసింగ్ బోర్డుతో గవర్నమెంట్ ఇచ్చే లోన్‌లో అడ్జస్ట్ చేసుకోవడం జరిగింది. అయితే సుమారు 1280 కోట్ల రూపాయలతో టెక్స్‌టైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ స్కీం క్రింద అప్రూవ్ చేయడం జరిగింది. అదే విధంగా 135.33 ఎకరాల భూమిని 31.5 కోట్ల రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది. దాని కొరకు వారు ఇన్‌స్టాల్‌మెంట్స్ ఫిక్స్ చేశారు. మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ 2004వ సంవత్సరములో కట్టవలసి వుండగా, ఆ ఇన్‌స్టాల్‌మెంట్ కట్టడం ఇంకా ప్రారంభం కాలేదు. త్వరలోనే ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇన్‌స్టాల్‌మెంట్ కట్టే కార్యక్రమాన్ని రూపొందించుకొని అక్కడ కూడా ఇంటిగ్రేటెడ్ అపెరల్ కమ్ టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యముతో ప్రపోజల్ ఇదివరకే వుంది. కనుక ఇప్పుడు దానిని రివైవల్ అన్న సమస్య ఎందుకంటే వర్కర్స్ వెళ్లిపోయారు. విఆర్‌యస్., ఇవ్వడం జరిగింది. కనుక in given circumstances ఈ స్కీములు ఏవైతే వున్నాయో టెక్స్‌టైల్ అండ్ అపెరల్ పార్కు స్కీంను టేకప్ చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రతాపరెడ్డి : అధ్యక్షా, ఈ అపెరల్ పార్క్ 35 ఎకరాలలో ఎప్పటిలోగా మొదలు పెడతారు? ఎందుకంటే ఈ రోజు తెలంగాణాలో ముఖ్యంగా వరంగల్ జిల్లాలో ఎంతోమంది ఉపాధి లేకుండా నిరుద్యోగులైన యువకులు వున్నారు. వీలైనంత త్వరలో మొదలుపెట్టి, రెండు మూడు సంవత్సరములలో పూర్తి చేసి తెలంగాణా ప్రాంతములోని యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పి నేను కోరుతున్నాను. అదే విధంగా రెండవదేమిటంటే మిగతా స్థలాన్ని అమ్మి 31.5 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఇస్తుంది అని గౌరవనీయ మంత్రివర్యులు చెప్పారు. ఈ మిల్లు స్థలం గాని, మిల్లుకు సంబందించిన మిషనరీని ఆనాటి నిజాం ప్రభుత్వం తెలంగాణా ప్రజల నుండి శిస్తు రూపంలో వసూలు చేసి నిర్మించినది. ఈ రోజున మొత్తం డబ్బులను గవర్నమెంట్ తీసుకొనేబదులు వరంగల్ జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో వున్న హెడ్ క్వార్టర్స్‌లో ఒక ఇండస్ట్రీ ఎస్టేట్ లాగా ఏర్పాటు చేయాలి. ప్రతి నియోజక వర్గం హెడ్ క్వార్టర్స్‌లో ఈ డబ్బును ఉపయోగించి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను ఏర్పాటు చేసి, ప్రతి నియోజకవర్గములోని యువకులకు అక్కడ ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలను స్థాపించాలని, ఈ డబ్బును ప్రత్యేకంగా వరంగల్ జిల్లాలోనే ఉపయోగించాలని చెప్పి మీద్వారా గౌరవనీయ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, 65.69 ఎకరాలు, 35 ఎకరాలలోని మిని టెక్స్‌టైల్ పార్కు కొరకు ప్రతిపాదనలు వున్నా, అక్కడ కన్‌స్ట్రక్టెడ్ ఏరియాలు వున్నాయి. వాటిని రిమూవ్ చేయడానికి టెండర్లను పిలిచి, టెండర్ల ద్వారా అక్కడి నిర్మాణాలను తొలగించి, ఖాళీ స్థలం క్రింద అప్పగించవలసిన బాధ్యత యన్‌డిసి., వారి పైన వుంది. వారు టెండర్లు పిలిచారు. అవి క్లియర్ అయిన తరువాత టెక్స్‌టైల్ పార్కును టేకప్ చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. రెండవదేమిటంటే 135 ఎకరాలకు సంబంధించి పేమెంట్ ప్రభుత్వం చేయవలసి వుంది. ఇన్‌స్టాల్‌మెంట్స్‌ను పరిష్కరించుకొని తొందరలో ఈ డబ్బు పేమెంట్ కార్యక్రమం మొదలు పెడతారు.2006వ సంవత్సరం వరకు ఈ పేమెంట్స్ వున్నాయి. దీనిలో కూడా ఇంటిగ్రేటెడ్ అపెరల్ కమ్ టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యము వున్నది. కనుక ఆ డబ్బు ఎక్కడి నుండో తెచ్చి, ఇంకెక్కడో పెట్టుబడి పెట్టే ప్రసక్తి ఏ మాత్రం లేదు. ఈ రెండు భూములలో కూడా అపెరల్ అండ్ టెక్స్‌టైల్ పార్కులను డెవలప్ చేసే కార్యక్రమాన్ని చేపట్టాము కనుక any investment which is likely to be made will be made in Warangal district only.

**సుండిపెంట, శ్రీశైలంలను పౌరపాలన క్రిందకు తెచ్చుట**

ప్రశ్న నెం. 105 (2074)

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి (ఆత్మకూరు) – గౌరవనీయులైన పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) సుండిపెంట, శ్రీశైలం పౌర పరిపాలన క్రింద లేదనే విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, వాటిని పౌర పరిపాలన క్రిందకు ఎప్పుడు తీసుకువస్తారు?

**పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ( శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి ):**

(అ) అవునండీ.
(ఆ) వాటిని పౌర పరిపాలన క్రిందకు తీసుకువచ్చే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని సూటిగా మూడు ప్రశ్నలు అడగదలచుకున్నాను. ఈ రోజున సుండిపెంటలో ముప్ఫయి వేలకు పైగా జనాభా వున్న విషయం వాస్తవమా, కాదా? ఈ రోజున అక్కడ గ్రామీణ వ్యవస్థ లేనందువలన, అక్కడ వున్న ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వారి సమస్యలను పట్టించుకొనే ప్రజాప్రతినిధులు లేనందు వలన అక్కడ పూర్తిగా డెవలప్‌మెంట్ కుంటుపడిందన్న విషయం వాస్తవమా, కాదా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. 1964వ సంవత్సరములో దాదాపుగా ప్రాజెక్టు కట్టిన కాలంలో వేసిన రోడ్లు ఇప్పటి దాకా వున్నాయి. రోడ్లు లేవు, డ్రెయినేజి లేదు, ఎలక్ట్రిసిటీ .....

( అంతరాయం )

శ్రీ కె. ప్రతాప రెడ్డి:- అధ్యక్షా, అజాంజాహీ మిల్లుపై ప్రశ్నకు సమాధానం వివరంగా రాలేదు. నాకు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: After 09.30, only single supplementaries. సప్లిమెంటరీస్ కూడా ఒక సభ్యుడికి ఒకసారి లేదా రెండవ సారి ప్రశ్నలు వేయడానికి అవకాశం ఇస్తారు కాని అంతకంటే ఎక్కువ ఇవ్వరు. In Question Hour I can't give beyond that. ఇప్పటికే 10.30 గంటలు అయింది. ఇప్పుడు మనం నాల్గవ ప్రశ్నలోనే వున్నాము.

( అంతరాయం )

మీరు వినండి, నేను మాట్లాడేటప్పుడు మీరు మాట్లాడితే ఎలా? You have to listen to me what I am trying to say. I am coming to your rescue. మీరు చెప్పినా నాకు వినబడడం లేదు.

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా, ప్రశ్నను పోస్ట్‌పోన్ చెయ్యండి.
ఉ.10.30

మిస్టర్ స్పీకర్:- మీరు మళ్లీ 304 రూపంలో కాని, 74 క్రింద కాని తీసుకొని రావచ్చు. అప్పుడు ఎలవ్ చేస్తాను. అప్పుడు మీరు సుదీర్ఘంగా చర్చించవచ్చు. ఇట్లా అయితే నేను క్వశ్చన్ అవర్‌ని క్లోస్ చేసేస్తాను. ఈరోజు జనరల్ పర్పస్ కమిటీ మీటింగ్ కూడా ఉంది మనకు.

(అంతరాయం)

సభ్యుల రిక్వస్ట్ మేరకు 104 ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తున్నాను. క్వశ్చన్ నెం.105(2074) ప్రతాపరెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి: అధ్యక్షా, సున్నిపెంట, శ్రీశైలంకు కలిపి మొత్తం ముప్పై వేల జనాభా ఉన్న మాట వాస్తవమా, కాదా? అదే విధంగా ఈనాడు అక్కడ పంచాయితీ వ్యవస్థ లేనందు వల్ల , ప్రజాప్రతినిధులు లేనందువల్ల అక్కడి ప్రజలు ఎన్నో

ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా సున్నిపెంట ఏ విధమైన డెవలప్‌మెంట్స్‌కి నోచుకోలేదు. అక్కడ ఎప్పుడో రోడ్లు వేశారు, నలభై ఏళ్ల క్రితం వేసిన రోడ్లవి. డ్రైనేజి, వాటర్, కరెంట్ ఏమి లేవు. ఆ ఊరికి సర్పంచ్ కాని జెడ్.పి.టి.సి, యం.పి.టి.సి ఎవ్వరూ లేరు. అక్కడ ఎలక్షన్స్ జరగవు. కేవలం ఒక్క ఎస్.ఇ చేతిలోనే నడుస్తుంది. ఏ విషయమైనా అతనికే చెప్పుకోవాలి. ఎస్.ఇ మోనార్క్‌గా ఉన్నాడు. అక్కడి ప్రజలను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు క్రియేట్ చేయడానికి ప్రజాప్రతినిధులు ఉంటే తప్ప సమస్యలు పరిష్కారం కావని మనవి చేస్తున్నాను. కాబట్టి వెంటనే అక్కడ పంచాయితీ వ్యవస్థను నెలకొల్పుతారా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, శ్రీశైలం ఒక పవిత్రమైన స్థలం. సంజీవ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏడున్నర కిమి.. శ్రీశైలం అడవి నుండి శ్రీశైలం దేవస్థానానికి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు అక్కడ మళ్లీ పౌర పరిపాలన తీసుకురావడం సమంజసం కాదు. ఏ రకంగా తిరుపతి ఉందో అదే రకంగా దీనిని కూడా ఉంచాలనే ఉద్దేశ్యంతో దానిని కాపాడాలని ప్రభుత్వం చూస్తుంది. సున్నిపెంట విషయం వాస్తవమే. అది ఎస్.ఇ పరిపాలనలో ఉంది. అక్కడ పరిస్థితులు, ఇబ్బందులను గురించి ఎం.ఎల్.ఏ గారు చెప్పారు. అది వాస్తవం. అక్కడ పంచాయితీ వ్యవస్థ నెలకొల్పమని అడిగారు, ఒక పిటీషన్ ఇస్తే ప్రభుత్వానికి, తప్పకుండా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి: అధ్యక్షా, చాలా సంతోషం. ఇప్పటికైనా అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను మంత్రి గారు గమనించారు. నేను ఒక చిన్న సలహా ఇవ్వదలచుకున్నాను. వారు పరిశీలించి, పరిశోధించి చేసే లోపల ఒక టౌన్ కమిటీ పెట్టి కలెక్టర్ గారి ఆధ్వర్యంలో చేస్తే డెవలప్‌మెంట్స్ అవుతాయని, ఎందుకంటే మళ్లీ రోజులు గడచిపోతాయి.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, కమిటీ వెయ్యవలసిన అవసరం లేదు. ఆ ప్రాంతానికి వారే ఎం.ఎల్.ఏ గారు కాబట్టి వారికి ఏమేమి కావాలో చెప్పమనండి, ప్రభుత్వం చెయ్యడానికి సిద్ధంగా ఉంది. వారిని పిటీషన్ ఇవ్వమనండి. ప్రభుత్వం పరిశీలించి తొందరలో నిర్ణయం తీసుకోడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## నల్గొండ జిల్లాలో శాలి గౌరారం నుండి మాదారాం వరకు ఆర్ & బి రోడ్డు

ప్రశ్న నెం. 106 (2622)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, ఎం.ఎ.గఫూర్ (కర్నూలు), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), సున్నం రాజయ్య (భద్రాచలం), టి. వీరభద్రం, కె.వెంకట నర్సయ్య (మధిర),పి. రామయ్య (నిడుమోలు), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం), కె. లక్ష్మణమూర్తి (నాగూరు)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ ) నల్గొండ జిల్లాలో అనేక గ్రామాలను కలుపుతున్నట్టి శాలి గౌరారం నుండి మదారం గ్రామం వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు అధ్వాన స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రోడ్డుస్థితిని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి?

**రోడ్లు మరియు భవనముల శాఖామాత్యులు (శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు)**

అ) అవునండి.

ఆ) వ్యవసాయ మార్కెటు కమిటి నిధులతో 0/0 కి.మి నుండి 1/0 కి.మి వరకు గల రోడ్డుకు మెరుగుదల పనులను రు. 11.96 లక్షల వ్యయంతో చేపట్టడమయింది. ప్రస్తుతం రెండు పొరలు కంకరను వేసే పని పూర్తయింది. 2005 మార్చి

చివరి నాటికి తారు వేసే పనిని పూర్తి చేయడం జరుగుతుంది. మిగిలిన రీచ్‌ను నిర్వహణ గ్రాంటు క్రింద నిర్వహించడమవుతున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఎకి సమాధానం అవునన్నారు. బికి సంబంధించి 8 కి.మి రోడ్డు ఒక కి.మి నడుస్తుందని చెప్పారు. మిగిలిన ఏడు కిమిలలో సైకిల్ కూడా పోదు, మనుషులకు కాదు. ఇది ఎలా ఉందంటే, అరచేతిలో బెల్లం పెట్టి మో చేతితో నాకమన్నట్లుగా ఉంది. ఈ రోడ్డు మండలంలోని సగం గ్రామాలకు ప్రధానమైనటువంటి రోడ్డు . మొత్తం ధాన్యం పండే గ్రామాలివి సార్. మండల హెడ్‌క్వార్టర్స్‌కి పోవడానికి వీలు లేకుండా ఉంది ఈ రోడ్డు. పోయిన సారి సభలో హామి కూడా ఇచ్చారు. నెగ్లెక్ట్ చేశారు. మళ్లీ పదే పదే అడుగుతున్నాము. ఈ గ్రామానికి సంబంధించి, ఇది మారుమూల గ్రామం అనేక రకాలుగా అక్కడ ఇబ్బందులు పడుతున్నారు. స్పెషల్ నిధుల నుండి ఏదైనా చేయించడానికి అసూరెన్స్ ఇవ్వండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకొని మెయిన్‌టెనెన్స్ గ్రాంటు నుండి పని పూర్తి చేయడం జరుగుతుందని, కొంత సమయం పడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారికి ధన్యవాదాలు. ఎప్పటివరకు చేస్తారో చెప్పాలి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: 2005 మార్చి చివరి నాటికి తారు వేసే పనిని పూర్తి చేస్తామని చెబుతున్నాను.

## నిత్యావసర సరకుల మళ్లింపు

ప్రశ్న నెం. 107(1891)

శ్రీ కె. మురళీమోహన్ (ఎచ్చెర్ల) – గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రవాణా కాంట్రాక్టర్లు నిత్యావసరం వస్తువుల మళ్లింపుకు పాల్పడుతూ, స్టాకులను సమీప గోదాముల నుండి కాకుండా దూర ప్రాంతాలలో ఉన్న గోదాముల నుండి రవాణా చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఆహార , పౌరసరఫరాల శాఖామాత్యులు (డా.జి. విజయరామా రావు)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. మురళీ మోహన్: అధ్యక్షా, సివిల్ సప్లైస్ ఆఫీసర్స్ మరియు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ లాలూచి పడుతున్నారు. మీ దృష్టికేమైనా వచ్చిందా, లేదా? అదే విధంగా ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ నిత్యావసర సరుకులు స్టాక్ పాయింట్ నుండి ఎం.ఎల్స్ పాయింట్ వరకు, ఎం.ఎల్స్ నుండి డీలర్స్‌కి ఇవ్వవలసిన అవసరం ఉంది. ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ డైరెక్ట్‌గా డీలర్స్‌కి ఇచ్చి ట్రాన్స్‌పోర్ట్ మనీ క్లెయిమ్ చేస్తున్నారు. దీని మీద అధికారులు ఏ చర్య తీసుకుంటున్నారు? మీ దృష్టికి ఏమైనా వచ్చిందా లేదా? అదే విధంగా ఎం.ఎల్స్ పాయింట్ మూడు మండలాలకు ఇవ్వవలసి ఉంది. ప్రతి మండలంలో పెట్టి, మండలంలో ఉన్న డీలర్స్‌కి

ప్రజలను అందుబాటులోకి తెస్తారా? ఇప్పటి వరకు చాలా తక్కువగా ఉన్నాయి. ఈ యాభై కె.జిల బియ్యానికి కేజీ నుండి రెండు కెజీలు తగ్గుతుంది. డీలర్లు ఇబ్బందులు పడడం, ప్రజల మీద భారం వేస్తున్నారు. గత ప్రభుత్వానికి తెలుసు, ఈ ప్రభుత్వానికి తెలుసు. అధికారుల మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.

డా.జి.విజయరామా రావు: అధ్యక్షా, నిత్యావసర సరుకులు ఫుడ్ కర్పొరేషన్ అఫ్ ఇండియా గిడ్డంగుల నుండి మండల స్థాయిలో ఉన్న ఎం.ఎల్స్ పాయింట్‌లకు రవాణా చేయించవలసిన సంధర్బంగా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారీగా రవాణా కొరకు స్లాబ్ రేట్స్ టెండర్ల ద్వారా నిర్ణయించబడుతుంది. రాష్ట్రంలో మొత్తం 157 ఎఫ్.సి.ఐ గోడౌన్స్ ఉన్నాయి. వీటి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 430 ఎంఎల్స్ పాయింట్స్ ఉన్నాయి. 2003-04 సంవత్సరంలో నలభై రెండు లక్షల అరవై రెండు టన్నుల సరుకులను రవాణా చేసిన సందర్భంగా 61 కోట్ల 38 లక్షల అంటే కి.మి టన్ను వైజ్ 143 రూపాయల ఛార్జీలు వేయడం జరిగింది. 2004-05 సంవత్సరరలో 4.4 శాతం తక్కువ రవాణా ఛార్జెస్ నిర్ణయించబడ్డాయి. పోయిన సంవత్సరంతో పోలిస్తే 61.38 కోట్ల రవాణా ,ఛార్జీలు చెల్లించడం జరిగింది.
ఉ 10.40

ఈ సంవత్సరం రు.3.17 కోట్లు ఆదా చేయబడుతోంది. ఈ సంవత్సరం టన్నుకు రు.132 లు పడుతోంది. పోయిన సంవత్సరంలో టన్నుకు రు.143 లు రవాణా ఛార్జీలు విధించబడ్డాయి. అయితే ఎమ్.ఎల్.ఏల పాయింట్ నుంచి, డీలర్‌కు సంబంధించి రెండూ కలిపి అడుగుతున్నారు. ఈ ప్రశ్న ఎఫ్.సి.ఐ గిడ్డంగుల నుంచి ఎమ్.ఎల్.ఏల పాయింట్స్‌కు రవణా చేసిన సందర్భంగా కంట్రాక్టర్లు ఎక్కువ వసూలు చేస్తున్న మాట వాస్తవమా అని అడిగారు. పోయిన సంవత్సరానికి ఈ సంవత్సరానికి పోల్చి చూస్తే ఆదా అవుతోంది తప్ప, రవాణా ఛార్జీలు తక్కువ పడుతున్నాయి తప్ప ఎక్కువ కాలేదు. కొన్ని జిల్లాలో కొన్ని సందర్భాలలో ఆ జిల్లాల్లో ఉన్న కో ఆర్డినేషన్ కమిటీ జిల్లా జాయింట్ కలక్టర్ ఆధ్వర్యంలో కొన్ని నిర్దేశాలకు అనుగుణంగా ఈ రవాణా ఛార్జీలు నిర్ణయించబడ్డాయి. దూరానికి సంబంధం లేకుండా ప్రభుత్వం పైన ఆర్థిక భారం ఎక్కువ పడకుండా నిర్దేశించిన నియమనిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా కంట్రాక్టర్ ఎక్కువగా ఎమౌంటు బిల్లులో పోవాలని ప్రయత్నం చేసినా ఎక్కడా ప్రభుత్వ పరంగా, కార్పొరేషన్ పరంగా ఎక్కువగా ఛార్జీలు చెల్లించడం జరగలేదు. అలాగే ఈ రవాణా టన్నుల రూపంలో చేయబడుతోంది. డీలర్ పాయింట్‌కు ఆ గ్రామానికి సంబంధించి మొత్తం సరుకు టన్నులలో లోడు దించబడుతోంది. సంచుల వారీగా ఎన్ని కిలోలు తగ్గుతుంది అన్న విషయం గమనంలోకి తీసుకోవడం లేదు. ఒకవేల తక్కువ ఇవ్వడం అంటూ జరిగితే ఆ గ్రామంలో ఉన్న డీలర్ స్థాయిలో, ఆ గ్రామంలో ఉన్న షాపులో తగ్గించి ఇవ్వడం జరుగుతూ ఉండవచ్చు తప్ప ఈ రవాణా చేస్తున్న సందర్భంగా ఎక్కడ కూడా తగ్గింపులు జరగలేదు అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## చార్మినార్ నుండి బస్ డిపోను మార్చుట

ప్రశ్న నెం108 (2202)

جناب اکبر الدین اویسی'
جناب ممتاز احمد خان'
جناب محمد مقتدا خان'
جناب سید احمد پاشاہ قادری'
جناب محمد معظم خان ' اراکین قانون ساز اسمبلی کی جانب سے دی گئی نوٹس ۔

کیا وزیر برائے حمل و نقل براہ مہربانی یہ بیان دینے کی زحمت گوارا فرمائینگے ۔

سوال

(الف) آیا' چارمینار سے آرٹی سی بس ڈپو کو کسی دیگر مقام پر منتقل کرنے کی ایسی کوئی تجویز ہے؛

(ب) آیا' چارمینار یونانی دواخانہ و مکہ مسجد سے گاڑیوں کا رُخ دوسری طرف موڑنے کی ایسی کوئی تجویز ہے تاکہ تاریخی عمارتوں کا تحفظ کیا جائے؛ اور

(ج) اگر ایسا ہے تو' اس تجویز کا نفاذ کب ہوگا ؟

محکمہ (حمل و نقل ۔ ۲) شوارع و عمارات

جواب

(الف) جی ہاں جناب '

(ب) جی ہاں جناب'

(ج) جہاں تک کے بس اسٹیشن کی منتقلی کا معاملہ ہے' بلدی کارپوریشن حیدرآباد کی جانب سے اُس مقام پر زمینی سطح کے کار ہا کی تکمیل کے بعد کاروائی کی جائیگی ۔ جہاں تک بسوں کے رُخ موڑنے کا معاملہ ہے سڑکوں کی توسیع کے کارہا کی تکمیل کے بعد عاجلانہ کاروائی شروع کی جائیگی ۔

---

جناب ممتاز احمد خان ۔ آرٹی سی بس ڈپوچارمینار سے منتقل کرنے کے تعلق سے منسٹر صاحب جو جواب دیئے ایسا معلوم ہوتا ہیکہ جواب صرف مگرمچھ کے آنسو پونچھنے کے برابر ہے ۔ منسٹر صاحب نے جواب میں کہا کہ اس آر ٹی سی بس ڈپو کو منتقل کیا جائے گا لیکن سوال یہ ہیکہ کہاں منتقل کیا جائیگا انہوں نےاپنے جوب میں مقام کا نام نہیں بتلایا ۔ فلک نما کے پاس فاروق نگر میں چارمینارآرٹی سی بس ڈپو کو منتقل کرنا ہے ۔ آرٹی سی کیلئے گورنمنٹ نے زمین الاٹ کردی ہے ۔ فاروق نگر میں کچھ جگہ پر سابقہ حکومت نے غریب لوگوں کو مکانات تعمیر کرنے کیلئے پٹہ دیئے ہیں ۔ منسٹر صاحب نے کہا کہ جیسے ہی زمین کو مسطح کیا جائے گا اِس ڈپو کو منتقل کر دیا جائے گا ۔ ہم چارمینا بس ڈپو کو مکمل منتقل کرنے کی تائید میں نہیں ہیں ۔ جل پلی ' مہیشورم اور پہاڑی شریف سے چارمینار کو جو مسافر آرہے اُن کو divert کرنا چاہیئے۔ اس کیلئے ہم نے آرٹی سی کے عہدیداروں سے بھی نمائندگی بھی کی تھی ۔ پرانے شہر میں ٹریفک کا ایک مسئلہ بنا ہوا ہے ۔ چارمینار یونانی ہاسپٹل ' مکہ مسجد اور چارمینار یہ ہریٹج بلڈنگس ہیں ۔ یہ عمارتیں فضائی اور صوتی آلودگی سے متاثر ہو رہی ہیں ۔ منسٹر صاحب کہہ رہے ہیں کہ سڑکوں کی توسیع کے بعد ایک رُخی راستہ بنایاجائے گا ۔ حیدرآباد و سکندرآباد میں سڑکوں کی توسیع کا کام مکمل ہو گیا ' لیکن اولڈ سٹی میں چارمینار سے فلک نما تک سڑک کی توسیع کا کام سب سے پہلے 1986ء سے چل رہا ہے لیکن آج تک بھی مکمل نہیں ہوا ۔ میونسپل کارپوریشن کی میٹنگ میں بھی اس تعلق سے نمائندگی کی گئی تھی ۔ اولڈ سٹی میں جلد سے جلد سڑکوں کی توسیع کا کام مکمل کیا جائے۔ پنچ محلہ سے موتی گلی پینشن آفس تک سڑک کو توسیع کی جانے والی تھی اور وہاں پر ایک چمن بنانے کا وعدہ بھی کیا گیا تھا۔ لیکن آج تک بھی یہ کام شروع نہیں کیاگیا ۔ اگر یہ کام جلد سے جلد مکمل ہو جائے گا تو ٹریفک کا مسئلہ بھی حل ہوجائے گا ۔ ہم آر ٹی بس ڈپو چارمینار سے مکمل منتقلی کی تائید میں نہیں ہیں۔ یہ آرٹی سی عہدیداروں کی ذمہ داری ہیکہ ٹریفک کے مسئلہ کو ملحوظ رکھیں۔ کئی مرتبہ آرٹی سی ڈرائیورس بیچ سڑک پر بس روک دیتے ہیں جس کی وجہہ سے ٹریفک مسائل پیدا ہوتے ہیں ۔ ایوان میں بیٹھ کر منسٹر صاحب جواب دےدیں تو کچھ نہیں ہوگا ۔ منسٹر صاحب جواب دے دیں تو کچھ نہیں ہوگا ۔ منسٹر ٹرانسپورٹ اور وزیر بلدیہ دونوں بیٹھ کر اس مسئلہ کو جلد سے جلد حل کریں پہلے حوالے نہ کریں ۔ میونسپل اڈمنسٹریشن والے زمین کو مسطح کرنے کے بعد آرٹی سی بس ڈپو کو چارمینار سے فاروق نگر منتقل کر دیا جائیگا ۔ یہ بہانہ بنانے کی ضرورت نہیں ہے ۔ میری درخواست ہیکہ اولڈ سٹی میں سڑکوں کی توسیع کا کام برسہا برس سے ہو رہا ہے ۔

جناب ایس ۔سنتوش ریڈی ۔ معزز ایم ۔ایل۔اے ۔ الزام لگا رہے ہیں ۔

جناب ممتاز احمد خان ۔ الزام نہیں لگا رہا ہوں بلکہ آپ حقیقی جواب دیں ۔

جناب ایس۔ سنتوش ریڈی ۔ پہلے مجھے مکمل بولنے دیجئے اس کے بعد سوال کیجئے' آپ جوش میں نہ آئیں ۔

جناب ممتاز احمد خان ۔ آپ یہاں بیٹھ کر جوابات دے رہے ہیں آپ پرانے شہر میں 4 گھنٹے بیٹھ کر دیکھیں۔

جناب ایس۔ سنتوش ریڈی ۔ معزز رکن یہ کیسے کہہ رہے ہیں کہ حکومت مگرمچھ کے آنسو بہا رہی ہے ۔ آپ کو معلوم ہونا چاہیئے کہ سرکار نے یہ طئے کرچکی ہیکہ سڑکوں کی توسیع اور فاروق نگر میں پولیس ڈپارٹمنٹ والے آرٹی سی بس ڈپو کیلئے 6.71 گنٹے زمین دیئے ہیں ۔ فاروق نگر میں زمین کو مسطح کرنے کا کام جاری ہے ۔ یہ کام مکمل ہونے میں آرٹی سی بس ڈپو کو چارمینار سے فاروق نگر میں منتقل کر دیا جائیگا۔

جناب ممتاز احمد خان ۔ مکمل منتقل کرنے کی ضرورت نہیں ہے بلکہ پاسنجروں کے کی سہولت کیلئے منی بسس چلائیں جائیں ۔

నా ఉద్దేశ్యం ఏమంటే గౌరవ సభ్యులు మాట్లాడుతూ మొసిల కన్నీరు కార్చినట్లుగా ఉంది అంటున్నారు.

2001లో అప్పుడున్న ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటే, అది మా మీద ఆరోపించడం న్యాయం కాదు. ఆ రోజు ఇచ్చిన 6 ఎకరాల11 గుంటలు అన్‌ఈవెన్‌గా ఉంది కాబట్టి మున్సిపాలిటీవారు లెవెలింగ్ చేసిన తరువాత షిఫ్ట్ చేయడం జరుగుతుందని చెప్పారు. గౌరవ సభ్యులు ఏమి కోరుతున్నారో నాకు తెలియడం లేదు.

ఉ.10.50

جناب ایس۔ سنتوش ریڈی ۔ چارمینار' مکہ مسجد وغیرہ کا عمارات آثار قدیمہ میں شمار ہوتا ہے ان کی حفاظت کرنے کی ضرورت ہے ۔ فاروق نگر میں کچھ ناجائز قبضہ ہوچکے ہیں ۔ فاروق نگر کی زمین کو مسطح کرنے کے بعد بس ڈپو کو منتقل کردیا جائے گا ۔ یہ زمین ڈیڑھ ایکڑ ہے ۔ ڈپو منتقل کرنے کیلئے حکومت نے 32,52,000 روپئیوں کی منظوری دے دی ہے ۔ حکومت آپ تعاون چاہتی ہے ۔

جناب ممتاز احمد خان ۔ ہم لوگ ضرور حکومت کا ساتھ دیں گے ۔

## నంద్యాల జిల్లాస్థాయి ఆసుపత్రిలో సదుపాయాల కల్పన

ప్రశ్న నెం.109(2371)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కర్నూలు జిల్లా నంద్యాలలోని జిల్లా స్థాయి ఆసుపత్రిలో సౌకర్యాలు లేని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) అవుట్‌పేషంట్స్‌ను పూరిగా నిర్లక్ష్యం చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి?

**ముఖ్యమంత్రిగారితరఫున ఆర్థికశాఖామాత్యులు ( శ్రీ కె. రోశయ్య ):**

అ) లేదండి

ఆ) లేదండి

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: గౌరవ మంత్రిగారిపట్ల నాకు చాలా మంచి అభిప్రాయం ఉంది. వారు పెద్ద వారు. కొన్ని సభా విషయాలు ఆయన దగ్గర నేర్చుకుంటూ ఉంటాను. నేను వేసిన ప్రశ్నలు రెండింటికి వారు సమాధానం లేదని అన్నారు. మూడవ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. మంత్రిగారిని కాంట్రాడిక్ట్ చేయను. కానీ, విషయాలు ఆయన దృష్టికి తెస్తాను. వారిని నమ్మకమైన వ్యక్తుల ద్వారా ఎంక్వయిరీ చేయించమంటున్నాను. నేను చెప్పింది నిజం కాకపోతే, గౌరవనీయులైన మంత్రిగారు చెప్పింది ఒప్పుకుంటాను. నేను చెప్పిందే నిజమయితే, దయచేసి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

కర్నూలులో నంద్యాల ముఖ్యమైనది. పొలిటికల్‌గా కూడా. గతంలో నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గం నుండి గెలిచిన అభ్యర్థి డా.నీలం సంజీవరెడ్డి లోక్‌సభ స్పీకర్‌గా చేసి రాష్ట్రపతి అయ్యారు. ప్రధాన మంత్రిగా ఉన్న పి.వి. నరసింహారావుగారు కూడా నంద్యాల నుండే పార్లమెంట్‌లో ఎన్నికయ్యారు. అక్కడ నుండే ఐదుసార్లు పెండేగంటి వెంకటసుబ్బయ్యగారు గెలిచారు. వారు బీహార్, కర్ణాటకలలో గవర్నర్‌గా కూడా ఉన్నారు. కేంద్రంలో హోమ్ మినిస్టర్‌గా కూడా ఉన్నారు. నేను నంద్యాల నియోజకవర్గంలోని పాణ్యం, కోయలకుంట్ల నుండి ఎన్నికయ్యాను. మాకు నంద్యాల ముఖ్యమైన టౌన్. ఆ నంద్యాల టౌన్‌లొ ఉన్న

ఆసుపత్రి చుట్టూ ఉన్న 30 మండలాలకు ప్రధానమైన ఆసుపత్రి. అది 200 పడకల ఆసుపత్రి. ప్రతి రోజూ కనీసం 500,600 అవుట్ పేషంట్స్ వస్తూ ఉంటారు. ప్రభుత్వ ఆసుపత్రికి పోయే రోగులంతా నిరుపేదలుగా ఉంటారు. వారికి వ్యాధి కన్నా డాక్టర్ యొక్క ఓదార్పు, నాలుగు మంచి మాటలు చెబితే అదే దివ్య ఔషధం. అయితే ధర్మాసుపత్రిగా ఉన్న అది దయలేని ఆసుపత్రిగా తయారయింది. కొన్ని విషయాలు చెప్పి ప్రశ్నలు వేస్తాను.

ఓ.పి. విభాగం నామ మాత్రంగా పని చేస్తుంది. అక్కడికి వెళ్లి ఓ.పి.కి వెళ్లేవారు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. మంత్రిగారిని నోట్ చేసుకోమనండి. ఎంక్వయిరీ చేయించమనండి. ఆ ఆసుపత్రిలో 34 మంది డాక్టర్లు ఉన్నారు. అందులో 20 మంది డాక్టర్లు రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వారికి నంద్యాల టౌన్‌లో ప్రైవేట్ క్లీనిక్స్ ఉన్నాయి. అక్కడే వారు బిజీగా ఉంటున్నారు. ఇంకా కొందరు ఒక అడుగు ముందుకువేసి అక్కడకు వచ్చిన రోగులను మానసికంగా భయపెట్టించి తమ స్వంత క్లీనిక్స్‌కి రప్పించుకుంటున్నారు. స్టాఫ్ నర్సులు ఇన్‌పేషంట్స్‌పట్ల నిర్లక్ష్య వైఖరిభావంతో పని చేస్తున్నారు. సిబ్బంది కూడా అవినీతికి పాల్పడుతున్నారు. ఆసుపత్రిలోకూడా ఆహారం రోగులకు సప్లై చేసే దానిలో నాణ్యతా లోపం ఉంది.

ముఖ్యంగా మూడు నెలలకు ఒకసారి మందులు సప్లై చేస్తారు. 40 రోజులకన్నా సరిపోవు. మందుల కొరత తీవ్రంగా ఉంది. చాలీచాలని మందులు, డాక్టర్ల, సిబ్బంది ఈ విధంగా ఉన్నారు. రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది కాబట్టి మందుల కోటా పెంచుతారా? 5 డాక్టర్లు, 8 స్టాఫ్ నర్సులు, 25 పారా మెడికల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా? ప్రస్తుతం 200 పడకల ఆసుపత్రి. దానిని 300 పడకల ఆసుపత్రిగా ప్రభుత్వానికి ఒక నివేదన నడుస్తోంది. దీనిని 300 పడకల ఆసుపత్రిగా మార్చడానికి ఏమి చేస్తున్నారు. ఇందులోని సమస్యలన్నీ కూడా రూపుమాపి, ఆసుపత్రి ఎఫెక్టివ్‌గా నడవడానికిగాను ఎటువంటి చర్యలు తీసుకుంటారో దయచేసి మంత్రిగారు తెలియచేయాలి.

శ్రీ కె. రోశయ్య: నేను డిపార్ట్‌మెంట్‌వారు అందచేసిన సమాచారాన్ని సభకు తెలియచేసాను. వారు ఇప్పుడు అదనంగా చెప్పిన సమాచారం దృష్టిలో పెట్టుకొని మరల అధికారిని ఇక్కడి నుండి పంపించి ఏమున్నాయో, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. అవన్నీ కూడా పరిశీలన చేయమని చెబుతాను. నంద్యాలలో 200 పడకల ఆసుపత్రి డిస్ట్రిక్ట్ హాస్పిటల్, దీనిలో నేమ్స్ ఆఫ్‌ది కోర్స్ : సివిల్ సర్జన్ శాంక్షన్డ్ పోస్టులు 13, భర్తీ అయినవి 12, వేకెంట్ 1 పోస్టు, సివిల్ సర్జన్ ఆర్.యం.ఓ., 1 పోస్టు వేకెంట్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ 18 ఉన్నాయి. భర్తీ చేశారు. డెంటల్ అసిస్టెంట్ సర్జన్‌లో శాంక్షన్డ్ పోస్టు 1, భర్తీ చేశారు. నో వెకెన్సీ పోస్ట్. పారా మెడికల్ స్టాఫ్ అది ఏదయినా ఉంటే కనుక్కుంటాను. 2003లో అవుట్‌పేషంట్లుగా 2,39,793 హాస్పిటల్‌కి వెళ్లి పరీక్ష చేసుకున్నారు. ఇన్‌పేషంట్లుగా 34,477 మంది ఉన్నారు. 2004లో అవుట్ పేషంట్లుగా 2,27,282 మందికాగా, ఇన్ పేషంట్లుగా 31,308 మంది ఉన్నారు. బెడ్స్ రేషియో చూస్తే, నూటికి నూరు శాతం వినియోగంలోకి తీసుకోవడం జరిగింది.

ఉ.11.00

అధ్యక్షా, బెడ్ ఆక్యుపెన్సీ చూసుకుంటే, 2003 లో 100 పర్సెంట్ యుటిలైజ్ చేసుకున్నారు. 2004 లో 94.7 పర్సెంట్ యూజ్ చేసుకున్నారు.

అలాగే 2004-05 సంవత్సరంలో 16 లక్షల రూ.లు హాస్పిటల్ బడ్జెట్ ఉంది. ఆఖరి రూపాయి వరకు రిలీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా, యూజర్స్ ఛార్జీలు రద్దు చేశాము కాబట్టి దాని వల్ల ఈ హాస్పిటల్‌కు నష్టం వస్తుంది, ఇబ్బంది వస్తుంది

అని అంతకు ముందు ఆ హాస్పిటల్‌కు రూ. 44,810 రూ.లు యూజర్ ఛార్జెస్ వస్తే, ఆ డబ్బుల్ని కూడా రిలీజ్ చేశాము. అది సవ్యంగా సరిపోతుందని నేను చెప్పడం లేదు. ఇంకా అవసరాలు ఉన్నాయి. ఈ 200 పడకల ఈ ఆసుపత్రిని ఉన్నంతలో ఎటువంటి కంప్లయింట్ లేకుండా చూసే ప్రయత్నం మాత్రం చేస్తాము. ఇప్పుడు వెంటనే దానిని 300 పడకల ఆసుపత్రిగా మార్చే దానికి కొంచెం కష్టం. ఉన్నంతలో నంద్యాల చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేటట్లు చేసుకునే దానికి తప్పకుండా ప్రయత్నిస్తాము. అలాగే స్టాఫ్ నర్సుల విషయానికి వస్తే, 60 శాంక్షన్డ్ పోస్టులుండగా, అందులో 48 పోస్టులు భర్తీ అయ్యాయి. 12 మాత్రం వేకెంట్‌గా ఉన్నాయి. రామకృష్ణారెడ్డిగారు ప్రశ్న వేశారనగానే, దానికి ఏదో కారణం ఉంటుందని భావించి వెంటనే డిపార్టుమెంట్ వారిని పిలిపించి మాట్లాడాను. వారు అందించిన సమాచారం మేరకు రాష్ట్రంలో మిగతా హాస్పిటల్స్ కంటే నంద్యాల ఆసుపత్రి మెరుగ్గా ఉందని తెలిసింది. గౌ.శాసనసభ్యులు కూడా ప్రక్కనే ఉంటారు కాబట్టి వారిని కూడా సహాయం చేయమని కోరుతున్నాను. తప్పకుండా ఇంకా మెరుగైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాము. అయితే, ఆసుపత్రికి చెందిన డాక్టర్లు కాని, నర్సులు కాని రోగుల పట్ల నిరాదరణ కాని నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే, వారిపైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ఎలాంటి సందేహం లేదు.

శ్రీ సిహెచ్. రామకృష్ణారెడ్డి : సార్, 200 పడకల ఆసుపత్రిలో పోయిన సంవత్సరం నూటికి నూరు శాతం ఆక్యుపెన్సీ వచ్చిందని అన్నారు. అంటే రెండు సంవత్సరాల క్రితం 100 శాతం ఉంటే, పోయిన సంవత్సరం 94 శాతం వరకు ఉందని మంత్రిగారు చెప్పారు. అంటే రెండు వందల పడకలు ఫుల్‌గా ఉంటున్నాయని అర్థమవుతున్నది. అందువల్ల మరొక్కసారి గౌ.మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను--నేనూ రూలింగ్ పార్టీలోని ఒక సభ్యుడినే. కాబట్టి దయ ఉంచి ఆ ప్రాంతంలో ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని 300 పడకల ఆసుపత్రిగా మార్చడానికి చర్యలు తీసుకోవాలి ఒకటి. రెండవది, నేను మరొక్కసారి స్ట్రెస్ చేసి స్పెసిఫిక్‌గా చెపుతున్నాను--ఆ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లో కేవలం 25 శాతం మాత్రమే dedicated గా పనిచేస్తున్నారు. మిగిలిన 75 శాతం డాక్టర్లు తమ తమ ప్రయివేట్ క్లినిక్స్‌తో బిజీగా ఉండిపోతున్నారు. పైపెచ్చు, రోగులను మానసికంగా ఇబ్బంది పెట్టి, తమ క్లినిక్కులకు తిప్పుకునే పరిస్థితులు కల్పిస్తున్నారు. వారి పైన ఎంక్వయిరీ చేయించాలి. స్టాఫ్ గురించి మీరు చెప్పారు. నాకు ఉన్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ......

మిస్టర్ స్పీకర్ : మళ్లీ రిపీట్ చేస్తున్నారు. కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడి నుండి మరొక్కసారి ఒక ఆఫీసర్‌ను పంపించి, థరోగా చూడమని, అవసరమైన విధంగా రెక్టిఫై చేయమని చెపుతాను.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటిరిమ్ రిలీఫ్ మంజూరు

ప్రశ్న నెం.110(2482)

సర్వశ్రీ యనమల రామకృష్ణుడు (తుని), కె. కళా వెంకటరావు (ఉణుకూరు), ఎస్. మారుతి (చొప్పదండి), పి. కేశవ్, డి.నరేంద్రకుమార్ (పొన్నూరు), డి. రాజశేఖర్ – గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ)పి.ఆర్.సి. నివేదికను సమర్పించడం పెండింగులో ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటి రిమ్ రిలీఫ్ మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ)ఉద్యోగుల నుండి వృత్తి పన్నును గతం నుండి వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారా?
ఇ)అయితే, ఆ వివరాలేమిటి?

**ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :**

అ)అవునండీ
ఆ)లేదండీ
ఇ)1-4-2005 తేదీ నుండి చెల్లించే విధంగా పే, అలవెన్స్‌లతోపాటు, మూలవేతనంపై 8.5 శాతం వంతున ఇంటెరిమ్ రిలీఫ్‌ను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ కె. కళా వెంకట్రావు : సార్, ప్రభుత్వానికి గతంలో రావలసిన ప్రొఫెషనల్ ట్యాక్స్ బకాయిలు ఎంత? భవిష్యత్తులో ఎంత కాలంపాటు ఈ బకాయిల వసూళ్లను నిలుపుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది? పి.ఆర్.సి. రిపోర్టు ఇంకా రాకపోవడం వల్ల 8.5 శాతం ఇంటెరిమ్ రిలీఫ్ ఇస్తున్నందు వల్ల ఎంత అమౌంట్ ఉద్యోగస్థులకు ఇవ్వవలసి వస్తుంది? పిఆర్‌సి రిపోర్టు ఇచ్చే లోపల ఇంటెరిమ్ రిలీఫ్ కింద ఎంత చెల్లించవలసి వస్తుంది? దీని కోసం బడ్జెట్‌లో ఎంత మొత్తం కేటాయించారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, పిఆర్‌సి తన నివేదికను ఫిబ్రవరి 22, 2005 లోపల సమర్పించాలని గతంలోని ప్రభుత్వం గడువు విధించింది. కాని కమీషనర్ తన నివేదికను ఇవ్వలేకపోయారు. త్వరలో ఇవ్వమని చెప్పి అంతకు ముందు అడిగాము, ఇప్పుడు కూడా అడుగుతున్నాము. బహుశా నేను అనుకుంటున్నాను కొద్ది రోజుల్లో అంటే కొద్ది వారాల్లోనే నివేదిక వస్తుంది. పిఆర్‌సి నివేదిక వస్తే ఎంత ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉంటుందని కళా వెంకట్రావుగారు అడిగారు. అధ్యక్షా, పిఆర్‌సి రికమెండేషన్స్ ఎలా ఉంటాయో తెలియకుండా ఖర్చు ఎంత ఉండబోతుంది అనేది అంచనా వేయడం సాధ్యం కాని మాట. కాని 8.5 శాతం ఇంటెరిమ్ రిలీఫ్‌ను మంజూరు చేసినందు వల్ల ఎంత కమిట్‌మెంట్ ఉంటుందో నేను చెప్పగలను. బడ్జెటరీ ఎస్టిమేట్స్ ప్రకారం 2004-05 సంవత్సరానికి రూ.3263.02 కోట్లు జీతాలు కాగా, దాని మీద 8.5 శాతం చొప్పున క్యాలిక్యులేట్ చేస్తే రూ. 277.36 కోట్లు అవుతుంది. అట్లాగే గ్రాంట్స్ ఇన్ ఏయిడ్స్ towards salaries వచ్చి రూ. 2403.29 కోట్లు. దీని మీద 8.5 శాతం చొప్పున రూ. 204 కోట్ల 28 లక్షలు అవుతుంది. అలాగే పెన్షన్స్‌కు సంబంధించి రూ. 1846.67 కోట్లు కాగా దాని మీద 8.5 శాతం ఇంటెరిమ్ రిలీఫ్ కింద సంవత్సరానికి రూ. 638.60 కోట్లు అవుతుంది.

అధ్యక్షా, ఇకపోతే ప్రొఫెషనల్ ట్యాక్స్ పాత బకాయిల వసూళ్ల గురించి అడిగారు. దీనికి సంబంధించి నిన్న కూడా ఒక సందర్భంలో చెప్పాను, గత ప్రభుత్వం దానిని రద్దు చేసిందని చెప్పారు. అది సరైనటువంటి మాట కాదు. నేను ఇక్కడ మాట్లాడిన తరువాత రాత్రి కూడా రికార్డులు వెరిఫై చేశాను అబెయన్స్‌లో పెట్టారు. అది అట్లాగే కొనసాగుతున్నది. పి.ఆర్.సి. నివేదిక వచ్చిన తరువాత, దానిని పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకునే సందర్భంలో ఉద్యోగుల సంఘాలతో కూడా మాట్లాడి పాత బకాయిలను ఎలా తీసుకోవాలి, ఎన్ని ఇన్‌స్టాల్‌మెంటుల్లో తీసుకోవాలి మంచీ చెడు ఎలా ఏమిటి అని సంప్రదిస్తాము. 1-4-2005 నుండి మామూలుగా ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను చెల్లించమని ఇదివరలో చెప్పడం జరిగింది. అయితే వారు ఇటీవల మాట్లాడినపుడు, పిఆర్‌సి నివేదిక వచ్చిన తరువాత దాంతోపాటుగా ప్రాస్పెక్టివ్‌గా వసూలు చేసుకుందురుగాని అని చెప్పడంతో ప్రభుత్వం దానికి అంగీకరించింది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## చేనేత కార్మికులకు పింఛను చెల్లింపు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.110-ఎ(2728- డి)

Sri M. Hanumantha Rao (Mangalagiri), J. Ramaiah (Kadiri) and P. Veeranna (Mahaboobnagar) - Will the Chief Minister be pleased to state:

(a) Whether it is a fact that the Government has issued orders on 5th February, 1994 with regard to payment of Pension to the Weavers in the State;
(b) If so, whether the said GO is being implemented; and
(c) If not, the reasons therefor?

**MINISTER FOR RURAL DEVELOPMENT ON BEHALF OF CHIEF MINISTER(SRI D. SRINIVAS ):**

(a) Yes, Sir.
(b) No, Sir.
(c) The Government of Andhra Pradesh have formulated a family pension scheme viz., Andhra Pradesh Co-operative Handloom Weavers Family Pension Scheme for the handloom weavers and also communicated the guidelines in GO Ms.No.37, Industries & Commerce (HL) Department dated 5.2.1994. Subsequently, the Government have issued GO Rt.No. 350, Finance & Planning Department dated 28.2.1994 and released an amount of Rs. 9.60 lakhs. The said amount was drawn and kept in the PD Account No. 2/333 of APCO and it was lapsed during the year 1999-2000. Later Government have issued orders appointing the Commissioner and Director of Handlooms and Textiles as the "Authorized Officer" under the said A.P.Co-operative Handloom Weavers Family Pension Scheme in GO Rt. No.835, Industries and Commerce (Tex) Department dated 30..11.1998 for implementation of the Family Pension Scheme for handloom weavers.

The Family Pension Scheme has been formulated for the welfare of legal heirs/family members (nominee) of the deceased weaver in the event of his death below the age of 58 years only. The survived weaver member beyond the avge of 58 years will not get any pension. Further the family of the weaver member, who died due to suicide is not entitled for any Family Pension under the scheme. The family pension under the scheme will be paid @ Rs. 250/- per month for a maximum period of 10 years.

The nodal agency for implementation of the scheme is Life Insurnce Corportion of India has not come forward for impementing the scheme.

శ్రీ ఎం.హనుమంతరావు : సార్, ఇది చాలా ప్రాముఖ్యత కల్గిన ప్రశ్న. చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులకు సంబంధించినది. 5-2-1994వ తేదీన కోట్ల విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వృద్ధులైనటువంటి చేనేత కార్మికుల యొక్క జీవన పరిస్థితులను గమనంలోకి తీసుకుని వారికి పెన్షన్ మంజూరు చేస్తూ జి.ఓ. నంబరు 37 ను 5-2-1994న రిలీజ్ చేయడమయింది. అది జారీ అయి సుమారుగా 11 సంవత్సరాలు అయినప్పటికీ ఈనాటి వరకు అది అమలు కాలేదు. అందుకే 1994 తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు అన్యాయం జరిగిందంటే, ఈ జి.ఓ.ను అమలుపరచకపోవడమే. దానికి కారణం కేంద్రంలో ఎన్.డి.ఏ. గవర్నమెంట్ ఉండగా, ఇక్కడ తెలుగుదేశం పార్టీ పరిపాలన చేసేటప్పుడు సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని 9.2 శాతం విధించడం వల్ల చేనేత పరిశ్రమ పూర్తిగా నష్టపోయింది. పరిశ్రమ పూర్తిగా అడుగంటి, చేనేత కార్మికులందరూ పనులు లేక ఆకలి చావులకు గురయ్యారు. ఆ రకమైన పరిస్థితుల్లో మరి పేద చేనేత కార్మికులకు న్యాయం చేయాలనే ఆలోచనతో శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డిగారు పెన్షన్‌ను 58 సంవత్సరాల లోపు చనిపోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు రూ. 250 ల పెన్షన్ ఇవ్వాలని చెప్పి నిర్ణయించి, జి.ఓ.ను రిలీజ్ చేశారు.

ఉ.11.10

కాని అధికారులు గాని, అప్పుడున్న ప్రభుత్వం గాని దానిని గమనంలోకి తీసుకోలేదు ఎందుకు జాప్యం జరిగిందో తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

తర్వాత మరొక విషయం. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినాక చేనేత పరిశ్రమకు న్యాయం చేయాలని ఆలోచించారు. ఎందుకంటే వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ చాలా ప్రాముఖ్యత కలిగినది. ఈ పరిశ్రమలో లక్షలాది కుటుంబాలు జీవిస్తున్నాయి. వీటి పరిస్థితి బాగా లేదు కాబట్టి ఏదో న్యాయం చేయాలనే ఆలోచనతో ఆయన తీసుకున్న నిర్ణయాలలో సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ 9.24 శాతం కేంద్ర ప్రభుత్వం ఆనాడు విధించిన టాక్సు తొలగింపు చేయడం ఒకటి. ఒక కమిటీ వేసి, ఈ పరిశ్రమను, పరిశ్రమలోని కార్మికులను ఏదో రకంగా ఆదుకోవాలని రోశయ్య గారి అధ్యక్షతన ఆల్ పార్టీ ఎమ్మెల్యేలను పెట్టి కమిటీ మెంబర్సుగా వేసి, ఈ పరిశ్రమకు న్యాయం చేయాలనే ఆలోచనతో కమిటీ వేయడం ఒకటి. రూ.25 వేల చొప్పున చేనేత కార్మికులకు క్రెడిట్ కార్డులను మంజూరు చేసారు. తర్వాత మొన్న బడ్జెటులో చేనేత కార్మికులకు ప్రత్యేకంగా 50 వేల పెన్షన్సు మంజూరు చేయడం జరిగింది. రాజశేఖర రెడ్డి గారు తాము చెప్పినట్టుగా నిర్ణయాలు చేయడమే కాకుండా వాటి అమలులోకి తీసుకురావడం వల్ల కార్మికులు చాలా సంతోషంగా ఉన్నారు. వృద్ధులైన వాళ్లు చనిపోతున్నారు తప్ప ఒక రకంగా వయసులోఉన్న వారు, పరిశ్రమ చేసుకునే వారు చనిపోయే పరిస్థితి లేదు. వృద్ధులైన వారికి ఆనాడు నిర్ణయించినవి అమలు చేయాల్సిన బాధ్యత గుర్తు చేస్తూ ఈ విషయాలను మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

అలాగే బడ్జెటులో కూడా గత ప్రభుత్వంలో రూ. 40 కోట్లు, రూ. 35 కోట్లు ఆనాడు బడ్జెటు కేటాయించడం జరిగింది. ఈనాడు రూ.76 కోట్ల 85 లక్షల బడ్జెటు చేనేతకు కేటాయించడం జరిగింది. అదే ఇది రమారమి 50 శాతం అదనం. అలాగే రూ.6 కోట్లు 50 వేల పెన్షన్సుకు మంజూరు చేయడం జరిగింది. ఇవన్నీ రాజశేఖర రెడ్డి గారు వచ్చేక చేనేత పరిశ్రమను ఏదో రకంగా ఆదుకోవాలనే నిర్ణయాలలో భాగంగా చేసినవే. గతంలో ఈ జీవోను అమలు చేయాల్సిన బాధ్యత వారి కుంది. ఎందుకంటే చాలా ప్రాముఖ్యత కలిగినది ఇది. 58 సంవత్సరాలలోపు చనిపోయిన వారికి రూ.250 చొప్పున పెన్షన్సు ఇచ్చే ఆ జీఓను అమలు చేసే దానిలో మంత్రి గారు తెలియజేయాలి. తద్వారా వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి (భువనగిరి) : అధ్యక్షా, నల్గొండ జిల్లా పోచంపల్లి చీరల కు ప్రసిద్ధి చెందినది. అక్కడ కార్మికులు కూడా ఈ రోజు పని లేక అల్లాడిపోతున్నారు. గతంలో ఇప్పటి ముఖ్యమంత్రి అప్పుడు ప్రతిపక్ష నాయకులుగా ఉండి చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నపుడు మా ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.50 వేలు ఎక్స్ గ్రేషియా ఇస్తామని, పోచంపల్లి గ్రామంలో స్టాకు నంతా కొనిపిస్తామని చెప్పడం జరిగింది. ఇంతవరకు ఒక్కటి కూడా ఎక్స్ గ్రేషియా రాలేదు. అక్కడున్న స్టాకు గురించి గత బడ్జెటు సెషనులో కార్మికులను తీసుకువెళ్లి ముఖ్యమంత్రి గారికి రిప్రజెంటేషను ఇవ్వడం జరిగింది. అయినా ఇంతవరకూ ఒక్క చీర కూడా కొన్న పాపాన పోలేదు. అదే విధంగా దీన్‌దయాళ్ స్కీం కింద 2500 పెన్షన్సు నల్గొండ జిల్లాకు సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చాయి. ఎలక్షన్సు కంటే ముందు వారికి రూ.10 వేలు ఇవ్వడం జరిగింది. మిగిలిన డబ్బు వారికి ఇవ్వవలసిన అవసరం ఉంది. దానిని ఎప్పటిలోగా ఇప్పిస్తారు? అదే విధంగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం నేషనల్ హైవే మల్కాపూర్ టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం మధ్యలో ఆపివేశారు. నిర్మాణం పూర్తి చేస్తే పుట్టపాక, నారాయణపూర్, పోచంపల్లి గ్రామాలకు అనుకూలంగా ఉండి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుంది. కాబట్టి ఆ పార్కు నిర్మాణాన్ని పూర్తి చేయాలి. పోచంపల్లి చేనేత పని మధ్యలో ఆపివేశారు. దానిని పూర్తి చేయాలని మంత్రి గారిని డిమాండు చేస్తున్నాను.

శ్రీ పి. రంగనాయకులు (హిందూపూర్): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది. రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత అతి ముఖ్యమైన పరిశ్రమ ఇది. దాదాపు 50 లక్షల మంది ఈ చేనేత పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నారు. ఈ చేనేత పరిశ్రమలో కోఆపరేటివ్ సెక్టారు, నాన్ కోఆపరేటివ్ సెక్టార్లు ఉన్నాయి. ఇప్పుడు రాష్ట్రంలో చేనేత నిల్వలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం

వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి గారికి ఒక ముఖ్యమైన సమావేశంలో చెప్పాము. చేనేత పరిశ్రమ చాలా అధ్వాన్నంగా ఉందని చెప్పాము. రైతుల మాదిరిగా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. ఎక్కడ చూసినా నిల్వలు పేరుకుపోయాయి. కాబట్టి వెంటనే నిధులు వెచ్చించి కొనాలి. వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి గారికి చెప్పాము. ముఖ్యమంత్రి గారు ఎక్స్‌పర్టు కమిటీ వేశారు. కమిటీలో రోశయ్య గారికి చెప్పాము, పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. మీరు వెంటనే రూ. 300 కోట్లు ఇస్తే అక్కడున్న నిల్వలు అంటే, కోఆపరేటివ్ సెక్టారు గాని, నాన్ కోఆపరేటివ్ సెక్టారులో గాని ఉన్న వాటికి బాగా ఉంటుంది కమిటీకి చెప్పాము అధ్యక్షా. అయితే ఒక్క పైసా కూడా ప్రభుత్వం నుంచి రాలేదు. వారు చెప్పారు, తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన జీవో కేన్సిల్ చేశారు. లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ద్వారా సాధ్యం కాదని ద్వారా చెప్పారు. అందువల్ల మీ గవర్నమెంటు ద్వారా ఇన్సూరెన్సు కార్పొరేషన్ ద్వారా నోడల్ ఏజెన్సీ తెచ్చి, పెన్షన్సు ఇచ్చే ప్రతిపాదన మంత్రి గారి వద్ద ఉందా? ఇప్పుడు ముఖ్యంగా పేరుకుపోయిన నిల్వలను వెంటనే కొనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా.

( తెలుగుదేశం, సిపిఐఎం, సిపిఐ పార్టీలకు చెందిన సభ్యులు లేచి తమకు అవకాశం ఇవ్వాలని గట్టిగా అభ్యర్థించారు.)

( అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ : గతంలో జీవో జారీ చేశారు.

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం మినిస్టరు గారూ. మంత్రి గారు జవాబు చెబుతున్నారు. వారిని చెప్పనివ్వాలి కదా. మీరు అడిగిన దానికి వారు జవాబు చెప్పాలి కదా?

ప్రతి ప్రశ్నకూ మీరందరూ మాట్లాడతామని అంటే ఎట్లా? This is not proper. మీరు కూర్చోండి. I am sorry. I cannot allow this.

శ్రీ డి. శ్రీనివాస్ : దానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని 40 వేల మంది వీవర్సుకు రూ.90 లక్షల 60 వేలు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత లైఫ్ ఇన్సూరెన్సు కార్పోరేషన్ ఏవైతే ప్రతిపాదనలు పెట్టారో అవి అంగీకారం కాకుండా పోయాయి. తర్వాత ఇన్సూరెన్సు డెవలప్‌మెంట్ అథారిటీ వారు ఎల్ఐసి వారిని నోడల్ ఏజెన్సీగా టేకప్ చేయడానికి ఒప్పుకోలేదు. ఆ తర్వాత ప్రభుత్వం మారింది.

(అంతరాయం)

ఆ తర్వాత ఓల్డ్ ఏజ్ పెన్షన్సు కింద రూ.75 ఇవ్వడం జరిగింది. ఇటీవల మా బడ్జెటులో గౌరవ ముఖ్యమంత్రి గారు 50 వేల మందికి ఓల్డ్ ఏజ్ పెన్షను రూ.100 చొప్పున ఇవ్వడానికి నిర్ణయించడం జరిగింది.

(ఇంటరప్షన్)

శ్రీ నోముల నర్సింహయ్య:– ఇంపార్టెంట్ క్వశ్చన్ సర్, అవవకాశం ఇవ్వండి.

ఉ 11 . 20

మిస్టర్ స్పీకర్ ః ఇంపార్టెంట్ అంటే మీరు మాట్లాడడం ఇంపార్టెంటా, లేక సమస్య పరిష్కారం ఇంపార్టెంటా ? మినిస్టరుగారు జవాబు చెబుతున్నారు . పూర్తి అయిన తరువాత ఇంకా ఏమన్నా ప్రశ్నలు ఉంటే అడగాలి గానీ మినిస్టరుగారు మాట్లాడకుండా మేమే మాట్లాడతాము అంటే ఎట్లా సార్ ? నర్సింహయ్యగారూ, అక్కడివైపు ప్రశ్నకు అవకాశం ఇచ్చాను కాబట్టి మాకు కూడా ఇవ్వండి అంటే నేను ఒపీనియన్ తీసుకోవడంలేదు . బడ్జెటులో ఎవరన్నా సభ్యులు అడిగితే సప్లిమెంటరీకి అవకాశం ఇస్తాను . ప్రత్యేకంగా ఒక ప్రశ్నకు మాట్లాడుతాము అంటే ఏమిటి ? ప్రతిసారి నేను ఇవ్వలేను . ఏదో ఒక సమయంలో ఇస్తాము . ఈ పద్ధతి కరక్టు కాదు . మంత్రిగారి సమాధానం పూర్తి కానివ్వండి . వారి జవాబు మధ్యలో వున్నారు మినిస్టరుగారు జవాబు చెబుతున్న సమయంలో మనం డిస్టర్బ్ చేస్తే ఎట్లా ? వారి రిప్లయి అయిన తరువాత, వారు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి పడకపోతే అప్పుడు చెప్పండి . జవాబు పూర్తి కాలేదు . నేను మాట్లాడుతాను అంటే ఎట్లా సార్ ? ఈ ఒక్కటి మాత్రమే కాదు . ప్రతి ఒక్కటి ఇంపార్టెంటే . దయచేసి కూర్చోండి .

శ్రీ డి శ్రీనివాస్ ః అధ్యక్షా, 1994 లో జివో ఎంఎస్ నెం . 37 ద్వారా 40 వేల మంది వీవర్స్‌కు పెన్షన్లు వచ్చేవిధంగా దీనికి ప్రతినెల రు 2 కంట్రిబ్యూషన్‌గా సంవత్సరానికి రు . 24లుగా రు . 2 . 4 లక్షలతో పిడి ఎకౌంట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేవిధంగా ఎల్ ఐ సి వారిని అప్రోచ్ అయ్యాము . వారు పెట్టిన కండిషన్స్‌కు నోడల్ ఏజెన్సీ ఈ స్కీం ఇంప్లిమెంటేషన్ చేయడానికి రెగ్యులేటరీ అథారిటీ ఒప్పుకోలేదు . ఎల్ ఐ సి పెట్టిన కండిషన్స్ వీవర్స్ ఉపయోగంగా లేవు . 58 సంవత్సరాల లిమిట్ పెట్టి మ్యాక్సిమం 10 సంవత్సరాలుగా పెట్టారు . ప్రతి ఒక్కరు రు 3 వేలు డిపాజిట్ చేయాలని కూడా పెట్టారు . మొత్తం దీనితో ప్రభుత్వం రు 265 కోట్లు డిపాజిట్ చేయవలసిన పరిస్థితి వచ్చింది . ఇటువంటి పరిస్థితిలో అప్పుడు ఉన్న ప్రభుత్వం జివో విజయభాస్కర రెడ్డిగారి టైంలో తీసినా ఇంప్లిమెంటేషన్ సమయానికి గవర్నమెంట్ మారింది . దానితో 30 వేల మందికి ఓల్డ్ ఏజ్ పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు . అటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఈ వీవర్స్ అవస్థలు చూచి ముఖ్యమంత్రిగారు మళ్లీ ఎల్ ఐ సి వారిని నెగోషియేట్ చేసి ఏదోరకంగా ఇన్సూరెన్స్ పంపాలని ఆదేశాలు ఇచ్చి అదనంగా 50 వేల ఓల్డ్ ఏజ్ పెన్షన్లు ఇవ్వడం ఈ సంవత్సరం జరిగింది . The Government has all the sympathies towards the weavers on their problems. As far as pension scheme is concerned, the Government is very much in contact with the Life Insurance Corporation. దానిద్వారా పకడ్‌బందీగా చేసే కార్యక్రమంలో ఉంటూ, అదనంగా 50 వేల ఓల్డ్ ఏజ్ పెన్షన్లు ఇచ్చాము . ఇది కాకుండా ఉమా మాధవరెడ్డిగారు మరియు రంగనాయకులు గారు ప్రశ్న వేశారు . They are not relevant to the specific question. Let them come in a different form, so that I will be able to answer.

## ఇండ్ల కోసం గిరిజనులకు ఎండుగడ్డి, తాటాకుల సరఫరా

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.110-బి (2729 పై )

సర్వశ్రీ జి దేముడు, చాడ వెంకట రెడ్డి, పి. వెంకట రెడ్డి (మునుగోడు), పి . వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రాష్ట్రంలోని అన్ని ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులు వారి ఇండ్ల కప్పులపై ఉపయోగించుకోవడానికి గడ్డి లేదా తాటాకులు పొందలేక పోవుతున్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి ఎస్ రెడ్యానాయక్)ః**

అ)	అవునండీ . కొండమీది ప్రాంతాలు, అసాధ్య ప్రాంతాలలో ఇండ్లనిర్మాణం కోసం పైకప్పు సామగ్రి సమస్య ఉంది .
ఆ)	వివిధ గృహనిర్మాణ పథకాల క్రింద దశలవారీగా ఇండ్లను సమకూర్చడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది .

శ్రీ జి దేముడు : అధ్యక్షా, ఈ ప్రశ్న గత బడ్జెట్ సమావేశాలలో కూడా లేవనెత్తడం జరిగింది . ఏజెన్సీ ఏరియాలలో ఒక్కొక్క జిల్లాకు ఒక సమస్య ఉంది . శ్రీకాకుళం జిల్లాలో రేకులైతే . ఈ సమస్య మా జిల్లాకు సంబంధించి, మారుమూల ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు ఇండ్లు వేసుకోడానికి తాటాకులు కావాలి . కానీ తాడిచెట్లు అక్కడ వుండవు . ఒకప్పుడు గడ్డి ఉండేది . మీరు ఇందిరమ్మ పరిపాలన తెస్తామని అంటున్నారు . ఇందిరాగాంధీగారు ఉన్నపుడు గడ్డి దొరికేది కాబట్టి పూరిళ్లకు ఇచ్చారు . . ఇప్పుడు అంతరించిపోయింది . తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు ఏదో కొంతమేరకు చేయగలిగారు . మారుమూల ప్రాంతాలలో చాలామంది గడ్డి దొరకక, కమ్మ దొరకక ఇండ్లు ఏదో ఆకులతో కప్పుకుని ఉన్నారు . సమస్య ఎట్లా ఉందంటే మా జిల్లా గురించి జిల్లా మంత్రిగారికి తెలుసు . మారుమూల ప్రాంతం . విపరీతమైన సమస్యలు . 12 . 13 సంవత్సరాల మొగపిల్లలు, ఆడపిల్లలు తుపాకులు పట్టుకుని అడవుల్లోకి పోతున్నారు . ఏదన్నా సంఘటన జరిగిందంటే అది విశాఖ ఏజెన్సీలో, అదీ నా నియోజకవర్గంలో జరుగుతుంది . స్పెషల్‌కోటా క్రింద ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని ఆర్థికమంత్రి రోశయ్యగారు మాట ఇచ్చారు . ముఖ్యమంత్రిగారికి కూడా వినతిపత్రం ఇచ్చివున్నాము . నా నియోజకవర్గం మొత్తం సగం ఏజెన్సీ, సగం మైదానప్రాంతం మైదానప్రాంతంలో బిసి, ఒసి, ఎస్‌టి, ఎస్‌సిలు ఉన్నారు, ఏజెన్సీలో మొత్తం ఎస్‌టిలే వున్నారు . ముఖ్యమంత్రిగారిని తమద్వారా కోరేది స్పెషల్ కోటా క్రింద భారీ ఎత్తున పెంకులు ఇస్తేగానీ ఈ సమస్య పరిష్కారం కాదు . మే నెలలో మాకు అకాల వర్షాలు వస్తాయి . రోడ్ పాయింట్‌కు 20, 30 కిలోమీటర్ల దూరంలో వున్నారు . చాలా దీనావస్థలో వున్నారు . ఈ సమస్య పరిష్కారం కావాలంటే ముఖ్య మంత్రిగారు భారీ ఎత్తున ఏజెన్సీ ప్రాంతాలకు పెంకులు ఇస్తేనేగానీ మా సమస్య పరిష్కారం కాదని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను .

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు . గిరిజన ప్రాంతాలలో ప్రత్యేకించి ఇండ్లు విశాలమైన అటవీ ప్రాంతాలలో ఉంటాయి . రాష్ట్రంలో 18 నియోజకవర్గాలు ఉంటే, ఒక్కొక్క నియోజకవర్గంలోనూ వందల గ్రామాలు ఉన్నాయి . ప్రస్తుతం ఎంఎల్‌ఏ కోటా రు 500 ఇస్తున్నారు . మీద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను . పక్కా ఇండ్లకు సంబంధించి ఎంఎల్‌ఏకు ఇచ్చే కోటాకు అదనంగా 1000 గానీ 1500 గానీ ఇస్తారా లేదా ? వారికి ఇస్తున్న యూనిట్ కాస్ట్ రు . 25 వేలు ఇస్తున్నారు . ఇది వారికి ఏ మూలకు చాలదు . వారు కూలి నాలి చేసుకునే వారు . అందువలన గిరిజన ప్రాంతాలలో పక్కా ఇండ్లు కట్టుకునే గిరిజనులకు ప్రస్తుతం ఇస్తున్నదానికి అదనంగా రు. 10 వేలు ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ ఎ. గోవిందనాయక్ : స్పీకర్ సర్, ముఖ్యమంత్రిగారే స్వయంగా గిరిజన శాఖను చూస్తున్నారు . వారు మా బాధను గుర్తిస్తారని ఎంతో ఆశ ఉంది . రాజీవ్ పల్లెబాటలో ఆదిలాబాద్ వచ్చినపుడు అతి కష్టంగా జీవిస్తున్న పిటిలను, కొలాన్స్‌ను గుర్తించి నూటికి నూరుపాళ్లు ఆదిలాబాద్ జిల్లాలో వున్న కాలొన్స్‌కు పూర్తి సబ్సిడీతో ఐ ఏ వై క్రింద అందరికీ ఒకేసారి హౌసింగ్ స్కీము కల్పించడం జరిగింది . అదేవిధంగా కొండప్రాంతాలలో పైన ఉన్న వారికి పశువులకే గడ్డి లేదు, ఇండ్లు కట్టుకోడానికి అసలే లేదు . మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో కొండప్రాంతాలపైన ఉన్న హ్యామ్లెట్స్ ఎన్ని ? వారికి పర్మినెంట్ ఇండ్లు కట్టుకునే అవకాశం లేదు, కనీసం సెమి పర్మినెంట్ ఇండ్లు కట్టుకునే అవకాశం కొలాన్స్, కొండరెడ్డి, చెంచు లకు ఇచ్చి వారిని ఆదుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ పి. వీరయ్య (ములుగు): అధ్యక్షా, గిరిజన గ్రామాలు ఎక్కువగా గడ్డి ఇండ్లతోనే ఉంటాయి . ఇప్పుడు గడ్డి దొరకని పరిస్థితి ఉంది . కనుక మనం ఇచ్చే పక్కా ఇండ్లకు వారు రు . 25000 వేలు పెట్టాలంటే పేద గిరిజనుల దగ్గర ఉండవు . కాబట్టి నేను తమద్వారా కోరేది గిరిజన ప్రాంతాలలో ఉన్న గిరిజనులందరికీ పెంకులు సప్లయి చేసి పూర్తిగా సహకరించాలని కోరుతున్నాను .

ఉ.11.30

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు) : అధ్యక్షా, ఐ.ఎ.వై. యూనిట్ కాస్ట్ గత బడ్జెట్ సమావేశాలలో రు.22,500 వుండేది. దానిని ఇప్పుడు రు.25000 లకు పెంచారు. అయితే గత బడ్జెట్ సమావేశాలలో ఎస్.పి.హెచ్ . యూనిట్ కాస్ట్ రు.7500 వుంటే ఇప్పుడు కూడా అదే మొత్తం కంటిన్యూ అవుతోంది. దానిని పెంచి రు.10,00 చేయాలని కోరుతున్నాను. విశాఖపట్నం జిల్లా ఏజన్సీ ప్రాంతంలో సుమారుగా లక్ష కుటుంబాలకు పెంకులు సరఫరా చేయాలి. ఇళ్ల పై కప్పులకు వేసుకునే గడ్డి మొత్తం అంతరించిపోయింది. ప్రస్తుతం ఇచ్చే ఇళ్లు, శాసన సభ్యుని కోటాలో 500, ఇన్‌ఛార్జ్ మినిస్టర్ కోటాలో 500 కలిపి మొత్తం 1000 ఇస్తే, పై కప్పులు వేసుకునే అవసరం వున్న కుటుంబాలు మనకు లక్ష వున్నాయి. ఈ 5 సంవత్సరాలలో 1000 చొప్పున ఎన్ని కుటుంబాలకు ఇస్తారు ?

అందుకని ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష కుటుంబాలకు పెంకులు సరఫరా చేసి పేద గిరిజన కుటుంబాలను ఆదుకుంటారా ? అట్లాగే ఎస్.పి.ఆర్. యూనిట్ కాస్ట్‌ను రు.7500 నుంచి రు.10000 వరకూ పెంచుతారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ కె.మోహనరావు (పాతపట్నం): అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట ట్రైబల్ నోటిఫైడ్ ఏరియా. మిరియాపుట్, పాతపట్నం, భామిని, కొత్తూరు మండలాలలో సుమారు 25000 మంది గిరిజనులు చాలా ఎత్తైన కొండ ప్రదేశంలో వుంటున్నారు. అక్కడేమైనా ఇళ్లు మంజూరు చేసినపుడు సిమెంట్, ఇసుక, నీరు వంటివి పైకి తీసుకెళ్లాలంటే చాలా కష్టసాధ్యమైన విషయం కాబట్టి అటువంటి ప్రదేశాలలో నివసిస్తున్న వారికి దిగువ ప్రాంతాలలో ప్రభుత్వం స్థలాలను ఇచ్చి, ఐ.ఎ.వై. క్రింద ఇళ్లను నిర్మించి ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏమైనా వుందా ? ఆ విధంగా చేస్తేనే గిరిజనులకు సరియైన న్యాయం జరుగుతుంది. ఎందుకంటే మెటీరియల్ కొండ మీదకు వెళ్లడం కష్టం కాబట్టి ఈ ప్రతిపాదనను అంగీకరించి, గృహనిర్మాణానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా అని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో కాని, రహదారి సౌకర్యాలు లేని ప్రాంతాలలో కాని, కొండ ప్రాంతాలలో కాని, ఆదివాసీలైన పి.టి.జి. గ్రూప్‌ల వారు నివసించే ప్రాంతాలలో కాని ఇండ్ల పై కప్పులు వేసుకునేందుకు తాటాకులు కాని, గడ్డి కాని దొరకని పరిస్థితులలో చాలా ఇబ్బందిగా వుందనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకనే నా సమాధానంలో 'అవును' అని చెప్పడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం వచ్చే 5, 6 ఏళ్లలో అందరికీ ఇళ్ల ఇవ్వాలనే ఆలోచనతో వున్నది.

మా దగ్గర వున్న సమాచారం ప్రకారం గిరిజన ప్రాంతాలలో నిర్మించవలసిన గృహాల సంఖ్య 5.53 లక్షలు. ఇప్పటికే ప్రభుత్వం సుమారు 2.50 లక్షల ఇళ్లను వివిధ పథకాల క్రింద కట్టించడం జరిగింది. ఇంకా 3.12 లక్షల గృహాలు నిర్మించాలని మా దగ్గర వున్న సమాచారం. దీనిని దృష్టిలో పెట్టుకునే ఈ ఆర్థిక సంవత్సరంలో, ఏజన్సీ ప్రాంతంలో ప్రత్యేకంగా గిరిజనులకు ఇళ్లు కట్టించేందుకు ఎస్.పి.ఆర్. పథకం క్రింద యూనిట్ కాస్ట్ రు.7500 చొప్పున 20000 ఇళ్లు కేటాయించడం జరిగింది. ఇవి పూర్తిగా ట్రైబల్ ఏరియాలలో కట్టే గృహాలు.

ఇవి కాకుండా గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణం పథకం క్రింద యూనిట్ కాస్ట్ రు.22,500 తో 15000 ఇళ్లు ఇవ్వడం జరిగింది. ఈ ఇళ్లు కూడా ఏజన్సీ ప్రాంతంలో నిర్మించేవే. ఇది కాకుండా ఐ.ఎ.వై. క్రింద ఏజన్సీ ప్రాంతంలో సుమారు 5 నుంచి 6,000 వరకూ ఇళ్లు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా 40000 పైన ఇళ్లు 2004-05 సంవత్సరంలో ఏజన్సీ ఏరియాలో కట్టాలని నిర్ణయించడం జరిగింది. నియోజక వర్గానికి 1000 ఇళ్లని ఇంతకు ముందు గౌరవ సభ్యులు అన్నారు. ఆర్.పి.హెచ్. క్రింద శాసన సభ్యుని కోటాలో 500 ఇళ్లు, ఇన్‌ఛార్జ్ మినిస్టర్ కోటాలో 500 ఇళ్లు కలిపి మొత్తం 1000 ఇళ్లు ఇస్తున్నాము. మొత్తం 40,000 ఇళ్లు ఈ 14 నియోజక వర్గాలలో – ఐ.ఎ.వై. క్రింద కాని, ఆర్.పి.హెచ్. క్రింద కాని, ఎస్.పి.ఆర్. క్రింద కాని ఇస్తున్నవి చూసుకుంటే, యావరేజ్‌న ప్రతి శాసన సభ్యునికీ సుమారు 3000 చొప్పున వస్తున్నాయి. ఇది కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు గిరిజనులకు త్వరగా, ఎక్కువగా ఇళ్లను ఇవ్వాలనే ఆలోచనతో వున్నారు. ఆ విధంగా స్టేట్ రిజర్వ్ కోటా నుంచి కాని, రాజీవ్ పల్లె బాటలో వివిధ ప్రదేశాలకు వెళ్లినపుడు కాని ఇవ్వడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు, పెద్దలు గోవింద నాయక్ గారు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదిలాబాదు జిల్లాకు వెళ్లినపుడు పి.టి.జి.లకు, అర్హులైన గిరిజనుకందరికీ ఐ.ఎ.వై. క్రింద ఇళ్లను ఇవ్వాలని చెప్పారంటే ఈ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ వుందని గౌరవ సభ్యులే ఒప్పుకుంటున్నారు. సుమారు 5200 గృహాలను ఎస్.పి.ఆర్.క్రింద, యాస్‌బెస్టాస్ రేకులతో నిర్మించడానికి, మామూలుగా ఇచ్చే గృహాలు కాకుండా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది. ఈ విధంగా ప్రకటించిన గృహాలు 40,000 కాకుండా ఇంకా అదనంగా వున్నాయి.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం, ఇందిర ప్రభ అన్నారు. అది వాస్తవం. ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో వుండే ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రధాన మంత్రిగా వున్నపుడు ఏ కార్యక్రమాలను తీసుకున్నారో, ఆ విధంగానే పూర్తిగా అమలు చేయాలని కృత నిశ్చయంతో వుంది. మొన్ననే ముఖ్యమంత్రి గారు చెప్పారు, వచ్చే 5, 6 సంవత్సరాల లోపు ఈ రాష్ట్రంలో వున్న గిరిజనులందరికీ 3 లక్షల ఇళ్లు కట్టించి ఇవ్వడానికి సిద్ధంగా వుందని చెప్పారు. ఏజన్సీ ప్రాంతంలో వుండే గిరిజనులు పక్కా గృహాల కంటే ఎక్కువగా ఎస్.పి.ఆర్. ఇళ్లే అడుగుతున్నారు. ఎందుకంటే ఎత్తయిన ప్రాంతాలలో పక్కా గృహాలు కట్టుకోవడం కష్టం కాబట్టి పెంకులు, రేకులతో కట్టుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతున్నారు. మొన్న నేను ఆదిలాబాదు జిల్లాకు వెళ్లినపుడు అదే అడిగారు.

గత సంవత్సరం 2003-04లో ఎస్.పి.ఆర్. పథకం క్రింద 10,000 ఇళ్లు ఇస్తే, ప్రస్తుత సంవత్సరంలో 20,000 ఇళ్లు ఇచ్చాము. అందువల్ల ప్రభుత్వానికి రు.7500 పథకం క్రింద ఎక్కువగా ఇళ్లను ఇచ్చే ఆలోచన వుంది. గౌరవ సభ్యులు దానిని రు.10000 లకు పెంచే అవకాశం వుందా అని అడిగారు, దానిని పరిశీలిస్తాము.

శ్రీ జి.దేముడు : అధ్యక్షా, మంత్రిగారు చాలా చదివేసారు, విన్నాము. నేను స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. పెంకులు సెపరేట్. మీరు శాసన సభ్యుడికి 500 ఇళ్లు ఇస్తున్నారు, అది సరిపోవడం లేదు, మా ప్రాంతంలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పాను. ముఖ్యమంత్రిగారు ఎక్కడో ఏజన్సీలో ఇచ్చారు, మంత్రిగారు ఆదిలాబాదులో ఇచ్చారని అంటున్నారు. మా ఏజన్సీలో ఇస్తామని ముఖ్యమంత్రి గారిని ప్రకటించమనండి. ఏజన్సీలో మామూలు కోటా క్రింద కాకుండా, స్పెషల్ కోటా క్రింద పెంకులు ఇవ్వమని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : అధ్యక్షా, ఆర్.పి.హెచ్. క్రింద కాని, ఎస్.పి.ఆర్. క్రింద కాని, ఐ.ఎ.వై. క్రింద కాని, మామూలుగా ప్రతి నియోజక వర్గానికీ ఇస్తూనే వుంటారు. అది కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆయా జిల్లాలకు వెళ్లినపుడు ప్రత్యేకంగా దేముడు గారు అడిగినట్లుగా స్పెషల్ కోటా క్రింద ఇస్తున్నారు. అందువల్ల వారికి ముఖ్యమంత్రి గారు వచ్చినపుడు ఇచ్చే అవకాశం

వుంది. మీకు ఓపిక వుంటే, గౌరవ ముఖ్యమంత్రి గారిని రాజీవ్ పల్లెబాటకు పిలిపించుకోండి, నాకేమీ అభ్యంతరం లేదు, వారు కూడా రావడానికి సిద్ధంగా వున్నారు.

ఉ.**11.40**

MR. SPEAKER : All papers deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

A copy of the amendment to Tirumala Tirupathi Devasthanams Employees Service Rules issued in GO Ms. No.764, Revenue (Endts.III) Department, dated 28-9-2004, as required under Section 153 (2) of Andhra Pradesh Charitable and Hindu Regligious Institutions and Endowments Act, 1987.

## ప్రభుత్వ బిల్లు

## 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA (MINISTER FOR COMMERCIAL TAXES): Sir, with your permission, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax Bill, 2005."

MR. SPEAKER : Motion moved. The question is :

" that leave be granted to Introduce the Andhra Pradesh Value Added Tax Bill, 2005."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER : Now, Statement to be made by the Hon'ble Minister for Legislative Affairs.

## వివరణ

## విద్యుత్‌పై ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి గారి వివరణ

శ్రీ కె. రోశయ్యః రాష్ట్రంలో ఆ సమయంలో నెలకొని ఉన్న అనావృష్టి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బకాయిల వసూళ్లను పెండింగ్‌లో ఉంచి, 2003 నవంబరు నుండి క్రమబద్ధమైన పి.పి. ఛార్జీల చెల్లింపుకు లోబడి, రాష్ట్రంలోని ఎస్.సి., ఎస్.టి కాలనీలు , గిరిజన శివారు ప్రాంతాలలో డిస్‌కనెక్షన్ చేసిన గృహ వినియోగ సర్వీసులన్నింటిని వెంటనే రీ-కనెక్ట్ చేయవలసిందిగా 7.11.2003వ తేదీగల నెంః 220/పి.ఆర్.2 (1)/2003-2, లేఖ ద్వారా ఏ.పి. ట్రాన్స్‌కోను ఆదేశించింది.

2. విద్యుత్ ఛార్జీల నిమిత్తం సర్‌ఛార్జీతో కలుపుకుని మొత్తం బకాయిలను చెల్లింపు చేయడంలో ఇబ్బందిని తెలియపరుస్తూ, ఎస్.సి/ఎస్.టి కాలనీలు, గిరిజన జనావాసాల గృహ వినియోగదారుల నుండి ప్రభుత్వానికి ఈఅనేక విజ్ఞాపనలు అందాయి. అంతేకాకుండా, అధిక సంఖ్యలో సర్వీసులను డిస్‌కనెక్ట్ చేస్తుండటం మరింత అసౌకర్యంగా ఉన్నదని కూడా వారు తెలియపరచారు. సర్‌చార్జ్‌తో కలుపుకొని మొత్తం బకాయిలను రద్దు పరచవలసిందిగాను, వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించవలసిందిగాను వారు విజ్ఞప్తి చేశారు.

3. ఎస్.సి/ఎస్.టి వినియోగదారులు పి.పి. ఛార్జీల నిమిత్తం రూ.180.15 కోట్ల మొత్తాన్ని, సర్‌ఛార్జి నిమిత్తం రూ.22.13 కోట్ల మొత్తాన్ని చెల్లించవలసి ఉంది. ఎస్.సి/ఎస్.టి కాలనీలు , గిరిజన జనావాసాలకు చెందిన 17,67,867 మంది వినియోగదారులు 2004 డిసెంబరు 31 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం రూ.202.04 కోట్లకు చేరుకుంది.కంపెనీవారీగా వివరాలను దిగువ ఇవ్వడం జరిగింది.

| కంపెనీ | మొత్తం (రు.కోట్లలో) |
|---|---|
| ఇ.పి.డి.పి.ఎల్ | 2.57 |
| ఎస్.పి.డి.పి.ఎల్ | 18.18 |
| ఎ.పి.డి.పి.ఎల్ | 154.15 |
| ఎస్.ఎ.డి.పి.ఎల్ | 27.74 |
| మొత్తం | 202.64 |

4. జాగ్రత్తగా పరిశీలించిన మీదట, ఎస్.సి/ఎస్.టి కాలనీలు, గిరిజన జనవాసాలకు సంబంధించి 2004 డిసెంబరు నాటికి చెల్లించవలసి ఉండిని బకాయిలపై సర్‌ఛార్జ్‌ను రద్దుపరచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా, వినియోగదారులపై భారాన్ని తొలగించడానికి పి.పి.ఛార్జీలను 24 నెలసరి వాయిదాలలో చెల్లింపు చేయడానికి అనుమతిని ఇవ్వాలని కూడా నిర్ణయించడమైనది.

5. తత్సమానమైన రెవెన్యూ నష్టానికి పరిహారంగా డిసెంబరు, 2004 నాటికి చెల్లించవలసి ఉండిన బకాయిలపై సర్‌ఛార్జ్ మొత్తాన్ని ఏ.పి.ట్రాన్స్‌కో/డిస్కమ్‌లకు తిరిగి చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్రమబద్ధంగా వాయిదాలతో బకాయిలను చెల్లించడానికి లోబడి, బకాయిలపై సర్‌ఛార్జ్ రద్దు వర్తింపు అవుతుంది. డిస్కమ్‌లు, బకాయిల వసూళ్ల ఆధారంగా క్లెయిములను చేయాలి. అంతేకాకుండా, బకాయిల నిమిత్తం వాయిదా మొత్తంతోపాటు, 2005 జనవరి నుండి జారీ చేస్తున్న బిల్లులను వినియోగదారులు క్రమబద్ధంగా చెల్లించాలని కూడా నిర్ణయించడమైనది.

6. ఎస్.సి/ఎస్.టి కాలనీలు, గిరిజన జనావాసాలలో డిస్‌కనెక్షన్ చేసిన అన్ని గృహ వినియోగ సర్వీసులను రికనెక్ట్ చేసేందుకు ఉత్తర్వులను జారీ చేయాలని కూడా నిర్ణయించడమైనది. తక్షణమే అవసరమైన తదుపరి చర్యలను తీసుకోవలసిందిగా ఏ.పి.ట్రాన్స్‌కోను ఆదేశించాలి.

MR. SPEAKER : Now, Tea-Break for 10 minutes.

**( The House then adjourned for Tea-Break at 11.47 AM for ten minutes)**

( టీ విరామం అనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.05 గంటలకు ప్రారంభమైనది )
( శ్రీ డి. శ్రీధర్‌బాబు అధ్యక్ష స్థానంలో వున్నారు )

## సభా కార్యక్రమము

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, మంత్రిగారు స్టేట్‌మెంట్ యివ్వగానే సభను వాయిదా వేశారు. మాకు క్లారిఫికేషన్స్‌కు అవకాశం కావాలి.

ఛైర్మన్: మంత్రిగారు జనరల్ పర్పస్ కమిటీ మీటింగ్‌లో వున్నారు. ఒక అరగంటలో ఆ కార్యక్రమం పూర్తి చేసుకొని వస్తారు.ఆలోపల యంయస్‌పి పైన చర్చ కొనసాగిద్దాము. వారు వచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు .

శ్రీ కె. అచ్చన్నాయుడు: మంత్రిగారు అబ్‌రప్ట్‌గా వెళ్లిపోయారు. వారిని వెంటనేరమ్మనండి.

ఛైర్మన్: నేను వారికి కన్వే చేస్తాను. అంతలో యంయస్‌పి పైన డిస్కషన్ మొదలుపెడదాము. మంత్రిగారు కమిటీలో వారి అభిప్రాయం చెప్పి వస్తారు. యంయస్‌పి పైన డిస్కషన్ కూడా యింపార్టెంటే కనుక అది మొదలుపెడదాము.

శ్రీ పి. కేశవ్: మాకు అది కూడా ముఖ్యమే. మంత్రిగారు వచ్చి వెంటనే క్లారిఫికేషన్స్‌కు రిప్లయ్ యివ్వాలి.

ఛైర్మన్: మంత్రిగారు జనరల్ పర్పస్ కమిటీ మీటింగ్‌లో వున్నారు. తప్పకుండా మంత్రిగారు యిక్కడికి వస్తారు. అప్పుడు క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ పి. కేశవ్: ఆ పోర్ట్‌ఫోలియో సియం గారి దగ్గర వుంది. సియం గారిని రిప్లయ్ యివ్వమనండి అధ్యక్షా.

చైర్మన్: మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చారు. మంత్రిగారే క్లారిఫికేషన్స్‌కు రిప్లయ్ యిస్తారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మంత్రిగారు అతికీలకమైన అంశం పైన స్టేట్‌మెంట్ యిచ్చారు. అదే సమయంలో మేము క్లారిఫికేషన్స్ అడగడం కోసం లేచాము. అంతలో టీ బ్రేక్ యిచ్చారు. ఇది చాలా యింపార్టెంట్ యిస్యూ. మేము బిఎసిలో ఈ సబ్జెక్ట్‌పైన డిస్కషన్ జరగాలని రిక్వెస్ట్ చేశాము. రూల్ 304 క్రింద కాని, షార్ట్ డిస్కషన్ గాని జరగాలని అన్నాము. ఇంతలో స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇచ్చిన స్టేట్‌మెంట్ టోటల్‌గా మోసం చేసే విధంగా వుంది. ఎరియర్స్‌కు సంబంధించి గతంలో మేము యిచ్చిన జీవో ప్రకారం చేయాలనేది మా వుద్దేశం . అది చేయలేదు. సర్ ఛార్జ్ తీసివేసి మిగతావి 24 యిన్‌స్టాల్‌మెంట్స్ యిచ్చినట్లు చెప్పారు. దీనిపై క్లారిఫికేషన్స్ అడగదలచుకున్నాము. ఆ శాఖకు మంత్రి లేరు. ముఖ్యమంత్రిగారే చూస్తున్నారు. వారు హౌస్‌లో వున్నారు కాబట్టి మేము కొన్ని క్లారిఫికేషన్స్ అడుగుతాము. దానిపైన వారు రియాక్ట్ అయితే సరిపోతుంది. ఇంతలో మినిస్టర్ గారిని రమ్మనండి. ఐదు, పది నిముషాలు మీరు సమయం యిస్తే అడుగుతాము. ఆతరువాత నెక్స్ట్ సబ్జెక్ట్‌కు పోవచ్చు .

మ. 12.10

శ్రీ ఎన్ . రఘు వీరా రెడ్డి : సార్, ఏదైనా ప్రభుత్వం అసెంబ్లీలో స్టేట్‌మెంట్ ఇస్తే దాని మీద మళ్లీ క్లారిఫికేషన్స్ గానీ , చర్చ గానీ ఉండకూడదు అని బిఎసి లో మాట్లాడటం జరిగింది. ఇక్కడ నిన్న కూడా ఒక ముఖ్యమైనటువంటి స్టేట్‌మెంట్ హోం మినిస్టరు గారు చేశారు. దాని మిద క్లారిఫికేషన్స్ గానీ, ఇంకోటిగానీ లేవు. నేను చెప్పేది ఏమంటే మీరు ఒక మాట చెప్పారు. మంత్రి గారు రోశయ్య ఇంపార్టెంట్ మీటింగ్‌లో ఉన్నారు. వారు వచ్చిన తర్వాత మాట్లాడదాం. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఎమ్ఎస్‌పి మీద నిన్ననే చాలా మంచి సూచనలు వచ్చాయి. చాలా మంది మాట్లాడారు. ఇంకో ఇద్దరు ముగ్గురు మాట్లాడవలసిన వారు ఉన్నారు. మా అప్పీల్ ఏమిటంటే చాలా ముఖ్యమైన సబ్జెక్ట్ కాబట్టి , దానిని టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్: మంత్రి గారు తిరిగి ఇప్పుడు రావడం జరుగుతుంది. వారు వచ్చిన తర్వాత మీరు అడిగే క్లారిఫికేషన్స్‌కు కూడా సమాధానం చెప్పిద్దామని ప్రభుత్వం నుంచి అంగీకారం ఉన్నప్పుడు మీరు కూడా సహకరించాలి. Let us carry on with MSP. Hon'ble Minister will come within half-an-hour.

( తెలుగు దేశం పార్టీ తరఫున సభ్యులు అభ్యంతరాన్ని తెలిపారు. )

ఛైర్మన్ : ఇప్పుడే మీరు ప్రశ్నలు వేస్తారు. వెంటనే సమాధానం కావాలంటారు. గౌరవ మంత్రి గారు చాలా ఇంపార్టెంట్ మీటింగ్‌లో ఉన్నారు. విషయం చాలా ముఖ్యమైంది అన్న ప్రస్తావన తెచ్చారు, వారు వచ్చిన తర్వాత క్లారిఫికేషన్స్ ఉంటే తప్పకుండా వారి నుంచి సమాధానం రాబడదాం .

( అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : దయచేసి ప్రతి సభ్యుడూ కూడా కోపరేట్ చేయాలని అడుగుతున్నాను. స్టేట్‌మెంట్ సిఎమ్ పేరుతో ఉన్నా the subject is allotted to Roshaiah garu. రోశయ్య గారు చూస్తున్నారు. ఇప్పటికే 12.10 గంటల సమయం అయిపోయింది. ఒకటిన్నర గంటల కల్లా ఎమ్ఎస్‌పి పూర్తి చేయాలి. చాలా ముఖ్యమైన విషయం . కాబట్టి దాని గురించి మాట్లాడేలోపు వారు వస్తారు. మీరు పర్మిషన్ ఇస్తే ఆ క్లారిఫికేషన్స్ ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. దయచేసి ఎమ్ఎస్‌పి లో , ప్రతి సబ్జెక్టునూ మధ్యలో పెట్టి మళ్లీ డైవర్ట్ కావడం కరెక్టు కాదు. ఎమ్ఎస్‌పి గురించి ఈ రోజు మాట్లాడుదాం . ఏదైనా స్టేట్‌మెంట్ ఇవ్వడం అనేది It is a right of the Government. ఎవరి పర్మిషన్ అవసరం లేదు. ప్రభుత్వానికి స్టేట్‌మెంట్ చేసే హక్కు ఉంది. దయచేసి ఎమ్ఎస్‌పి మీద చర్చ చేయాలని కోరుతున్నాను.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ గారూ ఎం.ఎస్.పి. సబ్జెక్ట్ చాలా ముఖ్యమైనది మాకు తెలుసు. ఎమ్ఎస్పి మీద టిడిపి తరఫున షార్ట్ నోటీస్ డిస్కషన్ ఇక్కడ జరుగుతూనే ఉంది. మధ్యలో మంత్రి గారు వచ్చి స్టేట్మెంట్ చదివారు. సరే it is the right of the Government అనేది రఘు వీరా రెడ్డి గారు చెప్పారు. దానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇప్పుడు మాకు ఇది ఎలా కనిపిస్తున్నదంటే ఎమ్ఎస్పికి సమాధానం చెప్పలేని పరిస్థితిలో మధ్యలో ఇంకేదో సబ్జెక్టు తీసుకు వచ్చి డీవియేట్ చేయాలనే విధంగా చేశారనేటువంటి అనుమానం ఉంది. స్టేట్మెంట్ గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారి పేరు మీద ఇక్కడ సభలో పంచడం జరిగింది. వారు సభలో ఉన్నారు. దయచేసి మాకున్న అనుమానాలు చిన్నచిన్న క్లారిఫికేషన్స్ . వాటికి ఎక్కువ సమయం కూడా కాదు. కాబట్టి వారు సమాధానం చెబితే బాగుంటుంది. రఘు వీరా రెడ్డి గారు ఇటు ప్రక్కన ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి గారు ఇటు ప్రక్కన ఉన్నప్పుడు వారు ఈ విధంగా ఏదైనా స్టేట్మెంట్ వస్తే మూడు గంటలు చర్చించిన సందర్భాలున్నాయి . కనీసం మేము క్లారిఫికేషన్స్ అడిగేందుకు కూడా అవకాశం ఇవ్వము అనడం మంచిది కాదు. ప్రజాస్వామ్యంలో అటువంటి సిగ్నల్స్ బయటకు పంపద్దు. దయచేసి స్పీకర్ గారూ మీరు కరెక్టు డెసిషన్ తీసుకోండి. మాకు ఉన్నటువంటి అనుమానాలు చాలా చిన్నచిన్నవి . ఎందుకంటే ఎమ్ఎస్పి తర్వాత మళ్లీ ఎప్పుడో మాకు అవకాశం ఇస్తే మేము క్లారిఫికేషన్ అడిగితే అది ఇర్రెలెవెంట్గా ఉంటుంది. ఎలా, ఏ విధంగా రెయిజ్ చేస్తున్నారంటారు. కాబట్టి స్టేట్మెంట్ ఇచ్చిన వెంటనే క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది. సభా సాంప్రదాయం ప్రకారం పోతుంది కాబట్టి అడుగు తున్నాం . దయచేసి మాకు క్లారిఫికేషన్స్ అడిగేందుకు పర్మిషన్ ఇవ్వండి.

డా. వైఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, కొన్ని పద్ధతుల ప్రకారం ఇక్కడ సభ నడవాలి. Government with the permission of the Speaker has given a statement on a particular issue which the Government wanted to bring it to the notice of the House. ఆ విధంగా స్టేట్మెంట్ ఇచ్చారు. గవర్నమెంట్ ఇచ్చిన స్టేట్మెంట్కు as per the rules క్లారిఫికేషన్స్ ఇంకోటి అడగడానికి వీలు లేదు. మేము స్టేట్మెంట్ ఇచ్చాం . వారికి కావాలంటే they have got so many avenues in front of them by way of 304 గా, కాలింగ్ ఎటెన్షన్ గానీ, షార్ట్ నోటీసు గానీ ఇంకోటి గానీ రమ్మనమండి మాకు అభ్యంతరం లేదు. ఇప్పుడు స్టేట్మెంట్ పేరుతో ఈ చర్చను ప్రక్కదారి పట్టించి, స్టేట్మెంట్ పైన క్లారిఫికేషన్స్ కావాలి, ఇంకోటి కావాలి అన్నది పద్ధతి కాదు I request you to follow the procedure and see that they did not insist on any clarifications right now. If they want any clarification, they are very well within their right to come in a proper form. We will definitely reply. ఇదేదో ఎమ్ఎస్పికి సమాధానం చెప్పలేక ప్రభుత్వం సూమోటోగా స్టేట్మెంట్ ఇచ్చినట్లు సభను తప్పుదోవ పట్టించడం మంచిది కాదు. రూల్స్ ప్రకారం ఈ సభను జరిపించండి.

ఛైర్మన్ : ఎమ్ఎస్పి చర్చ కొనసాగిద్దాం . Kindly co-operate. It is also an important issue.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ గారూ ఫస్టాఫ్ ఆల్ ఇది ఇంపార్టెంట్ ఇష్యూ. అందువల్ల మేము అడ్జర్న్మెంట్ మోషన్ ఇచ్చాం . అయినప్పటికీ కూడా దీని పైన చాలా డిబేట్ అయింది. మీరు అసలు దీనికి జిఓ ఇవ్వాలి. క్యాబినెట్ డెసిషన్ లేదన్నట్లుగా మాట్లాడారు. ఆ రోజు మా చంద్ర బాబు నాయుడు గారు క్లియర్గా చెప్పారు. మీరు చూడండి. రోశయ్యగారు మీరు చూడండి, చూసి చెప్పండి . క్యాబినెట్ డెసిషన్ ఉంది అన్నారు. మేము చూసి చెప్పమని అన్నాం. మీరు చూసి తెలియ చేస్తామన్నారు. మీరు చూసి ఉంటారని మేము అనుకున్నాం . ఆ తర్వాత వారు సడన్గా ఈ రోజు వారు స్టేట్మెంట్ ఇచ్చారు. రాజ శేఖర రెడ్డి గారు ఇప్పుడు మీరు ప్రాపర్ ఫాం లో రండి అంటున్నారు. వారు ముఖ్యమంత్రి గారు. ఆ విధంగా ఇంకెవరైనా ఈ విధంగా మాట్లాడితే ఫర్వాలేదు. ఇలా మాట్లాడటం సరికాదు. ఇక్కడ ఉన్నప్పుడు ఎన్ని సందర్భాలలో

స్టేట్‌మెంట్ మీద డిబేట్ జరగాలని వారడగలేదు? ఎన్ని సందర్భాలలో క్లారిఫికేషన్స్ అడగలేదు. ఆ విషయం చెప్పమనండి. ఆ విధంగా రెండు మూడు గంటలు జరిగాయి. ఇది చాలా ముఖ్యమైనది, ప్రాముఖ్యత కలిగిన అంశంగా మేము మొదటి నుంచి ప్రస్తావిస్తూనే ఉన్నాం . కనుక దానికి ఇప్పుడు ఒక్క స్టేట్‌మెంట్ మాత్రమే ఇచ్చి, ఇక మీరు దీనిని గురించి అడగడానికి వీలు లేదు, ప్రాపర్ ఫాంలో రండి అంటే .... ఇప్పుడు ఈ హౌస్‌లో ఏవి ప్రాపర్‌గా తెస్తున్నారు? ఎమ్ఎస్‌పి పైన నిన్న జవాబు వస్తుందని అనుకున్నాం . నిన్న క్లోజ్ చేయాలని అనుకున్నాం . నిన్న మధ్యాహ్నం 1.30 కి క్లోజ్ చేశారు. మేము స్పీకర్ గారి వద్దకు వెళ్లి రిక్వెస్ట్ చేశాం. వారు క్వశ్చనవర్ అయిన తర్వాత 11.00 గంటల తర్వాత ఇస్తామని అన్నారు.

ఇప్పుడు మధ్యాహ్నం 12.00 గంటలు అయింది. ఇప్పుడు వచ్చాం . అసెంబ్లీ రీ అసెంబ్లీ అయింది. మీరు ఇది చేయవద్దు అంటే ఇదెలా సాధ్యమా? లేకపోతే ఇప్పుడు ఈ స్టేట్‌మెంట్ ఎందుకు? ఏమి కొంపలు మునిగిపోయాయని పెట్టారు. సోమవారం ఇస్తే బాగుండేది. ఈ రోజు ఒక ఇంపార్టెంట్ ఇష్యూ నడుస్తున్నప్పుడు ఇదేదో ఇచ్చారు తప్ప మధ్యలో అబ్రప్ట్‌గా మీరు మళ్లీ ఇంకోటి తీసుకు రావాలి అనడం సభను తప్పు త్రోవ పట్టించడమే అవుతుంది. పచ్చి మోసం తప్ప దీనిలో క్లారిటీ ఉందా? ఈ స్టేట్‌మెంట్‌లో ఏముంది? మాఫీ చేసిన దాన్ని అమలు చేయమని చెప్పాం . మీరు సర్‌చార్జ్ లెక్క చేశారు. 24 ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇచ్చి వసూలు చేస్తామన్నారు. దీని మీద మీరు మాట్లాడటానికి వీలు లేదు. ఇంకో ఫాం లో రండి అంటున్నారు. ఈ హౌస్‌లో వస్తున్నవన్నీ అలా వస్తున్నాయా? ఏదైనా సక్రమంగా డిబేట్ జరగడానికి మీరు సహకరించారా? మీరు అన్నింటినీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరోటి కాదు. దీని పైన మీరు ఆలోచించండి. There is no concerned Minister for this Portpolio. CM himself is a Minister for this.

ఛైర్మన్ : మంత్రి గారు హౌస్‌లో మీటింగ్‌లో ఉన్నారు. అరగంటలో మీటింగ్ పూర్తి అవుతుంది. Let us go on Minimum Support Price.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సిఎమ్ ఇచ్చిన స్టేట్‌మెంట్ కు ఇక్కడ సభలో వాళ్ల తరఫున మాట్లాడే వారు లేరా? జవాబు చెప్పే వారు రోశయ్య గారు తప్ప వేరే ఎవరూ చెప్పరా? జవాబు చెప్పడానికి ఇబ్బంది ఏమిటి? రోశయ్యగారు లేక పోతే హౌస్ నడవదా?

( అంతరాయం )

మ.12.20

శ్రీ పి. కేశవ్ ః అధ్యక్షా, ఈ సభ రూల్స్ ప్రకారమే కాదు సాంప్రదాయాల ప్రకారం కూడా నడుస్తుంది. దయచేసి మీరు ఒకసారి రికార్డులు తెప్పించి చూడండి, మనం ఎటువంటి సాంప్రదాయాలను పాటించామో తెలుస్తుంది. గతంలో స్టేటుమెంట్ల మీద ఏవిధంగా చర్చించామే చూడండి. అటువైపున్న వాళ్లు ఏవిధమైన ప్రాక్టీసును అలవాటు చేశారో మీకు కూడా తెలుసు . మాకు ఈ స్టేటుమెంటు మీద క్లారిఫికేషన్స్ కావాలి. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వున్నారు కాబట్టి వారిస్తే సరిపోతుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః స్పీకర్ సార్, కాలికేస్తే మెడకేస్తున్నారు, మెడకేస్తే కాలికేస్తున్నారు. వీళ్లకు పచ్చ కామెర్లు వచ్చి ప్రపంచమంతా పచ్చగా కనబడితే, మిగతా వాళ్లకు కూడా అదే విధంగా కనబడాలా? ఇదేమిటో నాకు అర్థం కావడం లేదు. with all the low tone, సభ సవ్యంగా జరగాలని కోరుకుంటున్నాం, పన్నెండు రోజుల తర్వాత ఒక ముఖ్యమైన అంశం చర్చకు వచ్చింది. పదకొండు రోజుల పాటు సభాసమయం ఏవిధంగా పోయిందో, ఏ ఇష్యూస్ మీద వృధా అయిందో ప్రపంచమంతా చూస్తున్నారు. ఈరోజు ఎంఎస్‌పి మీద చర్చకు అవకాశం వచ్చింది. నిన్న 1.30 గంటలకు క్లోజ్ చేశాం, ఉదయం 8.30 గంటలకు సభ మొదలై మధ్యాహ్నం 1.30 గంటలకు ముగుస్తుందని తెలియదా? తెలియకుండా ఎందుకు మాట్లాడుతారు? అబ్‌నార్మల్ సిట్యుయేషన్‌లో ఒక గంట ఎక్సీడ్ అయితే కావచ్చు . 1.30 కు హౌస్ క్లోజ్ చేయాలనుకున్నాం, ఈరోజు ఎంఎస్‌పి మీద ఇద్దరు, ముగ్గురు మాట్లాడవలసిన వారున్నారు. రోశయ్యగారు ఇచ్చిన స్టేటుమెంటు మీద షార్ట్ నోటీసు క్రింద మళ్లీ ప్రస్తావన

తీసుకరావడానికి రేపు మీకు అవకాశం వుంది, లేదా 304 క్రింద , కాలింగ్ అటెన్షన్ క్రింద కూడా తీసుకరావచ్చు . ఒక సబ్జెక్ట్ మీద గతంలో మా 304 వాళ్లకు ఇస్తామని చెబితే లేదన్నారు, అప్పుడే మేమే ఇచ్చాం . ఇప్పటికే 20 నిముషాల సమయాన్ని వృధా చేశారు వాళ్లు . లేని ఇష్యూను ఇష్యూ చేయడానికి ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదు. మిమ్మల్ని సూటిగా ఒక విషయం అడుగుతున్నాను, అసలు మీకు ఎంఎస్‌పి మీద మాట్లాడే ఆసక్తి వుందా? లేదా? చెప్పండి. దయచేసి సహక రించండి, ఈరోజు ఎంఎస్‌పి మీద చర్చ కంప్లీట్ చేద్దాం . మీకు స్టేటుమెంటు మీద ప్రస్తావించడానికి రేపు అవకాశం వుంది. ఈరోజు రోశయ్యగారు లేకపోతే జరగదా? అని అంటే ఎలా? It is our joint responsibility. ఎవరు మాట్లాడాలో మీరు చెప్ప వలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రిగారు ఎవరెవరికి ఏయే పనులు ఇచ్చారో ఆ పనులు చేస్తారు, ఎవరి పని వారు చేస్తారు. మీ ప్రభుత్వ పాలనలో మంత్రులెవ్వరూ మాట్లాడే వారు కాదు. ముఖ్యమంత్రిగారొక్కరే హీరో గా వుండేవారు, మంత్రులందరూ జీరోలుగా వున్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రిగారు అందరి మీద సమానమైన బాధ్యతలు పెట్టారు . We know how to exercise our powers and discharge our duties. ఆరోజు మీకు చేతకాకపోయిందని ఈరోజు మాకు చెప్పవలసిన అవసరం లేదు. We have all the capabilities.ఈ సభా సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు. వాళ్లకు వేరే అవకాశాలున్నాయి, రేపు వాళ్లు ఏ రూపకంగానైనా రావచ్చు . దయచేసి ఎంఎస్‌పి మీద మాట్లాడాలని కోరుతున్నాను.

CHAIRMAN : Let us continue the discussion on MSP. I have made it very clear. I am still saying. Statement మీద చెప్పడానికి మంత్రిగారు లేరు, వచ్చిన తర్వాత ఏవైనా క్లారిఫికేషన్స్ వుంటే వాటికి సమాధానం చెబుతారు. ఎంఎస్‌పి మీద మీ సభ్యులు మాట్లాడవలసి వుంది, దయచేసి సహకరించండి. 1.30 కు హౌస్‌ను క్లోజ్ చేస్తున్నాం . ఇప్పటికే 25 నిముషాలు వృధా అయింది. మంత్రిగారు వచ్చిన తర్వాత స్టేటుమెంటు మీద క్లారిఫికేషన్స్ అడిగితే తప్పకుండా సమాధానం చెబుతారు. Your Member Narendra garu has to speak on MSP. Otherwise I will call other Member from Different Party. Regarding the Statement, , the Minister is not available right now, he has been delegated with another Job. He is the man to give reply to the clarifications on the Statement. You cannot except him to come and give reply. It is the discretion of the Chair as to whether the House to discuss on the Statement or not. Let us get into discussion on MSP. Already 25 minutes time has been elapsed.

SRI P. KESHAV : Sir, we want to assist the Chair. We want to suggest the Chair.

ఛైర్మన్ : మీరు ఇవ్వదలుచుకున్న సలహాలన్నీ దేవేందర్ గౌడ్‌గారు ఇచ్చారు, ఇప్పటికే చాలా సమయం వృధా అయింది, మీ సమయాన్ని కోల్పోతున్నారు. నరేంద్ర కుమార్‌గారు దయచేసి ఎంఎస్‌పి మీద మాట్లాడండి. మీ మెంబర్ మాట్లాడే సమయాన్ని కూడా మీరే తీసుకుంటే ఎలా? దయచేసి ఛైర్‌తో సహకరించండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): సార్, వారికి ఎంఎస్‌పి మీద మాట్లాడడానికి ఆసక్తి లేదు. మిర్చి,పత్తి, వరి, జొన్న, మొక్కజొన్న మొదలైన వ్యవసాయం పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడిపోతున్నారు. దాని మీద మాట్లాడకుండా వాళ్లు అనవసరమైన విషయాల మీద మాట్లాడుతూ విలువైన సభాసమయాన్ని వృధా చేస్తున్నారు సార్. ఇప్పటికే 25 నిముషాలు వేస్ట్ చేశారు . మీకు రైతులు కావాలా, ముఖ్యమంత్రి గారి సమాధానం కావాలా? ఎందుకు ఆవిధంగా పట్టుబడుతున్నారు?

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, మేము ఈ స్టేటుమెంటు మీద క్లారిఫికేషన్స్ అడుగుతాం, ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు కాబట్టి వారు చెప్పవచ్చు . మాకు ఒక నిముషం సమయం ఇవ్వండి సార్.

ఛైర్మన్ : మీ క్లారిఫికేషన్స్‌కు సమాధానం చెప్పడానికి మంత్రిగారు సభలో లేరు, వారు వచ్చిన తర్వాత స్టేటుమెంటు మీద మాట్లాడవచ్చు. దయచేసి ఎంఎస్‌పి మీద మీ మెంబర్ నరేంద్రకుమార్‌ను పూర్తి చేయమని చెప్పండి.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం) : అధ్యక్షా, మంత్రిగారు లేకపోయినా ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు, వారు సమాధానం ఇస్తారు.

ఛైర్మన్ : ఎంఎస్‌పి కి సంబంధించి మీ సభ్యులు మాట్లాడాలి, అలాగే ఇతర పార్టీలకు చెందిన మరో ఇద్దరు సభ్యులు మాట్లాడాలి, దానికి మంత్రిగారు సమాధానం ఇవ్వవలసి వుంది. మీకు ఒక నిముషం, అటు వైపు వారికి ఒక నిముషం ఇచ్చుకుంటూ పోతే లేట్ అవుతుంది, ఇప్పటికే 25 నిముషాలు వేస్ట్ అయింది. నరేంద్రకుమార్‌గారు మీరు మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, స్టేటుమెంట్లపై చర్చించిన సందర్భాలు చాలా వున్నాయి. మాట్లాడాలంటే హౌస్ ఆర్డర్‌లో వుండాలి కదా సార్. ప్రభుత్వపరంగా చర్చను సానుకూలంగా తీసుకెళ్లే పరిస్థితి వుండాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ ఇష్యూ మీద బిఏసి లో గాని, ఇదే హౌస్‌లో గాని చర్చించాం . ఇక్కడ ఎంఎస్‌పి మీద చర్చ జరుగుతున్నపుడు మధ్యలో ఈ స్టేటుమెంటు ఇచ్చారు. మీరేమో మంత్రిగారు వస్తారు, సమాధానం చెబుతారని అంటున్నారు.

(ఇదే సమయంలో ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ కె. రోశయ్య హౌస్‌లోకి వచ్చారు. )
మంత్రిగారు హౌస్‌లోకి వచ్చారు, వారు మేము అడిగే క్లారిఫికేషన్స్‌కు సమాధానం చెబితే చాలా సంతోషిస్తాం . దీని కోసమే వారు హౌస్‌లోకి వచ్చిన్నట్లున్నారు, నేను కూర్చుంటాను. అది కాకుంటే ఆల్టర్‌నేటివ్ సజెషన్స్ ఆలోచించాలి. ఒకరోజు ఏదైనా ఇష్యూను తీసుకుంటే దాన్ని అదే రోజు కంప్లీట్ చేస్తే బాగుంటుంది. మధ్యలో మరొక ఇష్యూను తీసుకొచ్చి లేనిపోని కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేయడం కరెక్ట్ కాదు. ఇది చాలా ముఖ్యమైన విషయం, దీనిపై మేము అడ్జోర్న్‌మెంటు మోషన్ మూవ్ చేశాం . చర్చ జరగాలని కోరుతున్నాం . ఎంఎస్‌పి మీద చర్చ ముగిసిన తర్వాత స్టేటుమెంట్ ఇద్దామనే ఆలోచన ప్రభుత్వానికి వుండాలి. అలాకాకుండా ఒక ఇష్యూ వుండగానే మరొక ఇష్యూ తీసుకొచ్చి పెడితే కన్‌ఫ్యూజన్ చోటుచేసుకుంటుంది. మళ్లీ కావాలనే మామీద తిరిగి దాడి చేస్తున్నారు. రోశయ్యగారు పెద్దలు, ఏదైనా ఇష్యూ మీద స్టేటుమెంటు ఇచ్చేముందు పూర్వాపరాలు పరిశీలించి, ఆలోచించి చేస్తే బాగుంటుంది. అలాగాకుండా ఒక ఇష్యూ జరుగుతుంటే ఇంకొక ఇష్యూ పెట్టడం మంచిది కాదని నా అభిప్రాయం . మనం ఏమనకుంటున్నామో ప్రజలంతా వాచ్ చేస్తున్నారు.
మ.12.30

ఒకసారి ఆలోచించండి, మీ రఘువీరారెడ్డి ఏమి మాట్లాడారో ఒకసారి చూడండి. నేను చెబుతున్నాను ఎస్.సి., ఎస్.టిలకు సంబంధించిన విషయం , అందులో కూడా వాళ్లు కరువుతో 4,5 సంవత్సరాల నుంచి కష్టపడుతున్నారు. అతి ముఖ్యమైన సమస్య ఇది. మనం స్టార్ట్ వుట్ చేయవలసిన అవసరం వున్నది. ఆ దృష్టితో నేను అడుగుతున్నాను. దయచేసి మేము కొన్ని క్లారిఫికేషన్సు అడుగుతాము. మీరు చెప్పండి, నెక్స్‌ట్ సబ్జెక్టుకు పోదాము లేకపోతే ఆల్టర్‌నేటివ్ మేము గవర్నమెంటుకు వదిలిపెడుతున్నాము. మేము రీజనబుల్‌గా వుంటాము, ఇప్పుడు కాదు అంటే రేపు క్వొశ్చన్ అవర్ తరువాత దీనికి క్లారిఫికేషన్స్ ఇవ్వమనండి. ఈ రోజు మనందరం కలసి గిట్టుబాటు ధరలు పూర్తి చేద్దాము. మళ్లీ 1.30 పెట్టుకొని మేము వెళ్లిపోతాము అంటే, మీరు ఇష్యూ కూడా చర్చించకుండా చేయడం కరెక్టు కాదు. అవసరం అయితే మాతరఫున ఒక మెంబరు మాట్లాడతారు, గవర్నమెంటును సమాధానం చెప్పమనండి, దాని పైన మాట్లాడుతాము. ముఖ్యమంత్రిగారు నాన్ సీరియస్‌గా ఉన్నారు. ఇవిఅన్నీ

ప్రజలకు చాలా ముఖ్యమైన సమస్యలు, గవర్నమెంటు అనుకుంటున్నారు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు దాటివేస్తూ తప్పించుకుందామనుకుంటున్నది. అది కరెక్టు కాదు. కొన్ని సమస్యలకు పరిష్కారం ఈ అసెంబ్లీ వేదిక కావాలి దయచేసి ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చైర్మన్: మీ సజెషన్ ప్రకారంగా we will just finish Minimum Support Price.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నాన్ సీరియస్‌గా ఉన్నారని ఫీలు అవుతున్నారు. అలాకాదు. వాళ్లు చాలా సీరియస్‌గా ఉంటూ మోస్టు ఆఫ్‌ద టైమ్ హౌస్‌లోనే వుంటూ మీరు మాట్లాడినా, మేము మాట్లాడినా అన్నీ వింటున్నారు. ఒక వేళ మీరు మాట్లాతావుంటే సీరియస్‌గా చూడడం అంటే మీ మాటలు ఇష్టం లేనట్టుగా ఉంటుంది. అందువల్ల మామూలుగా స్మైల్ చేస్తే దానికి కూడా తప్పేనా, వద్దు, వారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు. మీ అనుభవంలో ఆలోచించండి, నిబంధనావళి ప్రకారం గవర్నమెంటు ఏదైనా స్టేట్‌మెంటు చేయాలంటే స్పీకర్‌గారికి నోటీస్ ఇచ్చి వారి అనుమతితో స్టేట్‌మెంటు చేసే సాంప్రదాయం వున్నది. దయచేసి మీరు ఆరోపణ చేయబోయే ముందు వెరిఫై చేసుకోండి. నేను ఎప్పుడు నోటీస్ ఇచ్చాను నాకు ఎప్పుడు అవకాశం ఇచ్చారు? నేను వారి అనుమతి ప్రకారం స్టేట్‌మెంటు చేయగలను కాని నా అంతట నేను లేచి నేను ఇంతకు ముందు నోటీస్ ఇచ్చాను నా నోటీసు ఏమైనది నేను స్టేట్‌మెంటు చేయాలి, నేను వెళ్లిపోతానని అడగడం న్యాయం కాదు కదా? స్టేట్‌మెంటుకి అనుమతి ఇచ్చారు చేశాను ఒకటి. నార్మల్ రూల్సు ప్రకారం స్టేట్‌మెంటు మీద డిస్‌కషన్ ఉండదు. అయినప్పటికి కూడా మీరు ఏదో ఫార్మల్ తీసుకొనిరండి.ఈ సమస్య అప్రధానమైనది కాని దీని మీద సభలో ఆసక్తి లేదని కాని మీకు ఆసక్తి లేదని కాని ఎవరు అనుకోవడం లేదు, మేము కోరేది ఒక్కటే అండీ. ఒక నిబంధనావళి ప్రకారం నడుపుకుందాము. మేము రూల్సుకి విరుద్ధంగా పొమ్మనమని చెప్పడం లేదు. బిఎసిలో కూర్చొని మీరు పంపించిన మీరు వచ్చిన ఏ నిర్ణయం అయితే బిఎసిలో చేస్తున్నామో ఆ నిర్ణయానికి కట్టుబడి ఇక్కడ నడపుకుందాము. ఆ నిర్ణయాన్ని గాలికి వదిలిపెట్టేసి వ్యవహారాలు నడిపితే ఎట్లా సభ నడుస్తుంది? ఇది ఎవ్వరికీ గౌరవ ప్రదం కాదు. ప్రజా సమస్యలు గురించి చర్చించుకుందాము. ఏదో నడుపుకొని వెళ్లిపోదాము, అని అపోహ వచ్చేటట్లుగా మాట్లాడుతున్నారు. ఇది సరైనటువంటి ఆరోపణ కాదు. మీరు గుర్తు తెచ్చుకోండి, ఆలోచించుకోండి, డే వన్ నుంచి చెబుతున్నాను గవర్నర్‌గారి ప్రసంగం అయి ఎడ్జర్న్ అయిన తరువాత మనం బిఎసిలో కూర్చొనప్పుడు మొదటి రోజు దగ్గర నుంచి కూడా మీరే సాక్ష్యం, దయచేసి మీరు ఆలోచించండి, ఏ ప్రజాసమస్య ను చర్చించమంటే, దానికి మేము తయారుగా ఉన్నాము. పరిటాల రవీంద్ర హత్య గురించి మనం చర్చించాలి, లా అండ్ ఆర్డర్ గురించి చర్చించాలి రెండు కలపి చర్చిస్తామా ఆలోచించండి, రైతాంగానికి మద్దతు ధర రావడంలేదు దాని గురించి చర్చించాలి, కరవుకాటకాల గురించి చర్చించాలి, ఉచిత విద్యుత్ గురించి చర్చించాలి, ఎక్సైజ్ పాలసీ గురించి చర్చించాలి అని ప్రభుత్వం వైపు నుంచి నేను చెప్పానా లేదా? నేను సత్యదూరమైన మాట చెబుతున్నాను అంటే మీరు చెప్పండి సత్యదూరమైన మాట చెబుతున్నానని, నేను మాట్లాడను. కాని మనం కూర్చొని మాట్లాడుకుందాము అనుకుంటూ వున్నాములోపల కాని నిర్ణయాలు జరగకుండా ఉండవచ్చు తరువాత ఎట్లా జరిగిపోతున్నాయి. దానికి కూడా నిందమోపేదానికి తయారుగాలేను. అయిపోయిందేదో అయిపోయింది, ఉన్నటువంటి కొద్ది రోజులైనా మనం ఒక పద్ధతి ప్రకారం సభను నడుపుకోవాలి. కొంచెము ప్రశాంతంగా అటు ఇటు మనందరం కూడా వుంటే ఎన్నో సమస్యలను మాట్లాడుకోవచ్చు. మనం క్వొశ్చన్ అవర్ మామూలుగా అయితే ఒక గంటలో పూర్తి చేసుకోవాలి నిబంధనావళి మనందరికి తెలిసిందే. కాని మీరు కాని నేను కాని మరొకరి ఆసక్తితో కానీ ఎక్కువ సమయం నడుస్తూవుంది. దీనికి ఎవర్ని బాధ్యులను చేద్దాము? అందరం కూడా బాధ్యత తీసుకోవాలి. అందువల్ల రెగ్యులేట్ చేసుకొని ప్రజాసమస్యని ఏ పూట చర్చిద్దాము అంటే ఆ పూట చర్చిద్దాము. చర్చకు మేము వెనుకాడలేదు, చర్చ నుంచి తప్పించుకోవాలని లేదు. బాధ్యతగా వ్యవహరించే దానికి తయారుగా వున్నాము. మంచి జరిగితే మంచి, చెడు జరిగితే ఇది చెడు మీరు చెబితే విని సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేస్తాము తప్ప ఈ చెడును ఇలాగనే కొనసాగిస్తాము, దీనిని మార్చుకోము అనే మూర్ఖత్వంతో వ్యవహరించేటటువంటి పరిస్థితి లేదు. మంచి సలహాలు ఏదైనావస్తే మెరుగైన సూచనలు వస్తే తప్పకుండా స్వీకరిస్తాము. దానికి

అభ్యంతరంలేదు. నేను కోరేది ఒకటే బిజినెస్ రెగ్యులేట్ చేసుకుందాము. మామూలుగా మనం ఉదయం 8.30 లకు మీట్ అవుతున్నాము. నిబంధ నావళి ఒకసారి చూడండి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు ఉన్నది. చాలా మంది సభ్యులు రెండు గంటలు కాగానే మేము పెద్ద వాళ్లమని, మధ్యాహ్న భోజనానికి వెళ్లాలి అని చెపుతూ వాళ్లు వుంటారు. ఉదయం 9 గంటల ఉన్న దానిని 8.30 మార్చుకొని అరగంట ముందుగా అంటే 1.30 ఎడ్జర్న్ చేస్తున్నాము. ఇది కొత్తగా మేము వచ్చిన వెంటనే పెట్టిన సాంప్రదాయం కాదు కదా? చాలా కాలంగా అమలులో వున్నది. మీరు ఎప్పుడైన బిఎసిలోకూర్చొన్నప్పుడు సీరియస్‌గా డిస్కస్ చేద్దాము. టైమింగ్సు ఇలా కాదు ఇంకా కన్వీనియంట్‌గా ఉండాలి అని డిస్కస్ చేసుకొంటే నల్గురు అభిప్రాయాల ప్రకారంగా నిర్ణయం చేసుకుని సభ నడుపుకోవచ్చు. అది కాకుండా 1.30కి వెళ్లిపోతున్నారు అంటే 1.30కి వెళ్లక.................................

(అంతరాయం)

దయాకరరావుగారు నిన్నటివరకు మీ గురించి ఏమి ఇంప్రషన్‌లో ఉన్నాను అంటే ఊరికే ఇట్లా అరుస్తుంటాడు అనుకున్నా. నిన్న ఆయన ఉపన్యాసం విని చాలా ప్రభావితుడ్ని అయ్యా. మంచి లెజిస్లేటర్‌గా ఫైన్ అయ్యే అవకాశం ఉన్నా, అవకాశాన్ని పాడుచేసుకొని ఎందుకు కేకలు పెడతావు? నిన్న చూసి అనుకున్నాను చాలా మాట్లాడుతున్నాడు ఇంత బాగా మాట్లాడతావని నేను అనుకోలేదు. సిన్సియారిటితో చెబుతున్నాను. కాని దుర దృష్టం ఏమంటే టాలెంట్ వుండి అవగాహన వుండి , కేకలు వేయడం ఏమవుతుంది అంటే దయాకరరావు అంటే వట్టి కేకల మనిషి, అని అనుకుంటారు ఎందుకు అది వద్దు, అట్లా వద్దు, నేను అపీల్ చేస్తున్నాను, లీడర్ ఆఫ్ ద అపోజిషన్ మిగిలిన మిత్రులు అందురు కూడా కూర్చొని రెగ్యులేటు చేసుకుందాము. నల్గురం కలసి ఎట్లా అంటే అట్లా ఏకపక్షంగా పోయేదానికి తయారుగా లేము. దీనిని ఇంతటితో ముగించి మీరు ఇంకో ఫార్మ్‌లో రండి, ఏ ఇష్యూ అయినా ఇది మినహాయింపు అనే ప్రశ్న లేదండి. Let us come in some form. Let us decide. We will discuss.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రోశయ్యగారు కొత్తగా రాజకీయాలకు వచ్చాడని నేను అనుకోవడం లేదు. చాలా అనుభవం వయస్సు వున్నది. మీ వయస్సు అనుభవం సమస్యలు పరిష్కారం కోసం ఉపయోగ పడాలి. నేను అడుగుతున్నాను,ఈ హౌస్‌లో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను. ఇదే హౌస్‌లో ఎన్నో స్టేట్‌మెంట్సు ఇచ్చాము. అన్ని స్టేట్‌మెంట్సు మీద డిస్కషన్ జరిగాయి క్లారిఫికేషన్ అడగలేదా? సాంప్రదాయం లేదా? కన్వెన్షన్సు ఉన్నాయా లేదా? ఆ కన్వెన్షన్సు మీరు తీసివేశారు, మీకు ఏమి వచ్చింది?

'(అంతరాయం)

స్పీకర్‌గారిని అడుగుతున్నాను, మీరు కాదు, ఎవరైనాసరే అవకాశం కాదండి,మీరు అర్ధం చేసుకోండి

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నిరాధారమైన ఆరోపణలు చేయడం కాదండి, మిమ్ములను రిక్వెస్టు చేశాను. నేను స్టేట్‌మెంటు చేస్తానని ఎప్పుడో స్పీకర్‌గారికి నోటీస్ ఇచ్చి, ఒకసారి మీరు వెరిఫై చేసుకోండి, వారు ఎప్పుడు టైమ్ ఇస్తే అప్పుడు చేయగల్గుతాను కాని........................................

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ప్రొసీజర్ గురించి వారు మాట్లాడుతున్నారు. మినిష్టర్ కాని ముఖ్యమంత్రికాని స్టేట్‌మెంటు ఇవ్వాలంటే మీకు నోటీసు ఇస్తారు, మీరు ఎలా చేస్తేనే స్టేటుమెంటు ఇస్తారు. స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత రూల్ ప్రకారం కాకుండా క్లారిఫికేషన్సుకి అన్ని సందర్భాలలో అవకాశాలు ఇచ్చారు. కన్వెన్షన్సు ఉన్నాయి,సాంప్రదాయాలు ఉన్నాయి, ఈ రోజు ఈ సాంప్రదాయం తీసివేశారు ఏమి వచ్చింది. మంత్రి మాట్లాడుతున్నారు 1.30లకు అంతా వెళ్లిపోవాలి చాలా మంది బాధపడుతున్నారు. ఇదే హౌస్‌లో సాయంత్రం వరకు ప్రతి రోజు కూడా సమస్య పరిష్కారం అయ్యేవరకు కూర్చొంటున్నాము.

మీరు కావాలని ఏమి చేస్తున్నారు సమస్య తీసుకోవడం అది 3,4 రోజులు కంటిన్యూచేయడం దీనివల్ల ఏమి అవుతుంది. అంటే సమస్య పరిష్కారం కావడంలేదు. ప్రజలలో కూడా అపార్థం వచ్చే అవకాశం వున్నది.
మ.12.40

పార్లమెంటులో సమస్య చర్చిస్తూ ఉంటే అబరప్ట్‌గా అడ్జర్న్ చేసిన సందర్భాలు ఎక్కడా లేవు. ఈ సమస్యను పరిష్కారం చేయాలి. సీరియస్‌గా డిస్కస్ చేయాలని ఆలోచన లేకుండా ఉంది. మేము పూర్తిగా సహకరిస్తాము. ప్రజా సమస్యలు డిస్కస్ చేయాలి. మీరు మాట్లాడే మాటలు చూస్తే మెంబర్సుకోసం మాట్లాడుతున్నారు. కాని రాష్ట్ర ప్రజానీకం పడే బాధల గురించి మాట్లాడడం లేదు. ఈ రోజు గిట్టుబాటు ధరలు కాని ఎస్‌సి, ఎస్‌టిల బకాయిలున్నాయి. వారి ఇళ్లకు కనెక్షన్సు లేకుండా బాధ పడుతున్నారు. కరువులో ఉన్నారు. వలసలు పోతున్నారు. సమస్యలు చాలా ఉన్నాయి. దయచేసి టైమ్ పెట్టవద్దు. ఈ వేదిక ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉపయోగపడాలి. మీ అనుభవాన్ని, వయస్సును ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించాలని కోరుతున్నాను. పంతాలు పట్టింపులు వద్దు. దయచేసి అన్ని సమస్యలను పరిష్కారం చేసుకుందాం .

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గవర్నమెంట్ కోపరేట్ చేయమని అడగక్కరలేదు. We are offering it. ఫస్టు రోజు నుండి ఒక పద్ధతి ప్రకారం ప్రోగ్రామ్ నిర్ణయించుకొని దానికి కట్టుబడి సభ నడుపుకుందామని పదే పదే చెబుతున్నాను.ఈ స్టేట్‌మెంట్ మీద డిస్కషన్ కావాలనుకుంటే మేము ప్రొహిబిట్ చేయడం లేదు. రమ్మని కోరుతున్నాను. ఏదో ఒక ఫార్మ్‌లో మీరు టైమ్ పెట్టండి, మీరు మాట్లాడండి.

(అంతరాయం)

చంద్రబాబుగారు మాట్లాడారు. మీ అందరి తరపున ఆయన మాట్లాడినట్టా కాదా? దయచేసి అర్థం చేసుకోండి. దాని మీద నేను మాట్లాడుతాను, నేను మాట్లాడుతాను అంటే ఎలా? ఈ వాద ప్రతివాదాలకే టైమ్ అయి పోతుంది. ఇప్పటికైనా దీనికి ఫుల్‌స్టాప్ పెడితే బాగుంటుంది. మీ వాళ్లకు చెప్పండి. మీరు రండి టైమ్ చెప్పండి. క్వశ్చన్ అవర్ ఎలా నడుపుదాము అనేది జిపిసి లో కూడా వచ్చింది. అది బిఏసిలో మాట్లాడుదామని మిత్రులు చెప్పారు. అది మంచిదని అనుకున్నాము. కూర్చుని మాట్లాడి టైమ్ ఫిక్స్ చేయండి. మీ హ్యాండ్ రైటింగ్‌తో వ్రాయండి. వాటికి భిన్నంగా పోతే మీరు చెప్పండి. దయచేసి మీరు కాని మేము కాని అనుకున్న నిర్ణయాలకు భిన్నంగా పోకుండా ఉంటే సభ సజావుగా నడుస్తుంది. సభా సమస్యల ప్రస్తావనకు ప్రభుత్వాన్ని కదిలించడానికి, తప్పు చేస్తే తప్పు అని నిర్థారించడానికి ఉంది. ఇప్పటికిప్పుడు ఆర్డర్సు చేయలేము. గవర్నమెంట్ ఫంక్షన్ చేయాలి గవర్నమెంట్ దృష్టికి ప్రజా సమస్యలు మీరు తీసుకురావాలి. ఇతరులు తీసుకురావాలి. పాలక పక్షం అయినంత మాత్రాన ప్రజా సమస్యలు ప్రస్తావన లేకుండా ఉండదు. సభలో సభ్యులు చర్చించిన తరువాత గవర్నమెంట్ యాక్ట్ చేయవలసి ఉంటుంది.

CHAIRMAN: Let us close this issue. మనకు సమయం లేదు దేవేందర్ గౌడ్‌గారు. ఎమ్ఎస్‌పి మీద డిస్కస్ చేసిన తరువాత when you come in some form, the Government has come forward to discuss. మీరు మాట్లాడిన తరువాత గవర్నమెంట్ నుండి మాట్లాడాలి. ఎమ్ఎస్‌పి పైన మాట్లాడాలని సభ్యులందరూ కోరుతున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, రోశయ్యగారు మాట్లాడుతూ మేము సభా సమయాన్ని వృధా చేస్తున్నామని ఎలా చెబుతున్నారో ఒకసారి ఆలోచించాలి. ఈ రోజు పెద్దలు రోశయ్యగారు రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి. ఈ సబ్జెక్ట్ బిఏసిలో డిస్కషన్ చేశాము. మేము నోటీసు కూడా ఇచ్చాము. ఎస్‌సి, ఎస్‌టిల కరంటు బకాయిలు మాఫీ గురించి మేము ప్రభుత్వంలో

ఉన్నప్పుడు ఒక జిఒ తెచ్చాము. దానిని అమలు చేయడం లేదు. మీరు బలవంతంగా వసూలు చేస్తున్నారని దాని గురించి 304 లో అయి నా షార్ట్ డిస్కషన్‌లో అయినా తీసుకోవాలని చెప్పాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు ఇదే రోశయ్యగారు లేచి వెరిఫై చేస్తామని క్యాబినెట్ డెసెషన్ ఉందా లేదా? జిఒ ఇవ్వాలని చెప్పాము. వెరిఫై చేసిన తరువాత మరల డిబేటు చేయడంలో ఏదో రకంగా చెబుతారని అనుకున్నాము. ఈ రోజు ఎమ్ఎస్‌పి పైన, మా సబ్జక్టు ఇది కావాలని కోరుకుంటున్నాము. దీనిపైన జవాబు చెప్పాలని ఆశిస్తున్నాము. నిన్న ఇస్తారని అనుకున్నాము. రాలేదు. ఈ రోజు ఇస్తారని అనుకున్నాము. ఇది ఇంపార్టెంట్ సబ్జక్ట్ . అపోజిషన్ పార్టీ తన యొక్క కోటాలో డిబేటు పెడుతుంది. ఆ విధంగా చెప్పిన తరువాత ఇది మధ్యలో తీసుకువచ్చి స్టేట్‌మెంట్ ఇచ్చి మరల మాట్లాడవద్దంటే ఎలా? ఇంకొక ఫార్మ్‌లో రమ్మంటే ఎప్పుడు వస్తాము? స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్ అడిగిన సందర్భాలు లేనే లేవంటే ఒప్పుకుంటాము. ఎన్నో సాంప్రదాయాలున్నాయి. ఏదో రకంగా ఇంకొక ఫార్మ్‌లో రావడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ రోజు మొత్తం పేద వర్గాలకు రైతు కూలీలకు రు.1200 కోట్లు మాఫీ చేశారు. అసలు రైతులు వాళ్లు. పొద్దంతా కష్టపడే రైతు కూలీల కోసం రు.180 కోట్లు రు.100లు లేక రు.200లు మాఫీ చేస్తే , దానిని వసూలు చేస్తామని పట్టుదలతో పోతున్నారు. దీని గురించి ఖచ్చితంగా డిబేటు పెట్టాలని క్లారిఫై చేయాలని కోరుతున్నాను. దయచేసి మేము రెండు క్లారిఫికేషన్సు అడుగుతున్నాము. దానిని క్లారిఫై చేయమని చెప్పండి. దీనితో అయిపోతుంది. తరువాత ఎమ్ఎస్‌పి తీసుకోమనండి.

శ్రీ కె. రోశయ్యఃదేవేందర్ గౌడ్‌గారు ఎమ్ఎస్‌పి గురించి చర్చ ప్రక్కకు పెట్టి దీని మీద క్లారిఫికేషన్సు ఇప్పుడు అడుగుతానంటే నాకు అభ్యంతరం లేదు. క్లారిఫై చేయడానికి తయారుగా ఉన్నాను. బాబుగారు మాట్లాడిన తరువాత స్టేట్‌మెంట్ ఎందుకు చేశారని అడుగుతున్నారు . అడగలేదూ. దేవేందర్ గౌడ్ గారు ఏమి అన్నారు? రోశయ్యగారు లేచి స్టేట్‌మెంట్ చేయడం ఏమిటి అంటే ఎలా? దయచేసి నేను చేసే రెక్వెస్టు ఒకటే. ఫె యిర్‌కు మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడం కాని ఆ అర్థ ం వచ్చేట్టు మాట్లాడడం నేను కాని మీరు చేయవద్దు. నేను స్పీకర్‌ని పర్మిషన్ కోరాను. నిబంధనావళికి అనుగుణంగా ఉన్న ఇన్‌హెరెంట్ రైట్‌ను పురస్కరించుకొని సభ్యులు ఇచ్చిన మాటను దృష్టిలో పెట్టుకొని స్టేట్‌మెంట్ చేస్తానని అన్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, స్టేట్‌మెంట్................

/అంతరాయం/

శ్రీ కె. రోశయ్యః దేవేందర్ గౌడ్‌గారు మీరు చాలా సీనియర్. నేను ఎప్పుడో వ్రాశాను చూడండి అంటే ఈ మాత్రం ఓపిక లేదు?

/అంతరాయం/

ఆయన మనస్సులో ఏమి ఉందో. ఆయన ఎప్పుడు ఇవ్వాలంటే అప్పుడు ఇస్తామా? ఏమో నాకు తెలియదు. నిన్న రోజంతా పవర్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను ఇక్కడ కూర్చో పెట్టి స్టేట్‌మెంట్ ఇవ్వాలని అనుకున్నాను. కాని అవకాశం రాలేదు. నేను వారి మీద ఆగ్రహించలేదు. మీరు అవకాశం ఇవ్వలేదని మిమ్ములను నిందించలేదు. స్పీకర్ గారిని నిందించే ప్రయత్నం చేయలేదు. స్పీకర్ గారిని అడిగిన తరువాత వారు అనుమతి ఇచ్చినప్పుడు చేశాను.

/అంతరాయం/

మీరు చెప్పిన తరువాత మీరు ఏ ఫార్మ్‌లో వచ్చినా అభ్యంతరం లేదు, డిసైడ్ చేయండని అన్నాను. ఇప్పుడు డెసెషన్ ఈజ్ విత్ యు. ఎమ్ఎస్‌పి మీద డిస్కషన్ కొనసాగిస్తే దీనిపైన మరోసారి తీసుకుంటాము. ఇటీజ్ ఫర్ యు. ఎమ్ఎస్‌పి వదలి పేద్దాము ఇది తీసుకోండి. అంటే ఏ హావ్ నో అబ్జక్షన్. మీకు ఎలా కావాలో చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇదంతా చూస్తుంటే ఎలా ఉందంటే మనం కాలయాపన చేస్తున్నట్టుగా ప్రజలందరూ అభిప్రాయపడుతూ, నిందిస్తున్నారు. నిన్న ఎమ్ఎస్‌పి మీద చర్చ జరుగుతుంది. నిన్న ఒక స్టేట్‌మెంట్ వచ్చింది. ఆ స్టేట్‌మెంట్ పత్రికలలో విడుదల చేసిన తరువాత హౌస్‌లో అప్పటికప్పుడు ఏమి ముంచుకుపోయింది? హౌస్ నడుస్తున్నప్పుడు సభలో చెప్పాలి కదా. ఎమ్ఎస్‌పి ప్రధానమైనది. రైతులు పత్తి, మిర్చికి సంబంధించి మార్కెట్‌లో దోపిడీకి గురౌతున్నారని, ఇంటర్‌వీన్ కావాలనే అంశాన్ని పక్కకు పెట్టి , ఈ రోజు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మిగిలిన వాళ్లు అందరూ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఎస్‌సి, ఎస్‌టిల పూర్తి మొత్తం బలవంతంగా రు.200 కోట్లు చూపించింది ఇవ్వలేదని టార్గెట్ పెడితే ఎఇలు, ఎడిలు తలమునకలై చచ్చిపోతున్నారు. మెమోలు వస్తున్నాయి. వాటి మీద రీకనెక్ట్ చేస్తాము రద్దు చేస్తామంటే ఎలా? వారు వారి ఇష్టం వచ్చినట్లు బిహేవ్ చేస్తున్నారు. మీరు చెప్పినట్లుగా వినడం లేదు.

CHAIRMAN: Tell me your suggestion. We have to carry the discussion on MSP or not.

శ్రీ నోముల నర్సింహయ్యఃఎమ్ఎస్‌పిని నిన్న చర్చిస్తుంటేనే సభ వాయిదా పడింది. మేము ఊహించలేదు. మేము ఇది చర్చించుదాము, అది చర్చించుదాము అని అనడం లేదు.
మ.12.50

మేము అనేది ఏమంటే విద్యుత్ విధానానికి సంబంధించి, కరువుకు సంబంధించి చర్చించమని చెప్పాము. వీటిని ఈరోజు చర్చిద్దామని చెప్పాము. ఎమ్.ఎస్.పి.ని ఈరోజు చర్చిద్దాము. కాని ఒకటిన్నరకే ముగిస్తామంటే మేము ఇప్పుడే వెళ్లిపోతాము. దయచేసి ముందు ఇది క్లారిఫై చేయండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, నిన్న ఎమ్.ఎస్.పి.పై చర్చ అర్ధాంతరంగానే ముగిసింది. ఈరోజు కూడా దానిమీదే చర్చిస్తున్నాము. ఒకరి తరువాత ఒకరు మాట్లాడతారు. దానిమీద సమాధానం రావాలి. అది కూడా రావటంలేదు. నిన్న ఒక స్టేట్‌మెంట్ ఇస్తే కనీసం దానిపైన మా వాయిస్ తీసుకోలేదు. కర్నూలు జిల్లాలో మావోయిస్టులు చంపిన దానిపై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అటువంటి స్టేట్‌మెంట్స్‌పై క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వాలి. ఈరోజు కూడా ఎస్.సి., ఎస్.టి. కాలనీలలోని విద్యుత్ సమస్యపై స్టేట్‌మెంట్ ఇచ్చారు. క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఉండాలి. ఈ అంశాన్ని చర్చించాలని మేము చాలాకాలంగా చెబుతున్నాము. ఎస్.సి., ఎస్.టి. కాలనీలలోని వారంతా కరెంట్‌లేక ఇబ్బందులుపడుతున్నారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చాము. దీనిపైన మాట్లాడాలని బి.ఎ.సి.లో కూడా చెప్పాము. ఇంకా అనేక ప్రజా సమస్యలు చర్చించాలని చెప్పాము. అయితే సమయం అంతా వృథా అవుతోంది. ఇటునుండి మాటలు, అటునుండి మాటలతోనే సమయం అంతా వృ థాగా పోతోంది. మధ్యలో ఉండేవారు మధ్యలోనే ఉండిపోతున్నారు. ఇప్పుడు సమయం వృథాకాకుండా ఉండటానికై నా సూచన ఏమంటే ఎస్.సి., ఎస్.టి. కాలనీలలోని విద్యుత్ సమస్యపై ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇచ్చి తరువాత ఎమ్.ఎస్.పి.పై ఒక అంశం పూర్తవుతుంది. దానిపైన మరలా ఏవైనా క్లారిఫికేషన్స్ ఉంటే అడుగుతారు. దీనికోసం అది, దానికోసం అది అనే వాయిదాలు కాకుండా స్టేట్‌మెంట్‌పై క్లారిఫికేషన్స్, అదేవిధంగా ఎమ్.ఎస్.పి.పై చర్చ ఈరోజు ముగిస్తే బాగుంటుంది. ఒకటిన్నర కాకుండానే క్లోజ్‌చేస్తే ఏదీ పూర్తికాకుండా రేపు కూడా ఇదే చర్చ జరిగితే ప్రజలు మనలను ఏమనుకుంటారో గుర్తిస్తే

మంచిది. రెండు రోజులుగా చర్చ జరగటం అన్యాయంగా ఉన్నది. ఈరోజు చర్చ ముగించేట్లు చూడాలని మీద్వారా తెలియచేస్తున్నాను.

ఛైర్మన్: బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకున్న ప్రకారం 1.30కి క్లోజ్ చేద్దామనే నిర్ణయానికి మీరందరూ, ఫ్లోర్‌లీడర్స్ అందరూ అంగీకరించారు. ఇప్పుడు నేను చెప్పేది ఒక్కటే.

డా. ఎన్. జనార్దనరెడ్డి (నాగర్‌కర్నూలు): మమ్మల్ని బయటకుతోలి నిర్ణయాలు తీసుకున్నారు.

ఛైర్మన్: బి.ఎ.సి.లో ఏదైతే నిర్ణయం తీసుకున్నామో దానిని ప్రశ్నిస్తామంటే ఖచ్చితంగా బి.ఎ.సి.లో మాట్లాడవలసిన అవసరం ఉన్నది. రెండవది క్లారిఫికేషన్స్ అవసరం అనే విషయానికొస్తే ఎమ్.ఎస్.పి. చాలా ముఖ్యమైనదని మీరు అంటున్నారు, గవర్నమెంట్ సైడ్‌నుండి కూడా అంటున్నారు. దానిని పూర్తిస్థాయిలో కంప్లీట్ చేసిన తరువాత if you come in a different form, then government is coming forward to answer to it. నేను చెప్పేది వినిపించుకోండి. సభను సజావుగా జరుపుకున్నట్లయితే ఎమ్.ఎస్.పి.ని కంప్లీట్‌చేసి ఉండేవారము. ఇప్పటిలోగా ఎమ్.ఎస్.పి. కంప్లీట్ అయి ఉన్నట్లయితే government also come forward to answer for this. Kindly cooperate. మనం ఇప్పుడు ఎమ్.ఎస్.పి.పై చర్చ కంప్లీట్‌చేసుకుంటే ఎంతవరకు వీలైతే అంతవరకు రైతులకు ఉపశమనం దొరికే వీలుంటుంది. దయచేసి సభ్యులందరూ కోఆపరేట్ చేయాలి. మరలా రేపటికి వాయిదా వేస్తే, ఇంతకుముందే గౌరవసభ్యులు వేరే విషయాలు చెప్పారు. నేను ఇప్పుడు నరేంద్రకుమార్‌గారిని ఎమ్.ఎస్.పి.పై షార్ట్ డిస్కషన్ కంటిన్యూచేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: తమరు చెప్పినట్లు ఎమ్.ఎస్.పి.పైన చర్చ జరపండి. దీనికి సంబంధించి రేపు చర్చ పెట్టండి. రేపటికి చర్చకు అవకాశం ఇవ్వమనండి. మరొక విషయం ఏమంటే, సభా సమయం వృథా అవుతోందని అంటున్నారు. “అంతా శ్రీవైష్ణవులే, అయితే రొయ్యలబుట్టి ఎందుకు మాయం అవుతుంది?“ సర్, రొయ్యల బుట్టిని ఎవరు మాయంచేస్తున్నారు? అందుకనే రేపైన చర్చ పెట్టమనండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: పాయిఓట్ ఆఫ్ సబ్‌మిషన్ సర్. నర్సింహయ్యగారు చెప్పినట్లు ఎమ్.ఎస్.పి.ని కంప్లీట్ చేసుకుందాం. మా తరపున ఒక్క మెంబరే మాట్లాడతారు. గవర్నమెంట్‌ను జవాబు చెప్పమని చెప్పండి. ఆల్‌రెడి డిబేట్ అయినది కాబట్టి గవర్నమెంట్‌ను సమాధానం చెప్పమని చెప్పండి. ఇది క్లోజ్ చేసుకుందాం. వారు అన్నట్లు రేపు మార్నింగ్ క్వశ్చన్ అవర్ కాగానే ఈ ఎస్.సి., ఎస్.టి. కాలనీలలో ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ మాఫీపైన షార్ట్ డిస్కషన్ ఒక్క హాఫ్ యాన్ అవర్ పెట్టండి. అట్లా అనుకుంటే దానిపైన మాకు అభ్యంతరం లేదు. ఈరోజు ఎమ్.ఎస్.పి.పై జవాబు చెప్పమని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య: వారే చెప్పారు. సభ అంతా వింటున్నది. ఈరోజు ఇది పూర్తిచేసుకుని రేపు ఒక హాఫ్ యాన్ అవర్ దీనిపై డిస్కషన్ కావాలని అన్నారు. We are accepting. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఆ మాటకే కట్టుబడి ఉండండి.

**లఘు చర్చ**

**వ్యవసాయ ఉత్పత్తులకు కనీస పమద్దతు ధరలపై చర్చ**

**(కొనసాగింపు)**

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో రైతాంగం చాలా దయనీయమైన స్థితిలో ఉన్నారు.

ఛైర్మన్: పది నిమిషాల్లో కంప్లీట్ చేయాలి.

శ్రీ డి. నరేంద్రకుమార్: సర్, పది నిమిషాలంటే కష్టం. మీరు స్పీకర్ స్థానంలో కూర్చున్నప్పుడు మాకు మాట్లాడటానికి అవకాశం వచ్చింది, కాస్త కన్సిడర్ చేయండి. ఈనాడు ఒకవైపు వేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతాంగం తల్లడిల్లుతుంటే ఇంకొకవైపు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటుధర కూడా లేక ఆవేదన చెందుతున్నారు. ఈనాడు వారు పండించిన పంటలకు ఉన్న ధరలు చూసినప్పుడు రాష్ట్ర రైతాంగాన్ని తీవ్రమైన నిరాశానిస్పృహలవైపు తీసుకువెళుతుందని అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఈనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో ఉన్న రైతుల ఆత్మహత్యలగురించి, గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు రైతులు కొన్ని వేలమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతులు చనిపోతున్నారని మాట్లాడిన ఆనాటి ప్రతిపక్ష నాయకుడు ఈనాడు ముఖ్యమంత్రి అయ్యారు. ఈనాడు పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో ఒక్కసారి ఆలోచించాలి. ఈనాడు రాష్ట్ర రైతాంగం అత్యధికంగా ఆధారపడిన వాణిజ్యపంటలు ఏవైతే ఉన్నాయో ఆ పంటలకు గిట్టుబాటుధరలు లేనందువల్ల రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి వాస్తవం కాదా? ఈ విషయం ఒక్కసారి ఆలోచించాలి. దయాకరరావుగారు చెప్పారు. ఎన్నికలప్పుడు రాజశేఖరరెడ్డిగారు ఈ రాష్ట్రంలో 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేసినప్పుడుగాని, అలాగే బస్సుయాత్ర చేసినప్పుడుగాని, వివిధ సందర్భాలలో రైతాంగంతో కలిసినప్పుడు కొన్ని విషయాలు మాట్లాడారు. నిన్న కూడా ఒక పేపర్లో వచ్చింది. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు వారికి, ఒక రైతుకు మధ్య జరిగిన సంభాషణ వ్రాశారు. వారు అడిగిన ప్రశ్నలుగాని, రైతులకు చెప్పిన సమాధానాలుగాని ఒక్కసారి పరిశీలించాలి. సాగరుక్రింద నీరు ఇస్తున్నారా అని వారు అడిగితే మూడేళ్లనుండి నీరు రావటంలేదని రైతులు చెప్పారు. ఈరోజు నీరు ఉన్నప్పటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. కరెంట్ ఎంత సమయం ఇస్తున్నారని వారు అడిగినప్పుడు 7, 8 గంటలు ఇస్తున్నారని ఆ రైతులు చెబితే కనీసం 12 గంటలు ఇవ్వాలని ఆనాడు మాట్లాడారు. ఈరోజు 7, 8 గంటలు కూడా మీరు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. అలాగే మీకు ఎంత ఖర్చవుతుందని వారు అడిగితే ఇరవై నుండి నలభై వేల రూపాయలు ఖర్చవుతుందని చెప్పారు. మీకు రేటు ఎంత వస్తోందని వారు అడిగితే రూ.2,500 కంటే పడటంలేదని రైతులు చెబితే కనీసం రూ.3,000 అయినా ఉండాలని చెప్పి ఆనాడు మాట్లాడిన గౌరవ ముఖ్యమంత్రిగారు పదవి వచ్చిన తరువాత ఏమేరకు రైతాంగం కోసం, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించటం కోసం ఏమిచేశారనేది ఒక్కసారి ఆత్మవిమర్శ, ఆత్మావలోకనం చేసుకోవాలి. ఈనాడు ఒక్క మాట చెబుతున్నాను. ఈ ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ సభలో మొదటి సమావేశం జరిగినప్పుడు గవర్నర్‌గారిచేత ఒక ప్రసంగం చేయించారు. అందులోని రెండు, మూడు మాటలు ఒక్కసారి మీ ముందు ఉంచుతాను.

మ.1.00

My Government intends that farmers should get a remunerative price for their produce. The marketing infrastructure would be strengthened and geared up to prevent distress selling by farmers. Towards this end, market intervention schemes would be taken up that are both timely and effective with forward linkages established to ensure dependable avenues of marketing. Ensuring minimum support price to all the farm produce will be the priority of the Government. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తొమ్మిది నెలల కాలంలో 2004-05, 2005-06 సంవత్సరములకు సంబంధించిన రెండు బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. వారు ఈనాడు మన ముందు వుంచిన రెండు బడ్జెట్ స్పీచెస్ చూశాను. రెండు బడ్జెట్ బుక్స్ కూడా చూశాను. ఎక్కడా మార్కెట్ ఇంటర్వెన్షన్స్ గురించి గాని, రైతుల ఉత్పత్తులకు మద్దతు ధర ఇవ్వడం గురించి గాని కనీసం ఒక్క మాట అయినా సరే, ఒక్క రూపాయి అయినా సరే బడ్జెట్ ప్రొవిజన్స్‌లో పెట్టారా? అని నేను అడుగుతున్నాను. ఈనాడు ఒక విషయం ఆలోచించుకోవలసిన అవసరం వుంది. గౌరవ మంత్రిగారు వారి స్టేట్‌మెంట్‌లో ఏయే పంటలకు రేట్లు ఏ విధంగా వున్నాయో చెప్పారు. అంతేకాకుండా బాగున్న పంటలకు రేట్లు ఏ విధంగా వున్నాయో, వాటి యొక్క పంటల వివరాలను ఇచ్చారు. ఈ విషయాలను గురించి ఒకసారి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో పత్తి పంటకు రేట్లు ఏ విధంగా వున్నాయో, మిర్చి పంటకు ఏ విధంగా

వున్నాయో, చెరకు పంటకు రేట్లు ఏ విధంగా వున్నాయో రోశయ్య గారు చెప్పారు. Now, the U.P.A. leads the Central Government. వారు చేసిన చెరకు ప్రైస్ విధానాలు మార్చాలి. రాష్ట్రంలో చెరకు రైతాంగము ఏ విధంగా దోపిడీకి గురి అవుతున్నారనేది ఒకసారి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ఈనాడు పసుపుకి గాని, పొగాకుకి గాని, టమోటాకు గాని ధరలు లేవు. గిరిజన సోదరులు మొన్న చెప్పారు. మార్కెట్‌లో చింతపండు ధర 70,80 రూపాయలు వుంటే, ఈనాడు గిరిజన కార్పొరేషన్ ద్వారా ఆరు రూపాయలకు మనం కొనిపించే పరిస్థితి వుంది. ఈ విషయం గురించి ఒకసారి ఆలోచించాలని చెప్పి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రైసింగ్ స్ట్రక్చర్‌లో ప్రభుత్వం యొక్క పాత్ర ఏమిటని అడుగుతున్నాను. ఎందుకంటే ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెబుతున్నారు. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెబుతున్నారు. అసలు ఈ ప్రభుత్వం రైతుల కోసమే పని చేస్తుంది అని చెబుతున్నారు. గిట్టుబాటు ధరలకు సంబంధించి ప్రభుత్వం యొక్క పాత్ర ఏమిటని అడుగుతున్నాను. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడములో ఏ విధంగా సహాయం చేశారని నేను ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే రైతు సంక్షేమం అంటే ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకోవడం ఒక్కటే కాదు. ఎందుకంటే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుధరలు లేవని, వారు ఎంత కష్టపడ్డాకూడా గిట్టుబాటుధరలు లేని పరిస్థితులు వున్నాయని, మీరు ఈ విషయమును గుర్తించుకోవాలని నేను కోరుతున్నాను. ప్రైసింగ్‌లో మీ ప్రభుత్వం యొక్క పాత్ర ఏమిటని నేను అడుగుతున్నాను. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడములో కేవలం మీరు ఫెసిలిటేటర్ గానే పని చేయదలచుకున్నారా? లేక రైతాంగానికి సంపూర్ణమైన మద్దతు ధర కల్పించే ప్రభుత్వంగా పని చేయదలచుకున్నారా? ఈ విషయములను స్పష్టం చేయవలసిన అవసరమున్నది. ఎందుకంటే చాలామంది గౌరవసభ్యులు మాట్లాడుతూ నిన్న ప్రత్తి పంట గురించి మాట్లాడారు. దీని గురించి మంత్రి గారు స్టేట్‌మెంట్‌లో కూడా చెప్పారు. గత సంవత్సరముతో పోల్చుకుంటే ఈ సంవత్సరము పత్తి పంట విస్తీర్ణము పెరిగింది. ప్రొడక్షన్ పెరిగింది. కాబట్టి ధరలు తగ్గాయని చెప్పారు. మీరు కూడా ఆలోచించండి. ఈ సంవత్సరము రైతాంగము 18.8 లక్షల ప్రత్తి పంటను పండించారు. గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి ప్రైసింగ్ స్ట్రక్చర్ చూసుకుంటే కనీసం వెయ్యి రూపాయలు తేడా వున్నందున రైతాంగము 1900 కోట్ల రూపాయలను నష్టపోయింది. మార్కెటింగ్ ధరల తేడాల వలన రైతాంగము నష్టపోయారనేది వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. యంయస్‌పి., మీద కొంటున్నాము, సిసిఏ.,ను రంగములోకి దించామని మీరు చెబుతున్నారు. మీరు, మేము కూడా ఒక ప్రకటన చూశాము. ప్రత్తికి కనీసం 2,700 రూపాయల గిట్టుబాటు ధర కల్పించాలని రాజశేఖర్ రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వానికి వ్రాసిన ఉత్తరమును మేము కూడా చూశాము. మేము అడిగేదేమిటంటే మీరు ఉత్తరం అయితే వ్రాశారు గాని మీరు ఏ విధమైన వత్తిడిలును ఉపయోగించి, లేక ఏ విధమైన మార్గాలను ఉపయోగించి యంయస్‌పి., ధర పెంచేందుకు మీరు చేసిన ప్రయత్నం ఏమిటని నేను అడుగుతున్నాను. గత సంవత్సరము 1795 రూపాయలు వున్న యంయస్‌పి., ఈ సంవత్సరము 2010 రూపాయలు అంటే కేవలం 15 రూపాయలు పెంచారు తప్ప అంతకు మించి యంయస్‌పి.,ని పెంచిన పరిస్థితులు లేవు. లెటర్ వ్రాయడంతోనే మీ పని అయిపోయిందని మీరు అనుకున్నారు. లెటర్ రాస్తే సరిపోయింది, మనం దాని గురించి పట్టించుకోవలసిన అవసరం లేదనే భావనతో ఈ ప్రభుత్వం వుందా అనే అనుమానాలు కలిగే పరిస్థితులు వున్నాయని కూడా తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కొననంత ప్రత్తి సిసిఐ., ద్వారా కొన్నామని చెబుతున్నారు, వాస్తవం. ఈనాడే కాదు, గతంలో కూడా ఎప్పుడు అయితే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఏ పంట అయినా తీసుకోండి, ఏ ప్రభుత్వం అయినా ప్రైసింగ్ స్ట్రక్చర్ వచ్చినప్పుడు ఖచ్చితంగా ప్రభుత్వాల పాత్ర వుండాలి, ప్రభుత్వం ముందుకు రావాలి, రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద వుందని నేను తెలియజేస్తున్నాను. ప్రత్తి గురించి నిన్న సోదరులు చెప్పారు. ఈనాడు వారు కూడా ఒక మాట చెప్పి వుంటే బాగుండేది. ఈనాడు సిసిఐ., సెంటర్లలో దళారులు వారి పరపతిని ఉపయోగించినందు వలన ఒక్కొక్క ట్రేడర్ ఈ రోజున కోట్లాది రూపాయలు సంపాదించే స్థాయికి వెళ్లాడు. ఈ విషయం వాస్తవమా, కాదా అని నేను అడుగుతున్నాను. ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం దగ్గర మాట్లాడి క్వింటాల్‌కి అరవై రూపాయలకు ఇప్పించామని చెబుతున్నారు. రాష్ట్రంలో పండించిన మొత్తం ప్రత్తి 18.8 లక్షల టన్నులు అయితే సిసిఐ., కొన్నది 5.57 లక్షల టన్నులు అనే విషయంను గుర్తు పెట్టుకోవాలి. క్వింటాలుకు 60 రూపాయల చొప్పున ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు ఇచ్చినందువలన రైతాంగానికి కలిగిన మేలు కేవలం 33 కోట్ల రూపాయలు మాత్రమే.

కాని రైతులు నష్టపోయింది మాత్రం 1900 కోట్ల రూపాయలు అనే విషయమును గుర్తు పెట్టుకోవలసిన అవసరమున్నది. ప్రైవేటు ట్రేడర్స్ 9.21 లక్షల టన్నులు కొనుగోలు చేశారని చెబుతున్నారు. దీని గురించి ఒకసారి ఆలోచించండి. ప్రైవేటు ట్రేడర్స్ 1400, 1500 రూపాయల రేటు పైన కొనుగోలు చేయడం జరిగింది. ప్రైవేటు ట్రేడర్స్‌కి ఎవరైతే అమ్ముకున్నారో, ఆ రైతాంగము తీవ్రంగా నష్టపోయిన పరిస్థితులు వున్నాయి. దీనిలో ప్రభుత్వం యొక్క పాత్ర ఏమిటి? కేవలం సిసిఐ., అని పెట్టి, సిసిఐ.,కి అప్పజెప్పాము, మాకు సంబంధము లేదనే విధంగా ప్రభుత్వం వుందనే దానిలో ఎటువంటి సందేహం లేదు. తక్కువ క్వాలిటీ వున్న ప్రత్తికి సంబంధించి మంత్రులు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుతూ క్వాలిటీ తక్కువగా వున్న ప్రత్తిని కొనుగోలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగిందని, రిలాక్సేషన్ కొరకు ఎదురు చూస్తున్నామని చెబుతున్నారు. ఈ రిలాక్సేషన్స్ ఎప్పుడు వస్తాయి? రైతుల దగ్గర వున్న మొత్తం ప్రత్తి అమ్ముకున్న తరువాత మీరు తెచ్చే రిలాక్సేషన్స్ ఎవరికి ఉపయోగపడతాయి? అది వ్యాపారస్తుల కోసం ఉద్దేశించినది కాని రైతాంగానికి ఉద్దేశించినది కాదన్నది వాస్తవమేనా అని అడుగుతున్నాను. మన ప్రక్కన మహారాష్ట్ర గవర్నమెంట్ వారు ఏ విధంగా చేస్తున్నారంటే 2010లను కేంద్ర ప్రభుత్వం వారు యంయస్‌పి., ప్రకటిస్తే, వారు 490 రూపాయలను అడిషనల్‌గా ఇచ్చి మినిమం యంయస్‌పి., 2500 రూపాయలు వుండేటట్లుగా ప్రత్తిని కొనుగోలు చేసిన సందర్భాల వున్నాయి. దీనికి సంబంధించి ఈనాడు మీరు ఏమి చేశారని నేను సూటిగా మిమ్ములను అడుగుతున్నాను. రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే మీరు, రైతుల కోసమే పని చేస్తున్నామని చెప్పుకొనే మీరు రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించే విధంగా, మినిమం సపోర్టు ప్రైస్ కల్పించే విధంగా స్టేట్ గవర్నమెంట్ నుండి ఒక్క రూపాయి అయినా వచ్చిందా? కేవలం మాటలే గాని, చేతలలో ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రైతులకు లాభం చేసే విధంగా చేయలేదని దీని ద్వారా స్పష్టం అవుతుంది. మహారాష్ట్ర గవర్నమెంట్‌ను చూస్తే దాదాపు అరవై లక్షల బేళ్లు వాళ్లు ప్రొడ్యూస్ చేశారు. మహారాష్ట్ర గవర్నమెంట్ అక్కడి మార్కెటింగ్ సజెషన్ పైన 490 రూపాయలు అడిషనల్ యంయస్‌పి., ఇవ్వడమే కాకుండా, పండించిన పంటలో నాలుగు లక్షల బేళ్లదాకా అక్కడి ప్రభుత్వం యొక్క మార్కెటింగ్ ఫెడరేషన్ ద్వారా కొన్నారు. వారితో మీరు పోల్చుకొని ఒకసారి ఆలోచించమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విధంగా మహారాష్ట్ర ప్రభుత్వం స్టేట్ బడ్జెట్ నుండి 1100 రూపాయలను సపోర్టు చేసి రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పిస్తే మరి మీ యొక్క పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నాను. మార్కెటింగ్ వ్యవస్థలో గాని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించే దానిలో గాని మీరు ఒక్క రూపాయి అయినా డబ్బులు ఇచ్చి రైతులను ఆదుకున్న పరిస్థితులు వున్నాయా? ఈ విషయాలను గురించి తెలియజేయాలని అడుగుతున్నాను. అలాగే 25 యంయం., లెంత్ తగ్గినా, మైక్రాన్ లెడ్ తగ్గినా మేము కొనిపిస్తామని మీరు అన్నారు. ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడారని చెబుతున్నారు. ఆ అనుమతులను ఎప్పుడు తీసుకువస్తారు? రైతుల దగ్గర మిగిలి వున్న పత్తి అమ్ముకున్న తరువాత అనుమతులను తీసుకువస్తారా? మీకు చిత్తశుద్ధి వుంటే, ముఖ్యమంత్రి గారు చాలా సార్లు ఢిల్లీ వెళ్లారు. వారు ఢిల్లీ వెళ్లినప్పుడు ఇటువంటి తీవ్రమైన సమస్యల పైన మాట్లాడారా? ప్రత్తికి సంబంధించి గాని, మిర్చికి సంబంధించి గాని ఇటువంటి ప్రధానమైన సమస్యల పైన వారు ఢిల్లీకి పర్సనల్‌గా వెళ్లి ఢిల్లీలో కూర్చొని మాట్లాడారా? నాఫెడ్ గాని, ఇతర ఏజెన్సీలను గాని మార్క్‌ఫెడ్‌తో కలిపి మార్కెట్‌లోకి తీసుకువచ్చే ప్రయత్నం ఎందుకు చేయలేదని నేను అడుగుతున్నాను. వీటి గురించి ఒకసారి ఆలోచించాలి. మిర్చి పరిస్థితి చూసుకున్నా ఒకసారి ఆలోచించాలి. ప్రత్తికి సంబంధించి ఒక మాట చెప్పారు. ఏరియా పెరిగింది, ప్రొడక్షన్ పెరిగింది, ధర తగ్గింది అని చెప్పారు.

మ.1.10

అధ్యక్షా, మిర్చి రేటు ఎందుకు తగ్గిందని అడుగుతున్నాను. 2.58 లక్షల హెక్టార్లలో గత సంవత్సరం పంట వేస్తే ఈ సంవత్సరం 1.86 లక్షల హెక్టార్లరో వేసారు. ప్రొడక్షన్ చూసుకుంటే 6.18 లక్షల టన్నులు గత సంవత్సరం ఉంటే, ఈ సంవత్సరం 5.03 లక్షల టన్నులు ఉంది. దీనికి ధర ఎందుకు తగ్గిందో చెప్పాలి. పత్తికైతే మీకు సమర్థించుకోవడానికి కారణం దొరికింది. ఏరియా పెరిగింది కాబట్టి ధర తగ్గిందని చెప్పడానికి ఆస్కారం దొరికింది. మంత్రి గారు ఎంత తెలివైన వారంటే, పత్తికి అయితే పూర్తి వివరాలు చెప్పారు. ఎంత ఏరియా వేశారు, ఎంత ఎక్స్‌టెంట్, ఎక్కడెక్కడ ఎవరు కొన్నారని మొత్తం చెప్పారు. మిర్చికి వచ్చేసరికి నాలుగు లైన్లలో కంప్లీట్ చేశారు. శాసన సభను తప్పు దోవ పట్టించడానికి చేశారు. పూర్తి వివరాలిస్తే సమస్యలు

వస్తాయనే ఉద్దేశ్యంతో సరైన సమాచారం మంత్రి గారు ఈ సభకు ఇవ్వకపోవడం విచారకరం. నిన్న కూడా చాలా మంది సభ్యులు మాట్లాడారు. గిట్టుబాటు ధర లేనప్పుడు సమస్యలు ప్రభుత్వంలో వస్తుంటాయి. 1997-98లో 9666 మెట్రిక్ టన్నులు కొన్నారు ఆనాడు ఎం.ఎస్.పి రు. 2200 పెట్టి. 1999-2000లో 8864 మెట్రిక్ టన్నులు కొన్నారు, ఆనాడు ఎం.ఎస్.పి రు. 2400, అదే విధంగా 2001-02లో 6002 అప్పుడు ఎం.ఎస్.పి 2400, 2003-04లో ముప్పై వేల టన్నులు కొన్నారు. అప్పుడు ఎం.ఎస్.పి రు.2700. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఎన్నికల ముందు ....

(ట్రజరీ బెంచెస్ నుండి అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, 2003-04 మే 12 వరకు పర్చేస్ చేసింది 12,505 మెట్రిక్ టన్నులు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 17,800 క్వింటాల్స్ కొన్నాము. వాళ్లు చేసినటువంటి లోపభూయిష్టమైన యం.ఒ.యు వల్ల ఈ సంవత్సరం ప్రభుత్వం దగ్గర దగ్గర 65 కోట్ల రూపాయలు నష్టం వచ్చినా భరించడానికి సిద్ధంగా ఉన్నాము. చరిత్రలో ఏ రోజూ కూడా ఇంత నష్టం యం.యస్.పి సపోర్ట్ మీద భరించిన సందర్భాలు ఎప్పుడూ లేవు. వాళ్లకు కావాలంటే ఫిగర్స్ కూడా ఇస్తాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

CHAIRMAN: Please cooperate with the chair.

Dr.N.JANARDHAN REDDY: Sir, I am on point of Order.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: ఏమిటి పాయింట్ అఫ్ ఆర్డర్? I am not yielding. వీళ్లు ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

2000 సంవత్సరంలో టొబాకో విషయంలో ఈ రాష్ట్ర హైకోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. Writ Petition No .12728/2000లో జస్టిస్ స్వామి గారు ఒక జడ్జిమెంట్ ఇస్తూ CM and several M.Ps. paraded before the Central Finance pressing for reduction of excise duty on cigarettes and succeeded and at the same time they are not willing to apply reasonable price to growers. కోర్ట్ జడ్జిమెంట్ క్లియర్‌గా ఉంది, కావాలంటే తెప్పించుకొని చూడాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణ గారు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. నేను ఇంకా పూర్తి చెయ్యనే లేదు, ఆయన లేచారు. నేను చెప్పేదేమిటంటే, ......

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మీకు(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ) ఎందుకు అంత తొందర? వ్యవసాయ శాఖ మంత్రి గారు ఉన్నారు కదా! ఆయన సమాధానం చెప్పలేకపోతే మీరు చెప్పాలి. ఏ సమస్య వచ్చినా ఏమి వచ్చినా రోశయ్య గారు, ఆయన (కన్నా లక్ష్మీనారాయణ) తప్ప ఇంకెవరూ చెప్పలేరు.

అధ్యక్షా, మేము అధికారంలో ఉన్నప్పుడు మార్చి 5 తేదీన మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి తీసుకొని వచ్చి రు. 2700 /- యం.ఎస్.పి ఫిక్స్ చేసి మర్చిని కొనుగోలు చెయ్యాలని విధానపరమైన నిర్ణయం తీసుకున్నాము. అది వాస్తవం. మేము ఓడిపోయాము, వారు అధికారంలోకి వచ్చారు. వచ్చిన తరువాత ఆ నాడు మేము ఏ నిర్ణయమైతే తీసుకున్నామో, దానిని కంటిన్యూ చేశారు తప్ప మరొకటి కాదు. మేమేమి కంటిన్యూ చెయ్యలేదని అనలేదే! ఇవ్వాళ మీరు ఎందుకు నిర్ణయం

తీసుకోవడం లేదని అడుగుతున్నాను. రోజు పేపర్స్‌లో చూస్తున్నాము. రైతులు మిర్చిని తగలబెడుతున్నారు, రాస్తారోకోలు చేస్తున్నారు, ఇంకొక మాట చెప్పాలంటే, గౌరవ శాసనసభ్యులు కొంత మంది మార్కెట్‌యార్డ్‌కి వెళ్తే రైతులు నిలదీసిన పరిస్థితులు కూడా ఉన్నాయి. వారు చెబుతున్నారు, ప్రాజెక్టులు కాదు ముందు మిర్చి కొనండి, మేము మునిగిపోతున్నాము కాబట్టి మీరు వెంటనే మిర్చిని కొనే ఏర్పాటు చెయ్యండని చెబుతున్నారు. ఇవి నేను అన్న మాటలు కాదు. రైతాంగం చెబుతున్న మాటలు. మా జనార్ధన రెడ్డి గారు ఒకటి చెప్పారు. నెట్టెంపాడు ప్రాజెక్టులో ...

(అంతరాయం)

నెట్టెంపాడు ప్రాజెక్టుకు సంబంధించి పెంచితే 179 కోట్ల రూపాయలు ఎక్సెస్ ఎస్టిమేట్స్ వేశారని చెబుతున్నారు. ఒక్క కాంట్రాక్ట్‌లోనే 179 కోట్ల రూపాయలు ఎక్సెస్ ఇవ్వడానికి మీరు చూస్తే, రైతాంగానికి డబ్బులు ఇవ్వడానికి ఎందుకు వెనకాడుతున్నారని నేను అడుగుతున్నాను. ఎందుకంటే, ప్రాజెక్టులలో అయితే డబ్బులొస్తాయి, కమీషన్లు వస్తాయి అన్నీ వస్తాయి, రైతులకు డబ్బులు పెడితే ఏమి ఇస్తారు, ఏమి ఇవ్వరు. ఏదో ఓట్లు వేసేసారు, అధికారం వచ్చింది. మేమేమి చేసినా ఫరవాలేదనే దృక్పథంతో ఉండడం మంచిది కాదు. ప్రభుత్వ పరంగా డబ్బులు పెట్టి మిర్చిని కొనిపించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారు ఖమ్మం జిల్లాలో మిర్చి రైతు దగ్గరకు వెళ్లి చెప్పారు, రు. 2700లకు మేము మార్క్‌ఫెడ్ ద్వారా కొనిస్తే, ఇదేమి రేటయ్యా మూడు వేల నుండి నాలుగు వేలు ఉండాలని చెప్పారు. ఎన్నికల ముందు మీరు చెప్పిన మాటలు నమ్మి ప్రజలు మీకు అధికారం ఇచ్చారు కాబట్టి మీరు చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలని అడుగుతున్నాను.

(అంతరాయం)

చైర్మన్: కంక్లూడ్ చెయ్యండి. మంత్రి గారు సమాధానం చెబుతారు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ప్రభుత్వం 9 ఏళ్లలోనే మేము చెప్పాను. ఏ ఏ పంటలు మార్క్‌ఫెడ్ ద్వారా మేము కొన్నామో చెప్పాము. చెరుకు విషయమై ఒక సారి ఆలోచించాలి. నిన్న సెంట్రల్ గవర్నమెంట్ బడ్జెట్ చూశాము. ఇది కర్షకుల బడ్జెట్ అంటున్నారు. ఇది రైతుల బడ్జెట్ అంటున్నారు. కాని, చెరుకు రైతులను ఏ విధంగా మోసం చేశారనేది కేంద్ర ప్రభుత్వం ఒకసారి ఆలోచించుకోవాలి అని కోరుతున్నాను. రైతాంగం 1075 రూపాయల గిట్టుబాట ధర పెట్టాలంటే, .....

(అంతరాయం)

1075 రూపాయలు యం.ఎస్.పి పెట్టాలని అడిగితే 740 రూపాయలను ఎం.ఎస్.పిగా కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. పేరేమో రైతుల నామస్మరణ, ఫలితం ఎవరిది? కేంద్ర ప్రభుత్వం యొక్క నిర్ణయాలు, షుగర్ ఫ్యాక్టరీస్ ఓనర్లు ఎవరైతే ఉన్నారో వారికి అనుకూలంగా మార్చిన మాట వాస్తవమా, కాదా?
మ.1.20

ఎందుకంటే అధ్యక్షా, ఈ కేన్ ప్రైస్ ఫిక్షేషన్‌కి సంబంధించి గతంలో average agriculture recovery 8.5 శాతం తీసుకోవడం జరిగేది. పైగా డిసెంబర్ నుంచి మార్చి వరకు వున్న మధ్యకాలంలో ప్రొడక్షన్ ఎక్కువ వుండదు కాబట్టి ఆ పీరియడ్‌ను తీసుకునేవారు. కాని కొత్తగా యు.పి.ఎ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ యావరేజ్ రికవరీని తొమ్మిది శాతంగా తీసుకోవడానికి నిర్ణయం తీసుకున్నారు. పీరియడ్ కూడాడిసెంబర్ నుంచి మే వరకు తీసుకుంటున్నారు. దీనివల్ల ఎండాకాలంలో ప్రొడక్షన్ తక్కువ వుంటుంది కాబట్టి దీనివల్ల రైతాంగం నష్టపోతున్న మాట వాస్తవమా కాదా? అదే విధంగా చెక్కరధర విషయానికి వస్తే దాదాపు 18 రూపాయల వరకు వుంది. ఈ ధరల విధానంలో మీరు అమలుపరచిన మౌలికపరమైన విధాన నిర్ణయం వల్ల ఈ రాష్ట్రంలోని చెరుకు రైతాంగం నష్టపోతున్న విషయం వాస్తవమా కాదా? అదే విధంగా మొలాసిస్‌కి కూడా గతంలో ఎన్నడూ లేని

ధరలు ఉన్నాయి. ఈ విధంగా మీరు తీసుకునే నిర్ణయాల వల్ల రైతాంగం నష్టపోతున్న మాట వాస్తవమా, కాదా? ఇకపోతే సుప్రీం కోర్టు కూడా రాష్ట్రప్రభుత్వాలకి యం.ఎస్.పి ఫిక్స్ చేయమని అవకాశం కల్పించింది. దీనిపై రాష్ట్రప్రభుత్వ పరంగా ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను. ఇక పొగాకు గురించి ...

ఛైర్మన్ త్వరగా కంక్లూడ్ చెయ్యండి. మినిస్టర్ గారు రిప్లై ఇవ్వాలి.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, పొగాకుకు సంబంధించి తమరికి కూడా తెలుసు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కర్నాటకలో 30 వేల అనధికార బారెన్స్ పొగాకును రెగ్యులరైజ్ చెయ్యడం జరిగింది. కాని మన రాష్ట్రానికి సంబంధించిన పార్లమెంట్ సభ్యులు ఈ విషయంలో ఏమి చేస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. ఈ సంధర్బంగా ఆక్షన్ ప్లాట్‌ఫార్మ్స్ ప్రారంభించి మనం ఏ మేరకు కొనుగోలు చేస్తున్నామో మీకు కూడా తెలుసు. ఈరోజు ట్రేడర్స్ ఎవరూ ముందుకు రావడం లేదు. ఎందుకంటే, సిగరెట్‌కు సంబంధించి టాక్స్ పెంచినందువల్ల ట్రేడర్స్ ఎవరూ ముందుకు వచ్చి కొనని పరిస్థితి ఏర్పడింది.ఈ మాట వాస్తవమా, కాదా? అందువల్ల టొబాకొ కొనుగోలు కోసం ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఉంది. సెంట్రల్ గవర్నమెంట్ ఏజెన్సీ కాని స్టేట్ గవర్నమెంట్ ఏజెన్సీ కాని ముందుకు వచ్చి కొనుగోళ్లు జరిపితే కాని రైతాంగానికి గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేదు. అలాగే పసుపు విషయానికి వచ్చే సరికి ...

(బెల్)

పసుపుకు గత సంవత్సరంలో 2800 నుండి 3000 వరకు ధర ఉంటే ఈ రోజున అది రు. 2200లకు పడిపోయింది.1800 నుండి 2100కు కూడా కొనుగోలు జరగని పరిస్థితి వచ్చింది. 2001-2002లో ఆ నాటి మా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కాబట్టి ఈ ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. గౌరవ సభ్యులు చాలా మంది చెప్పారు. మంత్రి గారు వారి సమాధానంలో మెయిజ్‌ను కొనిపిస్తున్నామని చెప్పారు. మీరు ఏ రకంగా కొంటున్నారోఒక సారి వెరిఫై చేసుకుని చెప్పమని కోరుతున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎఫ్.సి.ఐ వారు ఆహారధాన్యాల కొనుగోలు విషయంలో స్టేట్ ఏజెన్సీస్‌కి అప్పజెప్పితే సివిల్ సప్లైస్ వారికి ఎఫ్.సి.ఐ కౌంటర్ గ్యారెంటీగా 438 కోట్లు క్యాష్ క్రెడిట్ ఇచ్చిన మాట వాస్తవమా, కాదా? ఆ క్యాష్ క్రెడిట్‌ను ఉపయోగించుకునే 2002 సంవత్సరం నుండి ఈనాటి వరకు కూడా మీరు స్టేట్‌మెంట్‌లో తెలిపిన మేరకు మెయిజ్‌కు కూడా ఆ క్యాష్ క్రెడిట్‌ను ఉపయోగించుకున్న మాట వాస్తవమా, కాదా చెప్పాలని కోరుతున్నాను. చంద్రబాబు నాయుడు గారి తెలుగుదేశం ప్రభుత్వం ఏమి చేయలేదని అంటున్నారు. ఒకసారి మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రాం క్రింద జరిపి టొబాకో ఫార్మర్స్ అసోసియేషన్, టొబాకో గ్రోయర్స్ అసోసియేషన్ ద్వారా పదమూడు కోట్ల రూపాయల మేరకు తెలుగుదేశం ప్రభుత్వంలో కొనుగోలు చేసిన పరిస్థితులు ఉన్నాయని ఒకసారి గుర్తుచేసుకోవాలి కోరుతున్నాను. ఇక టమోట ధర పడిపోయినప్పుడు మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి 60 పైసలు ఉన్న ధరను రెండు రూపాయలకు కొనిపించి వాటిని పారబోసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. ఒకసారి వరి గురించి ఆలోచిస్తే, ఈనాడు వరికి గిట్టుబాటు ధరలున్నాయి కాని గతంలో లేనప్పుడు మేము సివిల్ సప్లైస్ ద్వారా, మార్క్‌ఫెడ్ ద్వారా 73.22 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేసిన మాట వాస్తవమా కాదా? నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందని వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు చెప్పేవారు. నాకు బాగా గుర్తుంది మంచి మనసుంటే చాలు మార్గం ఉంటుందని చెప్పేవారు. మరి ఈనాడు ఏమైపోయింది వారి మనసు అని అడుగుతున్నాను. ఈనాడు రైతుల కన్నీళ్లు వారిని కదిలించలేకపోతున్నాయా? రైతుల ఆక్రందనలు వారి చెవులకు వినిపించడం లేదా? మీరేమో ఢిల్లీ నుండి నాఫెడ్ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకుంటామంటున్నారు.దీనికి చాలా సమయం పడుతుంది. కాబట్టి వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు దయచేసి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఇందాకా వాళ్లు పది నిమిషాలు మాట్లాడతామని చెప్పారు. ఇప్పటికే చాలా టైం తీసుకున్నారు. మళ్లీ దీనిపై మంత్రి గారు జవాబు చెప్పాలి. వారు ముందు కూర్చున్నారు. ఇదేనా వారి సభ్యులను రెగ్యులేట్ చేసే పద్ధతి?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రోశయ్య గారు నేను చెప్పనవి కూడా చెప్పినట్లు మాట్లాడుతున్నారు. మా సైడ్ నుంచి ఒక్కరే మాట్లాడతారన్నాను కాని పది నిముషాలే మాట్లాడతారని చెప్పలేదు. రోశయ్య గారు ఈ మధ్య ఎక్కువగా కోపానికి వస్తున్నారు.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, వారు సి ఎం ను చూస్తూ నవ్వుతున్నారని అంటే నేను సీరియస్‌గా మొహం పెట్టకపోతే వారేమనుకుంటారోనని పెడుతున్నాను. అంతే కాని నాకేం కోపం? అధ్యక్షా, స్పీకర్ గారి దగ్గర పది నిమిషాలే మాట్లాడతామని ఒప్పుకున్న తరువాత స్పీకర్ నిర్ణయాన్ని ఎవరైనా గౌరవించాలా అక్కర్లేదా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రోశయ్య గారికి మాటల చాతుర్యం వుంది. ఆ చాతుర్యం పనుల్లో చూపిస్తే చాలా బాగుంటుంది. ఐదు నిమిషాల్లోనే రికార్డులు ఏ విధంగా మార్చాలో మార్చారు. రోశయ్య గారూ, మనమందరం ఆన్సరబుల్ టు ది పబ్లిక్. కాని ఇక్కడ నా ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాననడం మంచిది కాదు. మైకు వుంది కదా అని మాట్లాడుతూ మమ్మల్ని దూషిస్తే మీకు కీర్తి వస్తుందనుకుంటున్నారు. బ్రహ్మాండమైన పేరు వస్తుందనుకుంటున్నారు. మీరు కూర్చోండి. ..... అయినా మళ్లీ మీరు లేస్తారని తెలుసు. మీరు లేవగానే మీకు మైకు వస్తుందని తెలుసు. ఆ మైకు రాగానే మమ్మల్ని తిడతారని తెలుసు. మీరు తిడుతుంటే పక్కనున్న ముఖ్యమంత్రి గారు నవ్వుతారు. ఇంకొక పక్క మీ సభ్యులు చప్పట్లు కొడతారు. కాని ప్రజలు వాచ్ చేస్తున్నారు. ప్రజా సమస్యలను చర్చించడానికి, వాటిని పరిష్కరించడానికి మేము ఇదే హౌస్‌లో ఉదయం నుండి ప్రయత్నం చేస్తుంటే రోశయ్య గారు మధ్యలో మాటి మాటికీ ఇంటర్‌వీన్ అయి రెచ్చగొట్టడం, అనవసరంగా కాలయాపన చేయడం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారం కావు. దయచేసి రోశయ్య గారు అనవసరంగా కాలయాపన చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు పోవడానికి సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః బాబు గారూ, మీరు ఎంత సేపు మాట్లాడారో, నేను ఎంత సేపు మాట్లాడాను అన్నది రికార్డులలో వుంటుంది. మీకంటే నేను ఒక్క సెకండ్ ఎక్కువ మాట్లాడానంటే ఈ రోజే నేను రాజీనామా చేసి ఈసభలో మరల కాలు పెట్టను. స్పీకర్ గారి ముందు అంగీకరించిన దానికి మీరు కాని నేను కాని గౌరవించాలా అక్కర్లేదా? ఇన్ని సంవత్సరాల అనుభవం వుంది. స్పీకర్ గారి దగ్గర పది నిమిషాలని ఒప్పుకున్న తరువాత పది లేదా ఇరవై లేదా అరగంటకైనా ముగించాలా అక్కర్లేదా? ఇలా సాగ దీస్తూ పోతే సమయం వృథా కాదా? పైగా మంత్రి గారు కూడా జవాబు చెప్పాల్సి వుంది కదా. మీకు మంత్రి గారి జవాబు అక్కర్లేదా? దయచేసి ఆలోచించండి.

ఛైర్మన్ః నరేంద్ర కుమార్ గారూ, ఒక నిమిషంలో కంక్లూడ్ చేయండి. మంత్రి గారు జవాబు చెబుతారు.

మ 1.30

ఛైర్మన్:– నరేంద్ర గారూ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ డి. నరేంద్రకుమార్:- అధ్యక్షా, నిన్న మా రమణ గారు మాట్లాడుతున్నప్పుడు కొత్త సభ్యులు మాట్లాడుతున్నారు. సహకరించండి అని చెప్పారు. వారికి ఉన్న అనుభవం నాకు లేదు. నాలాటి వారిని ఎంకరేజ్ చేయాలి. నేను కాంట్రవర్షియల్‌గా మాట్లాడడం లేదు. నేను కన్‌క్లూడ్ చేస్తున్నాను. నేను డిమాండ్ చేసేది తక్షణమే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాలి. మిర్చి రేటును గత సంవత్సరం రు.2700 పెట్టి కొనుగోలు చేశాము. కాబట్టి రు.3000 ల ధర నిర్ణయించి వెంటనే కొనుగోలు చేసే ప్రక్రియ మొదలు పెట్టాలి. అదే విధంగా 25 ఎమ్ఎమ్ పత్తిని కొనుగోలు చేస్తాము అన్నారు. వెంటనే కొనుగోలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకురావాలి. సిసిఐ సెంటర్స్ మూసివేయబోతున్నారు. వాటిని మూసివేయకుండా తెరిపించి మిగిలిన పత్తిని కొనుగోలు చేయించాలి. అలాగే పొగాకు వస్తుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు వెంటనే టుబాకో గ్రోయర్స్ అసోసియేషన్‌కు ఇచ్చి వెంటనే పొగాకు కొనుగోలు చేయించే ప్రయత్నం చేయండి. కొన్ని చోట్ల మార్క్‌ఫెడ్ మూసివేశారు. కంచికచర్ల లాంటి చోట్ల మూసివేసిన మార్క్‌ఫెడ్స్‌ను వెంటనే తెరిపించి కొనుగోలు చేయించే ప్రక్రియను చేపట్టాలి. పసుపు మొదలైన వాటికి గిట్టుబాటు ధరలు లేవు. వాటిని కూడా మార్క్‌ఫెడ్ చేత కొనుగోలు చేయించాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

•డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ ఈ రోజు ప్రజలు నీటిపారుదల ప్రాజెక్టులు కాదు మద్దతు ధర కోరుతున్నారు అని చెప్పారు. ఇవ్వాళ గుంటూరు జిల్లాలో సాగుకు అనుకూలంగా ఉటఖ పొలాలకు 80 శాతం వరకు సాగునీటి వసతి ఉంది. వారి జిల్లాలో ప్రజలు అడగకపోవచ్చు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైతే మెట్ట ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయో, కరవు ప్రాంతాలు ఉన్నాయో అక్కడ ప్రాజెక్టులు కావాలని అడుగుతున్నారు. నరేంద్ర గారు మద్దతు ధర కావాలని కోరుతున్నారు. అదే విధంగా చెరకు పండించిన వారికి మద్దతు లభించడం లేదు అని చెబుతున్నారు. చక్కెర ఫ్యాక్టరీలను ఎవరు అమ్మారు? ఇవ్వాళ నిజామ్ షుగర్ ఫ్యాక్టరీని నయాపైసా ప్రభుత్వానికి ఆదాయం లేకుండా అమ్మి రైతు పండించిన చెరకు పంటను కొనకుండా, కొన్న చెరక్కుజీ కూడా పేమెంట్స్ చేయకుండా రైతులను పూర్తిగా అన్యాయం చేశారు. ఈ రోజు ఈ మాదిరిగా మాట్లాడుతున్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా నీతులు చెబుతున్నారు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి:- అధ్యక్షా,

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఇంపార్టెంట్ ఇష్యూ సర్. నాకు అవకాశం ఇవ్వండి.

చైర్మన్:- క్లారిఫికేషన్స్‌లో అడగండి. మీకు సమయం ఇస్తాను. You have to cooperate with the Chair.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఇంపార్టెంట్ ఇష్యూ సర్. మాది జాతీయ పార్టీ. మాకు కూడా అవకాశం ఇవ్వాలి.

(అంతరాయం)

చైర్మన్:- మీకు ఉన్న ఇబ్బందులు క్లారిఫికేషన్స్‌లో చెప్పండి. మంత్రిగారు సమధానం చెబుతారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- చాలా ముఖ్యమైన అంశం. ఒకసంతోషం ఏమంటే 12 రోజులు అయిన తరువాత ఒక ముఖ్యమైన అంశం మీద చర్చకు వచ్చింది at last.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:- నాకు స్పీకర్ గారు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు.

• An asterisk before the name indicats confirmation by the Member.

చైర్మన్:– క్లారిఫికేషన్స్‌లో తీసుకోండి. మంత్రి గారు సమాధానం చెప్పాలి. మళ్లీ క్లారిఫికేషన్స్ ఉంటాయి. ఇప్పటికే 1.30 గంటలు దాటిపోయింది.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి:– ఇటువంటి ముఖ్యమైన అంశాలు మరింత ఎక్కువగా ఈ సభలో రావాలి. సభ్యులు వారి సూచనలు, సలహాలు ఇవ్వాలి. ప్రభుత్వం తగు విధంగా స్పందించాలి. దానికి ఈ సభ వేదిక కావాలని చెప్పి నేను కోరుతున్నాను. నిన్నటి నుంచి దయాకర రావు గారు, జలగం వెంకటరావు గారు, వెంకటనర్సయ్య గారు, చాడా వెంకటరెడ్డి గారు, ప్రతాప రెడ్డి గారు, కొమిరెడ్డిరాములు గారు, వెంకట రమణ గారు ఇవ్వాళ నరేంద్ర కుమార్ గారు చాలా విషయాలు మాట్లాడారు. చాలా సూచనలు చేశారు.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ చేసి వెళ్లిపోతాను. మీరే మాట్లాడుకోండి సెషన్ అంతా.

చైర్మన్:– ప్రొటెస్ట్ ఎందుకు? రిప్లయ్ తరువాత మీ సమస్యలు చెప్పండి. మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు ఎంతోమంది మాట్లాడారు. నాకు ఎందుకు అవకాశం ఇవ్వరు? ఇదెక్కడి న్యాయం? మాది జాతీయ పార్టీ. నాకు అవకాశం ఇవ్వండి. మంచిగా సంప్రదాయం ప్రకారంగా అడుగుతుంటే ఇవ్వరా?

చైర్మన్:– సమయా భావం దృష్టిలో పెట్టుకుని ఇవ్వడం లేదు. మినిస్టర్ గారి సమాధానం తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. అవకాశం ఇస్తాను. Kindly co-operate with the chair. కిషన్ రెడ్డి గారూ కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– ఇంపార్టెంట్ ఇష్యూ. రైతులకు సంబంధించిన విషయం.

శ్రీ ఎన్. రఘువీరా డ్డి:– సర్. రిప్లయ్ చెప్పమంటారా? కూర్చోమంటారా?

శ్రీ జి. కిషన్ రెడ్డి:– స్పీకర్ గారు నాకు చెప్పారు. మాట్లాడమని.

(అంతరాయం)

చైర్మన్:– మినిస్టర్ గారూ రిప్లయ్ చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– రిప్లయ్‌లో చెప్పడం జరిగింది. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధర ఎంత ఉండాలి అన్నది కేంద్ర భుత్వానికి సూచించడం కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల నుంచీ ప్రతిపాదనలు తీసుకుని వాటిని ఫైనలైజ్ చేయడం అన్నది ఆనవాయితీగా వస్తున్నది. అదే విధంగా ఇక్కడ కనీస మద్దతు ధర అన్నారు. ప్రభుత్వం ఇక్కడ రికమెండ్ చేసినా కానీ కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా కనీస మద్దతు ధర 2004-2005 కి ఇవ్వడం జరిగింది. నేను అప్పుడే డీటెయిల్స్‌లోకి పోను. 2005-2006 కూడా ఇప్పటికే కనీస మద్దతు ధర ----

శ్రీ జి. కిషన్ రెడ్డి:– నాకు అవకాశం ఇవ్వరా?

చైర్మన్:- మినిస్టర్ గారూ మీరు కూర్చోండి. కిషన్ రెడ్డి గారూ మీ పేరు ఇక్కడ ప్రస్తావన లేదు. కాబట్టి మీరు -

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అసెంబ్లీ నుంచే తీసి వేశారా?

చైర్మన్:- మీ పేరు ఇందులో ప్రస్తావన లేదు. సభా సమయం అయిపోతోంది. 1.30 గంటలకు క్లోజ్ చేద్దాము అనుకున్నాము. 1.40 గంటలు అయింది. మినిస్టర్ గారు రిప్లయ్ ఇచ్చిన తరువాత మళ్లీ క్లారిఫికేషన్స్ ఉంటాయి. మీరు చెప్పేది ఏదైనా రెండు నిముషాలలో చెప్పి కంప్లీట్ చేయండి.

(అంతరాయం)

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట):- మంత్రి గారిని రిప్లయ్ ఇవ్వమనండి సర్. లేదా మాకు కూడా అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మ.1.40

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, బిజెపి మిత్రులు ఒక్కరే మాట్లాడవలసి వుంది. ఐదు నిముషాలు వారికి అవకాశం యివ్వండి. తరువాత మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, వ్యవసాయోత్పత్తులు, ప్రధానంగా కూరగాయలు గాని ఆహారధాన్యాలు గాని వాణిజ్యపంటలు గాని, వీటన్నింటికి గిట్టుబాటుధర లేక రైతులు తీవ్రమైన అసంతృప్తితో వున్నారు.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, చాలామంది మాట్లాడాలనుకుంటున్నారు. నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. ఇది యింపార్టెంట్ యిస్యూ, మేము కాదనడం లేదు. కిషన్ రెడ్డి గారికి ఐదు నిముషాలు యిస్తే , మా సభ్యులు యిద్దరు మాట్లాడే వారు వున్నందున వారికి కూడా ఐదు నిముషాల చొప్పున అవకాశం యివ్వండి. ఇది యింపార్టెంట్ సబ్జెక్ట్. వారికి అవకాశం యిస్తే మాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కూడా హౌస్ అయిపోకూడదంటే ఎలా? రేపటికి హౌస్‌కి ప్రిపేర్ కావలసిన అవసరం వుందా, లేదా? ప్రిపరేషన్ లేకుండానే హౌస్‌కు రావాలా అధ్యక్షా? హౌస్‌లో ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల దాకా కూర్చుంటున్నాము. మరలా రేపు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు రావాలి. హౌస్‌కు ప్రిపేర్ కావాలి. గవర్నమెంట్‌లో రెగ్యులర్ అడ్మినిస్ట్రేషన్ జరగాలి. మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు హౌస్ క్లోజ్ చేయడం మహా పాపం అన్నట్లు మాట్లాడితే ఎలా అధ్యక్షా? మీరు ఇంతకుముందు చూశారు. ఒక గంట సేపు నేను వాచ్ చేశాను. రోశయ్యగారు వారంతట వారు స్టేట్‌మెంట్ యివ్వలేదు. నిన్నగాక మొన్న వారు నోటీస్ యిచ్చారు. మొన్న రిటెన్‌గా లెటర్ యిస్తే దానికి సంబంధించి స్టేట్‌మెంట్ ఈ రోజు యిస్తే , స్టేట్‌మెంట్ యివ్వడం మహాపరాధం అన్నట్లు గంటసేపు దాని మీద డిస్కషన్ జరిగింది. ఇదెట్లా అధ్యక్షా? బియాండ్ వన్‌థర్టీ మాకు రెగ్యులర్ అడ్మినిస్ట్రేటివ్ వర్క్ వుంటుంది. ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు హౌస్ అన్నారు. అందుకు మాకు అభ్యంతరం లేదు. ఆ విధంగా హౌస్‌ను రన్ చేయండి. లేదా ఐదు, పది నిముషాలు ఎక్కువైతే ఫరవాలేదు. హౌస్‌ను ఆషామాషీగా తీసుకోవలసిన అవసరం మాకు లేదు. ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు మేమందరం కూర్చుంటాము. మంత్రులము, సభ్యులం అందరం దీన్ని సీరియస్‌గా తీసుకొని కూర్చుంటున్నాము. ఆ విధంగా మేమంతా కూర్చోవాలంటే మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు క్లోజ్ చేయడం అవసరం . గంటల తరబడి సమయం వృధా చేసుకొని ఒకటిన్నర

గంటల తరువాత తీసుకోమంటేకష్టం . రేపటికి హౌస్‌ను వాయిదా వేయవలసిందిగా తమను రిక్వెస్ట్ చేస్తున్నాను. మరలా రేపు డిస్కస్ చేద్దాము.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను గవర్నమెంట్‌కు అప్పీలు చేస్తున్నాను. ఎప్పుడైనా స్టేట్‌మెంట్ యిచ్చే అధికారం గవర్నమెంట్‌కు వుంటుంది. నోటీస్ యిచ్చిన దాని మీద మీరు ఎలా చేస్తారు. స్టేట్‌మెంట్ తరువాత క్లారిఫికేషన్స్‌కు అవకాశం యిచ్చే సాంప్రదాయం ఈ హౌస్‌లో వుంది. ముఖ్యమంత్రిగారు మరచిపోయారేమో. 31.3.01 తేదీనాటి రికార్డ్స్ మీరు చూడవచ్చు. కర్నూల్ జిల్లాలోని కపటాల విలేజ్‌లో లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి డిస్కషన్ తొమ్మిదిన్నర గంటల నుండి పదకొండున్నర గంటల వరకు జరిగింది. ఆ రోజు అపోజిషన్ లీడర్‌గా వున్న ఈనాటి ముఖ్యమంత్రి 50 నిముషాలు మాట్లాడారు. ఆరోజు ప్రభుత్వం స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత అప్పటి అపోజిషన్ లీడర్ 50 నిముషాలు మాట్లాడారు. మొత్తం రెండు గంటల 10 నిముషాలు క్లారిఫికేషన్స్ అడిగారు. ఇటువంటి సంప్రదాయాలు వున్నాయి. ఎందుకు ప్రభుత్వం యిరిటేట్ అవుతోంది? ఇది చాలా యింపార్టెంట్ యిస్యూ. అధ్యక్షా, ఇదే హౌస్‌లో మీరు మెంబర్‌గా వున్నారు. మిడ్‌నైట్ వరకు కూడా హౌస్ పెట్టుకున్నాము. ముఖ్యమైన ప్రజా సమస్యలు వున్నప్పుడు మనం డిస్కస్ చేశాము. మేము కోఆపరేట్ చేస్తాము. మా వైపు నుండి మాట్లాడే వారి సంఖ్య తగ్గించాము. ఏదయినా యిస్యూ వచ్చినప్పుడు మరునాటికి వాయిదా వేయడం కరెక్ట్ కాదు. ఇంకా చాలా సమస్యలు వున్నాయి. ఈరోజు హౌస్‌లో పన్నెండున్నర గంటల వరకు క్వశ్చన్స్ అండ్ ఆన్సర్స్ జరిగాయి. జీరో అవర్ లేదు. తరువాత వన్ అవర్ టైమే వుంది. ఇలాంటి ప్రాధాన్యత గల సమస్యలు చాలా వున్నాయి. మీరు గవర్నమెంట్‌లో వున్నారు. గత సాంప్రదాయాలను కొనసాగించండి. మేము కూడా యిక్కడ పని చేస్తూనే , ఆఫీసుకు వెడుతూనే, నెక్స్ట్ డేకి ప్రిపేర్ అయినాము. రాత్రి పన్నెండు గంటలవరకు సమాధానాలు చెప్పి మరలా మరునాడు సమాధానాలు చెప్పాము. ప్రజా సమస్యలను చర్చించే విషయంలో కోఆపరేట్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ యిస్యూకి సంబంధించి ఈరోజే కంప్లీట్ చేద్దాము. ఈరోజే క్లోజ్ చేద్దాము. ఇంకా చాలా సమస్యలు వున్నాయి. ఆవిధంగా ముందుకు పోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: ఆయన గారు ముఖ్యమంత్రిగా వుండగా ఎంతసేపు సభలో కూర్చున్నారనే విషయం అందరికీ తెలుసు. One can go through the records. ఈ రోజు క్వశ్చన్ అవర్ మధ్యాహ్నం 12 గంటలవరకు జరగడం మా తప్పా అధ్యక్షా. అది మా తప్పు కాదు. మూడు రోజుల క్రితం నోటీస్ యివ్వడం వారి తప్పు కాదు. ఆ నోటీసుకు రోశయ్య గారు సమాధానం యివ్వడం మా తప్పు కాదు. మేము రూల్ ప్రకారం అన్నీ చేసినా కూడా వారు కోఆపరేట్ చేయడం లేదు అధ్యక్షా. మీరు సభ్యుడిని పది నిముషాలు మాట్లాడమన్నారు. మంత్రిగారి రిప్లయ్ అన్నారు. 35 నిముషాలు గడిచినా మెంబర్ పూర్తి చేయకపోతే మా తప్పా అధ్యక్షా ? బేసిక్‌గా ఏదయినా యిస్యూ వచ్చినప్పుడు , క్వశ్చన్ అవర్ వచ్చినప్పుడు ఎంతమంది క్వశ్చన్స్ వేస్తున్నారు? ఛాన్స్ దొరికిన వారు చర్చకు పోతున్నారు. క్వశ్చన్ క్వశ్చన్‌గా వేస్తే యిబ్బంది వుండదు. కిషన్‌రెడ్డిగారు రేపు మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు. మరలా రేపు మీట్ అవుదాము. లేదా మంత్రిగారితో రిప్లయ్ చెప్పించండి. కిషన్ రెడ్డిగారు మాట్లాడితే మా సభ్యులు తప్పకుండా మాట్లాడవలసి వుంటుంది అధ్యక్షా.

CHAIRMANR : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**(The House then adjourned at 1-45 AM to meet again at 8-30 AM on Friday the 4th of March 2005)**